


# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

ఆదివారం | 28 సెప్టెంబర్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 337

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం అశ్వయుజ మాసం షష్టి ఉ.10.22 వరకు, జ్యేష్ట రా.1.09 వరకు, వర్జ్యం ఉ.6.41 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.28 నుంచి 5.17 వరకు

## దేశ ప్రజలను కాంగ్రెస్
# దోచుకుంది

- అందుకు అందివచ్చిన ఏ అవకాశాన్ని వదిలిపెట్టలేదు
- కాంగ్రెస్, దాని మిత్రపక్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- ఒడిశా పర్యటనలో కాంగ్రెస్‌పై నిప్పులు చెరిగిన ప్రధాని మోడీ
- జర్సుగూడలో జరిగిన కార్యక్రమంలో రూ.60 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభం
- 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో ఒడిశా అభివృద్ధి శరవేగం
- దేశం ప్రతిదానిలోనూ స్వావలంబన సాధించాలనేది మా లక్ష్యం : ప్రధాని మోడీ



కాంగ్రెస్‌పై ప్రధాని మోడీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ ప్రజలను దోచుకోవడానికి కాంగ్రెస్ ఏ అవకాశాన్ని కూడా వదిలిపెట్టలేదని ధ్వజమెత్తారు. ఆ పార్టీ తక్కువ ఆదాయం వర్గాలపై పన్నులు విధించిందని విమర్శించారు. ఒడిశా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ శనివారం జర్సుగూడలో జరిగిన కార్యక్రమంలో రూ.60 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించారు. అలాగే బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్‌వర్క్ కూడా ప్రారంభించారు.



6 లో

## 2030 నాటికి
# 6జీ సేవలు

- టెలికంలో భారత్ అద్భుత సాంకేతిక పరిజ్ఞానం
- 4జి నెట్‌వర్క్ సేవలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- 1995 నాటి నా కల తీరుతోందన్న సిఎం
- వాజ్ పాయ్, ప్రధాని మోడీని ప్రశంసించిన మంత్రి పెమ్మసాని
- దేశవ్యాప్తంగా వర్చువల్‌గా ఒడిస్సాలో ప్రారంభించిన ప్రధాని
- స్వదేశీ పరిజ్ఞానంతో అందుబాటులోకి వచ్చిన 4జి సేవలు



2 లో

రైట్ ప్లేస్.. రైట్ టైం.. రైట్ మ్యాన్ నరేంద్ర మోడీ ప్రైమ్ మినిస్టర్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం విజయవాడలోని ఏ 1 కన్వెన్షన్ సెంటర్లో జరిగిన స్వదేశీ బిఎస్ఎన్ఎల్ 4 జి నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇదే నెట్వర్క్ ఒడిస్సాలోని చార్సూడా నుంచి వర్చువల్ గా. ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 100 గొర్రెలను ఒక సింహం నడిపిస్తే ఆ సింహం గెలుస్తుంది. 100 సింహాలు ఒక గొర్రెను లీడ్ చేస్తే ఆ సింహం గెలవలేదు అన్నారు. అది లీడర్షిప్ గా అభివర్ణించారు. బిల్ గేట్స్ ని నేను తొలిసారిగా వెళ్లి కలవాలనుకున్నప్పుడు రాజకీయ నాయకులను నాకు కలవాల్సిన అవసరం లేదు అని అపుడు అన్నారు.

## అక్టోబర్ 16న రాష్ట్రానికి ప్రధాని మోడీ

ప్రధాని నరేంద్ర మోడీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించనున్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామిని ఆయన దర్శించుకోనున్నారు. కర్నూలులో మోడీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది.



6 లో


సూర్య వెబ్‌సైట్


సూర్య ఈ - పేపర్

## వైసిపి ప్రభుత్వం మత్స్యకారులకు
# నరకం చూపింది

- అసెంబ్లీలో మత్స్యకారుల అభివృద్ధి, పలు డైరీల అవినీతిపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఫైర్
- మత్స్యకారుల సంక్షేమమే కూటమి ధ్యేయం
- చేపల పెంపకానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

తెదేపా ప్రభుత్వ హయాంలో 2014-2019లో మత్స్యకారులకు స్వర్ణయుగం నడిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మత్స్యకారుల విషయమై మంత్రి శనివారం అసెంబ్లీలో మాట్లాడారు. రూ 4 వేల వేట నిషేథ భృతిని అందచేశాం, కూటమి ప్రభుత్వ హయాంలో రూ.20 వేలు అందజేస్తున్నామని చెప్పారు.



2 లో

## తీరం దాటిన
# వాయుగుండం

- మరో 24 గంటల పాటు భారీ వర్షాలు
- తీరం వెంబడి 40-60 కి.మీ. వేగంతో ఈదురుగాలులు
- ఉత్తరాంధ్ర, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో మోస్తరు వర్షాలు

బంగాళాఖాతంలో వాయుగుండం తీరం దాటింది. దక్షిణ ఒడిశా-గోపాల్పూర్ సమీపంలో వాయుగుండం తీరాన్ని తాకింది. ఇది పశ్చిమ దిశగా ఛత్తీస్గఢ్ వైపు కదిలి బలహీనపడుతుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాలకు మరో 24 గంటలపాటు వర్షాలు పడుతాయని హెచ్చరించారు. శ్రీకాకుళం, పార్వతీపురం, మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్ టీఆర్ , పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖ, గంగవరం, కాకినాడ పోర్టుల్లో 3వ నంబరు హెచ్చరికలు జారీ చేశారు.



7 లో

## తిరుమల పాలిటిక్స్‌లో
# మూడు ముక్కలాట

- ఎవరి దారి వారిదేనంటున్న కూటమి పార్టీల్లోని నేతలు
- మూడు పార్టీల్లోనూ గ్రూపులే గ్రూపులు
- ఎవరూ ఏ పార్టీలోనూ తక్కువ కాదన్నట్టు లుకలుకలు
- పీక్స్‌కు చేరుకున్న అన్ని పార్టీల నేతల తీరు
- ఆయా పార్టీల పై కమాండ్‌లకు తలనొప్పిగా మారిన తీరు



7 లో

## అంతే ఇంతే!




ఫ్రీగా సీటు దొరికే బస్సు కోసం వెయిట్ చేస్తున్నా!

## వామ్మో.. అమెరికాలో
# కొత్త రకం కరోనా

దీనికి స్ట్రాటస్ అని పేరు పెట్టిన సైంటిస్టులు



2 లో

ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్-19 మహమ్మారి మళ్లీ కలవరపెడుతోంది. కొత్తగా ఉద్భవించిన ఎక్స్ ఎఫ్ జి వేరియంట్, దీనికి స్ట్రాటస్ అని పేరు పెట్టారు. ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. ఈ వేరియంట్ ఈ సంవత్సరం జనవరిలో తొలిసారిగా ఆగ్నేయాసియాలో గుర్తించబడింది. ఇప్పుడు ప్రపంచంలోని అనేక దేశాలకు వ్యాపించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ఇది జూన్ నాటికి 38 దేశాలకు వ్యాప్తి చెందింది.

## అమ్మవారి ఆశీస్సులతో
# ఏపీ అభివృద్ధి

- 'దసరా విజయవాడ ఉత్సవ్ ఎక్స్‌పో' సూపర్
- మనం చేసే మంచి పనికి ఆ ప్రకృతి, దేవుడు సహకరిస్తాయి
- చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అగ్రభాగాన నిలవటం ఖాయం
- ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



2 లో

## మానవీయ కోణంతో కొల్లేరు ప్రజల
# సమస్యలు పరిష్కరించాలి

జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల సారథ్యంలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యేలు, అధికారులతో సమావేశం

కొల్లేరు ప్రజల సమస్యలను మానవీయ కోణంతో పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, ఏలూరు జిల్లా ఇంచార్జ్ శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రజల సమస్యలపై జిల్లాకు చెందిన రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఏలూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, అటవీ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో శనివారం రాష్ట్ర సచివాలయంలోని ఇంచార్జ్ మంత్రివర్యుల ఛాంబర్లో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన మంత్రి కొలుసు పార్థసారధి , ఎమ్మెల్యే లు తమ సమస్యలు తెలియజేస్తూ కొల్లేరు అభయారణ్యం ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల త్రాగునీరు, రహదారులు, తదితర ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటుకు అటవీ శాఖ అధికారులు నిబంధనల పేరుతో అడ్డుపడుతున్నారని, జిల్లా సమీక్షా సమావేశాలకు కూడా హాజరు కాకుండా కొల్లేరు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.



2 లో

"గతంలో నివసించవద్దు, భవిష్యత్తు గురించి కలలు కనవద్దు, ప్రస్తుత క్షణంపై మనస్సును కేంద్రీకరించండి."
- బుద్ధుడు



"ఏదైనా తగినంత ముఖ్యమైనది అయినప్పుడు, అవకాశాలు మీకు అనుకూలంగా లేకపోయినా మీరు దానిని చేస్తారు."
- ఎలాన్ మస్క్



"జీవితంలో ఏమి జరిగినా, ప్రజలకు మంచిగా ఉండండి. ప్రజలకు మంచిగా ఉండటం అనేది వెనుక వదిలి వెళ్ళవలసిన అద్భుతమైన వారసత్వం."
- టేలర్ స్విఫ్ట్



# 2030 నాటికి 6జీ సేవలు

• టెలికంలో భారత్ అద్భుత సాంకేతిక పరిజ్ఞానం • 4 జ నెట్‌వర్క్ సేవలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు • 1995 నాటి నా కల తీరుతోందన్న సీఎం • వాజ్ పాయ్, ప్రధాని మోడీని ప్రశంసించిన మంత్రి పెమ్మసాని • దేశవ్యాప్తంగా వర్చువల్‌గా ఒడిస్సాలో ప్రారంభించిన ప్రధాని • స్వదేశీ పరిజ్ఞానంతో అందుబాటులోకి వచ్చిన 4జి సేవలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైట్ ప్లేస్.. రైట్ టైం.. రైట్ మ్యాన్ నరేంద్ర మోడీ ప్రైమ్ మినిస్టర్ అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శనివారం విజయవాడలోని ఏ 1 కన్వెన్షన్ సెంటర్లో జరిగిన స్వదేశీ బిఎస్ఎన్ఎల్ 4 జి నెట్వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇదే నెట్వర్క్ ఒడిస్సా లోని చార్సుడా నుంచి వర్చువల్ గా. ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ 100 గొర్రెలను ఒక సింహం నడిపిస్తే ఆ సింహం గెలుస్తుంది. 100 సింహాలు ఒక గొర్రెను లీడ్ చేస్తే ఆ సింహం గెలవలేదు అన్నారు. అది లీడర్షిప్ గా అభివర్ణించారు. బిల్ గేట్స్ ని నేను తొలిసారిగా వెళ్లి కలవాలనుకున్నప్పుడు రాజకీయ నాయకులను నాకు కలవాల్సిన అవసరం లేదు అని అపుడు అన్నారు. నేను చాలాసేపు ప్రయత్నించిన తర్వాత నాకు మాట్లాడే అవకాశం ఇచ్చారని చెప్పారు. తాను ఇక్కడ పరిస్థితులను, అవకాశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరంగా చెప్పానన్నారు. ఒకప్పుడు ఫోన్ సేవల్లో ఎమర్జెన్సీ కాల్, లైటెనింగ్ కాల్, ఆర్డినరీ కాల్ మాత్రమే ఉండేవి ఆ సమయంలో కాల్స్ చేయాలంటే చాలా ఖర్చు అయ్యేది. ఆ సమయంలో చైనా ఈ విషయంలో చాలా ఫాస్ట్ గా ఉండేదని గుర్తు చేశారు. తర్వాత ఆ సమయంలో టెక్నాలజీ గురించి సెల్ఫోన్ సేవలను బేస్ చేసుకుని తాము ఇచ్చిన ఐడియాలను అప్పటి ప్రధానమంత్రి, గ్రేట్ లీడర్ వాజపేయి ఆమోదించడం వలన ఈరోజు ఈ నెట్వర్క్ ఈ స్థాయికి చేరిందని సీఎం చెప్పారు. బిఎస్ఎన్ఎల్ ఈ రోజు ఈ స్థాయికి చేరిందంటే ఆరోజు ఆ నిర్ణయమే కారణమన్నారు. పెమ్మసాని చంద్రశేఖర్ కూడా ఎంతో కష్టపడి ఎదిగి, వ్యాపారం చేసి నిలదొక్కుకున్నారు. ఆ తర్వాత ప్రజాసేవ కోసం నేను ఆహ్వానిస్తే ప్రజాక్షేత్రంలోకి రావడం జరిగిందన్నారు. నేడు ప్రజలు కూడా శక్తివంతులుగా తయారయ్యారంటే దాని కారణం టెక్నాలజీ అని సీఎం చెప్పారు. యావత్తు ప్రపంచం కోవిడ్ తో వణికి పోతుంటే 100 దేశాలకు కోవిడ్ వ్యాక్సిన్ అందజేసిన ఘనత భారతదేశానికి దక్కుతుందన్నారు. ఈరోజు పూర్తి సేవలను అందుబాటులోకి తీసుకొస్తున్న సి డాట్, తేజస్, టిసిఎస్, బిఎస్ఎన్ఎల్ అధికారులను తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సీఎం చెప్పారు..అసెంబ్లీలో నేను సెల్ఫోన్ గురించి మాట్లాడితే నవ్వుకున్నారు. సెల్ ఫోన్ అన్నం పెడుతుందా అన్నారు. నేడు సెల్ఫోన్ అనేది మల్టీపర్పస్ డివైజ్ గా మారిందన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ లో 730 సర్వీసులు ఆన్లైన్లో అందుబాటులో ఉన్నాయి. ఒకప్పుడు చైనా ఇతర దేశాల గురించి మాట్లాడుకునే వాళ్లం త్వరలోనే మేకింగ్ ఇండియా ద్వారా సెల్ ఫోన్లు ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించే రోజులు వచ్చాయని చంద్రబాబు చెప్పారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రిపెమ్మసాని మాట్లాడుతూ భారత్ అనేది ప్రపంచానికి మార్కెట్ కాదు మనమే మాస్టర్లుగా నిలవబోతున్నామని చెప్పారు. అదేవిధంగా భారతదేశం అనేది ప్రవాహంలో కలిసే ఒక జలధార కాదు ప్రవాహాన్ని మార్చే ఒక మహా సముద్రం అని అన్నారు. అదే.విధంగా వర్క్ చేస్తామని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామన్నారు తాను చిన్నప్పుడు మున్సిపల్ హైస్కూల్లో చదువుకునేటప్పుడు ఒక టెలిఫోన్ కనెక్షన్ కావాలంటే ఎమ్మెల్యే లేదా ఎంపీ పర్మిషన్ లెటర్ ఉంటేనే గాని కనెక్షన్ వచ్చేది కాదు. ఒకటి ఆస్తి నుంచి టెలిఫోన్ గతిని మార్చింది ముగ్గురు ఉన్నారు. ఈ ఫోన్ స్థితిగతులను మార్చిన మొదటి వ్యక్తి వాజ్పేయి , రెండో వ్యక్తి సాంకేతికకు కొత్త అర్థం నేర్పి అష్టాభివృత్తికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని చెప్పారు. ఒకప్పుడు ఒక ఫోన్ నుంచి మాట్లాడాలంటే నిమిషానికి 50 రూపాయలు ఖర్చు అయ్యేది. కార్యక్రమానికి టెలిఫోన్ సేవలను గ్రామాలకు తీసుకెళ్లడానికి గాని ఇంటర్నెట్ సేవలను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లడంలో తన విజనరీని ఉపయోగించి కృషి చేసింది సీఎం నారా చంద్రబాబు నాయుడు అని చెప్పారు. 2004 వాజపేయి ప్రభుత్వం వెళ్ళిపోయిన సమయానికి రూ. 32 వేల కోట్ల ఆదాయం, రూ. 6000 కోట్లు నికర ఆదాయం ఉండేదన్నారు. మళ్లీ అనంతరం జరిగిన 3 జి స్కాం వంటి వాటి వల్ల బిఎస్ఎన్ఎల్ కింది స్థాయికి వెళ్లడం జరిగిందని మంత్రి చెప్పారు. ఆ తర్వాత సాంకేతిక విధానాన్ని బిఎస్ఎన్ఎల్ కృషి చేసిన మూడో వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని చెప్పారు. నేడు సెకండ్ లార్జెస్ట్ సెల్ ఫోన్ తయారీదారీ దేశంగా భారతదేశం ఎదిగిందన్నారు. ప్రపంచంలో ఎన్నో దేశాలు ఉన్నా, కేవలం నాలుగు దేశాలు మాత్రమే టెలిఫోన్ ఎక్విప్మెంట్ తయారు చేస్తున్నాయి. ఈరోజు మన భారతదేశం ఐదో దేశంగా రికార్డు సృష్టించిందని మంత్రి చెప్పారు.ఇది కూడా నేడు లక్ష టవర్లలో 4 జి సేవలను ఇన్స్టాల్ చేస్తున్నాం అన్నారు.. నెలకు పదివేల చొప్పున కేవలం 10 నెలల్లో లక్ష టవర్లను ఇన్స్టాల్ చేసే విధంగా కేంద్రం చర్యలు తీసుకుంటుందని మంత్రి పెమ్మసాని చెప్పారు. 0'ను కనిపెట్టింది మనమే, చెస్ ను కనిపెట్టింది మనమే అదే తీరున 4జి ని ఎందుకు కనిపెట్టలేమని దృఢనిశ్చయంతో ఈ విధంగా ప్రయాణిస్తున్నాం అన్నారు. 4 జి సేవలు ఇప్పటికే ఆలస్యం వల్ల బిఎస్ఎన్ఎల్ లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ఎయిర్టెల్, జియో చూసుకుంటే ఐదు లక్షల టవర్లు ఉన్నాయి కాబట్టి నెట్వర్క్ రీచ్ ఎక్కువగా ఉంటుందని. చెప్పారు. అయితే బిఎస్ఎన్ఎల్ టవర్స్ చాలా తక్కువగా ఉన్నాయి. కానీ కొన్ని కొన్ని సహకారాలు అందుకుని బిఎస్ఎన్ఎల్ తమ సేవలను విస్తృతపరచడానికి ప్రయత్నిస్తుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో చదివేటువంటి పిల్లల్లో ఫోకస్ పెరగాలంటే ఊళ్లలో నెట్వర్క్ ఉండాలి ఇంటర్నెట్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు చేరాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడు చెబుతూ ఉంటారని గుర్తు చేశారు. ఒక్కొక్క టవర్ కు రూ. 1.30 కోట్లు ఖర్చు అయ్యే, 30 వేల టవర్లను ఎక్కడైతే నెట్వర్క్ తక్కువగా ఉందో ఏ గ్రామీణ ప్రాంతాల్లో అయితే ఎక్కువ అవసరం ఉంటుందో ఆయా గ్రామాల్లో ఈ టవర్లను ఏర్పాటు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రూ.1.20 కోట్ల కుటుంబాలకు రూ. పదివేల సబ్సిడీతో ప్రతి ఇంటికి ఇంటర్నెట్ వెళ్లే విధంగా పథకం తీసుకోచ్చామన్నారు..అదులో భాగంగా ఆంధ్రప్రదేశ్ కు రూ. 3 వేల కోట్లు వచ్చే విధంగా ఎం ఓ యు జరగబోతుంది. పుట్టిన నేలపై, ఈ భూమిపై ఉన్న ప్రేమతో నేను గాని సింధియా గాని బిఎస్ఎన్ఎల్ సేవలను, భారతదేశాన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళ్లే విధంగా పనిచేస్తున్నామని మంత్రి చెప్పారు.ఇలాంటి సేవ చేసే అదృష్టాన్ని అవకాశాన్ని నాకు కల్పించినటువంటి మా ప్రియతమ నేత మా ఆరాధ్య దైవమైనటువంటి సీఎం నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సేవలను విస్తృత పరుస్తూ ఆదాయాన్ని పెంచిన ప్రధానమంత్రి మోదీ కి కేంద్రమంత్రి పెమ్మసాని కి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నేడు అరచేతిలో ఫోన్ ఉంటే ప్రపంచాన్ని చుట్టి రావచ్చు. పిల్లలకు విద్యార్థులకు సెల్ఫోన్ ద్వారా ప్రపంచ జ్ఞానం అరచేతికి చేరుతుంది. టెక్నాలజీలో భారతదేశం వేగంగా ముందుకు వెళుతుంది. ఈ నేపథ్యంలో స్వదేశీ 4 జి నెట్వర్క్ ప్రారంభించడం సాధారణ విషయం కాదన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) , గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు బిజెపి ఏపీ అధ్యక్షుడు మాధవ్ , ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ , సీ డాట్ సీఈవో ఉపాధ్యాయ్ , బిఎస్ఎన్ఎల్ కార్పొరేట్ ఆఫీస్ డైరెక్టర్ వివేక్ బంజాల్ , తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వం మత్స్యకారులకు నరకం చూపింది

• అసెంబ్లీ లో మత్స్యకారుల అభివృద్ధి, పలు డైరీల అవినీతిపై వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఫైర్ • మత్స్యకారుల సంక్షేమమే కూటమి ధ్యేయం • చేపల పెంపకానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెదేపా ప్రభుత్వ హయాంలో 2014-2019లో మత్స్యకారులకు స్వర్ణయుగం నడిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మత్స్యకారుల విషయమై మంత్రి శనివారం అసెంబ్లీలో మాట్లాడారు. రూ 4 వేల వేట నిషేధ భృతిని అందచేశాం, కూటమి ప్రభుత్వ హయాంలో రూ.20 వేలు అందజేస్తున్నామని చెప్పారు.ఎగ్జిబిషన్స్ ఏర్పాటు చేసి మత్స్యకారులకు కావలసిన మౌలిక సదుపాయాలను వారికి నచ్చిన విధంగా అందచేశాం అని మంత్రి స్పష్టం చేశారు.వైసీపీ హయాంలో మత్స్యకారులు ప్రత్యక్ష నరకాన్ని అనుభవించారని విమర్శించారు. మౌలిక వసతులు కల్పించలేకపోవడంతో అనేక మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడిన పోయాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకానికి తూట్లు పొడిచి వైసీపీ ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర పేరుతో దోపిడికి తెగబడింది... ఫిష్ ఆంధ్ర కోసం రూ.155.69 కోట్లు ఖర్చు చేస్తున్నామని, కేవలం రూ.51.44 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం వెనుక మర్మమేంటి అని మంత్రి ప్రశ్నించారు. ఫిష్ ఆంధ్ర పేరుతో నాలుగు అద్దాలు, ఫ్రిజ్ పెట్టి 8 పెద్ద షాపులలో రెండు పనిచేస్తున్నాయి (1 కోటి విలువ ఒక్కొటి), 36 షాపులలో 5 పనిచేస్తున్నాయి (50 లక్షలు), 15 షాపులలో 2 పనిచేస్తున్నాయి (20 లక్షలు) అని మంత్రి సభలో వివరించారు. ఫిష్ ఆంధ్ర వలన మత్స్యకారులకు ఎలాంటి ఉపయోగం లేదు...నగదు దోచుకునేందుకు జగన్ వేసిన కొత్త పథకం అన్నారు.వైసీపీ హయాంలో రూ.16 కోట్ల డీజిల్ సబ్సిడి బకాయి నగదును కూటమి ప్రభుత్వం చెల్లించింది, ఇటీవలో మరో 7 కోట్ల సబ్సిడీ నగదును మత్స్యకారులకు అందచేశాంవైసీపీ హయాంలో ప్రమాదాలకు గురై మరణించిన 63 మంది మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందచేసింది, మరో 100 మంది మృతిచెందిన వారికి త్వరలోనే పరిహారాన్ని అందచేస్తాం అని మంత్రి స్పష్టం చేశారు.ఆధ్వానంగా తయారైన మత్స్యకారుల జీవితాల్లో పూర్వవైభవం తీసుకొస్తున్నాం... మరలా వారికి కావలసిన మౌలిక సదుపాయాలను వారికి నచ్చిన విధంగా అందచేస్తాం కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో రూ.4. వేల.ఖర్చుతో ప్రతి బోట్ కు శాటిలైట్ ట్రాన్స్పాండర్ లను ఏర్పాటు చేసాం.. వాటి వలన చేపలు ఎక్కడ ఉన్నాయో సులువుగా తెలుసుకొవచ్చు... ప్రమాదాలను ముందుగానే గుర్తించవచ్చు అని చెప్పారు. ఎన్ ఎఫ్ డీ బీ ఇన్యూరెన్స్ పథకంలో భాగస్వామ్యం అయ్యి ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు రూ. 10 లక్షలు పరిహారం అందేలా చర్యలు చేపడుతాం అన్నారు. లోతట్టు ప్రాంతాలలో జీవించే మత్స్యకారులకు అన్ని సదుపాయాలను కల్పిస్తామన్నారు. సీడ్ వీడ్ కల్చర్ అభివృద్ధికి చర్యలు చేపట్టాం.. ఇప్పటికే విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో సీడ్ కల్చర్ అభివృద్ధి చేసేందుకు పలు కంపెనీలు ముందుకు వచ్చాయి.. పనులు ముందుకు సాగుతున్నాయి..కేజ్ కల్చర్ ను కూడా అభివృద్ధి చేస్తాం అని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పలు పాల డైరీల అవినీతిపై చర్యలకు సిద్ధమవుతున్నాం.విజయ, విశాఖ, క్రిష్ణ డైరీలలో జరుగుతున్న అవినీతిని నిగ్గుతేల్చేందుకు అధికారులను నియమించి ఎంక్వైరీ చేస్తున్నాం...త్వరలోనే రిపోర్ట్ తయారుచేసి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

## మానవీయ కోణంతో కొల్లేరు ప్రజల సమస్యలు పరిష్కరించాలి



### జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల సారధ్యంలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యేలు, అధికారులతో సమావేశం

అమరావతి/ఏలూరు, ఉమ్మడి ప.గో. జిల్లా సూర్య బ్యూరో : కొల్లేరు ప్రజల సమస్యలను మానవీయ కోణంతో పరిశీలించి పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, ఏలూరు జిల్లా ఇంచార్జ్ శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రజల సమస్యలపై జిల్లాకు చెందిన రాష్ట్ర గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఏలూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, అటవీ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో శనివారం రాష్ట్ర సచివాలయంలోని ఇంచార్జ్ మంత్రివర్యుల ఛాంబర్లో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాకు చెందిన మంత్రి కొలుసు పార్థసారథి , ఎమ్మెల్యే లు తమ సమస్యలు తెలియజేస్తూ కొల్లేరు అభయారణ్యం ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల త్రాగునీరు, రహదారులు, తదితర ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటుకు అటవీ శాఖ అధికారులు నిబంధనల పేరుతో అడ్డుపడుతున్నారని, జిల్లా సమీక్షా సమావేశాలకు కూడా హాజరు కాకుండా కొల్లేరు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలోని ప్రజలపై మానవీయకోణంతో పరిశీలించాలని సుప్రీం కోర్ట్ ఏర్పాటుచేసిన కేంద్ర సాధికారిక కమిటీ దృష్టికి తీసుకువెళ్లి కోరడం జరిగిందన్నారు. జిల్లాలో కొల్లేరు, అటవీ భూముల సరిహద్దులకు సంబందించిన సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని, అటవీ, ఇరిగేషన్, రెవిన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో అటవీ భూములకు సంబంధించి సరిహద్దుల సమస్య ఉందని, రెవిన్యూ, ఫారెస్ట్ అధికారుల జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి సరిహద్దులు నిర్ణయించాలన్నారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములకు సంబందించి రైతులకు పట్టాలు జారీ చేయాలనీ, వారి భూములలో సాగుచేసుకునేందుకు బోర్ వెల్స్ వేసుకునేందుకు అటవీ శాఖ అధికారులు అనుమతి మంజూరు చేయాలన్నారు. కొల్లేరు, నూజివీడు నియోజకవర్గంలో అటవీ సమస్యలపై తీసుకుంటున్న చర్యలను అటవీ శాఖాధికారులు సంబంధిత ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరులోని లంక గ్రామాలలోని ప్రజలు త్రాగునీటి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్లు అధ్వాన్న పరిస్థితులలో ఉన్నాయని, కొల్లేరు ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ మొండికోడు రోడ్డు మరమ్మత్తులకు అనుమతి మంజూరు చేయాలనీ కోరారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలోని 64 నోటిఫైడ్ డ్రైన్ల మరమ్మత్తులకు త్వరితగతిన మంజూరు చేయాలనీ, డ్రైన్లను ప్రతీ ఏటా దేసిల్టింగ్ చేయించాలన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు లో ప్రస్తుతం ఉన్న నగరవనంకు ప్రత్యామ్నాయంగా వేరే విశాల ప్రదేశంలో ఏర్పాటు చేయవలసిందిగా అటవీ శాఖ వారిని కోరడం జరిగిందని, ఇంతవరకు కార్యరూపం దాల్చలేదన్నారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ విషయంలో నిర్వాసితులకు అటవీ శాఖ అధికారులకు మధ్య వచ్చిన సమస్యలను సామరస్యపూర్వక వాతావరణంలో పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ వెదురు మొక్కల పెంపకానికి మొక్కలను పంపిణీ చేయవలసిందిగా కోరారు. మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యేలు తెలియజేసిన సమస్యలపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ ప్రజాప్రతినిధులు తెలియజేసిన సమస్యలపై త్వరలోనే ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని, సదరు సమావేశానికి సమస్యలపై పరిష్కార చర్యలతో కూడిన పూర్తిస్థాయి నివేదికలతో అటవీ, ఇరిగేషన్, రెవిన్యూ ఉన్నత స్థాయి, జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు. సమావేశంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ,మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో అటవీ భూముల సమస్యలపై అటవీ శాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా అటవీ శాఖాధికారులు పాల్గొన్నారు.

## కామినేని మాటలు రికార్డుల నుంచి తొలగింపు



• 'నిర్ణయం తీసుకున్న స్పీకర్ అయ్యన్న పాత్రుడు • వివాదం సమసిందని జనసేన ప్రకటన • కామినేని మాటలు రికార్డుల నుంచి తొలగింపు • వివాదం సమసిందని జనసేన శాసనసభ్యుల ప్రకటన

విజయవాడ (ఏపి సూర్య ప్రధాన బ్యూరో) ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సినీ పరిశ్రమపై జరిగిన చర్చలు రాజకీయ, సినిమా వర్గాల్లో తీవ్ర వివాదానికి దారితీశాయి. బీజేపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మూలం అయ్యాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మెగాస్టార్ చిరంజీవి తదుపరి సినిమా ప్రముఖులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలవడానికి వెళ్లినప్పుడు అవమానం చేశారని కామినేని అసెంబ్లీలో చెప్పిన అంశంతో సమస్య ప్రారంభమయింది. జగన్ ను చిరంజీవి నిలదీశారని కామి నేని అన్నారు. అయితే ఈ వ్యాఖ్యలకు నందమూరి బాలకృష్ణ ఘాటుగా స్పందించారు. అక్కడ జగన్ ను ఎవరూ నిలదీయలే దన్నారు. చిరంజీవి కూడా బాలకృష్ణ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చినట్లుగా ఓ లేఖ వైరల్ అయింది. ఈ వివాదానికి కారణం అయిన కామినేని తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించమని స్పీకర్, డిప్యూటీ స్పీకర్లకు శనివారం అధికారికంగా అభ్యర్థించారు. అధికారిక ప్రక్రియతో వాటిని తొలగిస్తారు. దీనిపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు 'మంచి పరిణామం' అంటూ స్వాగతించారు. ఈ అంశంపై జనసేన ఎమ్మెల్యేలు కూడా స్పందించారు. జనసేన ఎమ్మెల్యేలు సుందరపు విజయ్ కుమార్, బొలిశెట్టి శ్రీనివాస్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. సభలో కామినేని శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు.. ఆ తర్వాత పరిణామాలు అందరూ చూశారన్నారు. సభలో లేని వ్యక్తుల గురించి మాట్లాడటం సరికాదనే అభిప్రాయంతో ఎమ్మెల్యే కామినేని ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని కోరడం మంచి సంప్రదాయమన్నారు. కామినేని ఆరోజు చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారని..సభలో ప్రజా సమస్యల మీద మాట్లాడానికి మాత్రమే తమకు సమయం ఉంటుందని స్పష్టం చేశారు. కేవలం రాష్ట్ర ప్రజల కోసం, అభివృద్ధి కోసం మాత్రమే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జనసేన ఎమ్మెల్యేలు వ్యాఖ్యానించారు. కామినేని చేసిన వ్యాఖ్యలు టాలీవుడ్ హీరోలను అవమానించినట్లుగా ఉండటమే కాదు.. టాలీవుడ్ అగ్రహీరోల్లో ఒకరయిన బాలకృష్ణ కూడా కూడా ఖండించడంతో వివాదం అందంతకూ పెరిగిపోయింది.

## అక్టోబర్ 16న రాష్ట్రానికి ప్రధాని మోడీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రధాని నరేంద్ర మోడీ అక్టోబర్ 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ఆయన పర్యటించ నున్నారు. శ్రీశైలం మల్లికార్జున స్వామిని ఆయన దర్శించుకోను న్నారు. కర్నూలులో మోడీతో కలిసి కూటమి నేతల రోడ్‌షో ఉండనుంది. జీఎస్టీ సంస్కరణలపై మోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ మేరకు మోడీ పర్యటన వివరాలను మంత్రి నారా లోకేశ్ శాసనమండలి లాబీలో మంత్రులు, ఎమ్మెల్సీల వద్ద ప్రస్తావించారు.

## అమరావతిలో లా యూనివర్శిటీ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ శాసనమండలి ఆరు బిల్లులకు ఆమోదం తెలిపింది. అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు బిల్లు-2025ను మండలి ఆమోదించింది. న్యాయవిద్య, పరిశోధన కోసం అమరావతిలో భారత అంతర్జాతీయ వర్సిటీ ఏర్పాటు చేయాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. ఏపీ ప్రైవేటు వర్సిటీల (స్థాపన, క్రమబద్ధీకరణ) చట్టం-2025, ఏపీ వర్సిటీల సవరణ బిల్లు-2025ను శాసనమండలి ఆమోదించింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కుష్టువ్యాధి అనే పదం తొలగించేందుకు చేసిన చట్టసవరణకు మండలి ఆమోదం తెలిపింది. ఏపీ వ్యవసాయభూమి ( వ్యవసాయేతర ప్రయోజనాలకు మార్పు) చట్టం 2006 బిల్లు, ఏపీ పబ్లిక్ సర్వీసులకు నియామకాల నియంత్రణ, వేతన సరళీకరణ బిల్లు-2025, టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయిని డిప్యూటీ కలెక్టర్గా నియమించే ప్రతిపాదన కోసం చేసిన చట్టసవరణను సభ ఆమోదించింది. ఏపీ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు-2025కు శాసనమండలి ఆమోదం లభించింది. అనంతరం చైర్మన్ మోషేన్ రాజు శాసనమండలిని నివధిక వాయిదా వేశారు.

## ఏపీలో కృష్ణా, గోదావరి నదులు ఉద్ధృతి



అమరావతి : ఎగువన కురుస్తున్న వర్షాలతో కృష్ణా, గోదావరి నదులు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. మొదటి ప్రమాద హెచ్చరిక చేరువలో ప్రకాశం, ధవళేశ్వరం బ్యారేజీలు ఉన్నాయి. గోదావరి గలగల పరుగులు పెడుతుంది. భద్రాచలం వద్ద 44.9 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది. ధవళేశ్వరం వద్ద ఇన్, ఔట్ ఫ్లో 9.88 లక్షల క్యూసెక్కులు. 11 నుంచి 12 లక్షల క్యూసెక్కుల వరకు వరద ప్రవాహం చేరే అవకాశం ఉంది. మరోవైపు.. కృష్ణానది వరద పరవళ్లు తొక్కుతోంది. ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్, ఔట్ ఫ్లో 3.74లక్షల క్యూసెక్కులు. 4.5 నుంచి 5 లక్షల క్యూసెక్కుల వరకు వరద ప్రవాహం చేరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అత్యవసర సహాయం కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసింది. నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. సాయం కోసం టోల్ ఫ్రీ 112, 1070, 18004250101 నంబర్లకు కాల్ చేయాలని సూచించింది. లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించింది. పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదని తెలిపింది.

## అమ్మవారి ఆశీస్సులతో ఏపీ అభివృద్ధి

• 'దసరా విజయవాడ ఉత్సవ్ ఎక్స్‌పో' సూపర్ • మన చేసే మంచి పనికి ఆ ప్రకృతి, దేవుడు సహకరిస్తాయి • చంద్రబాబు నేతృత్వంలో ఏపి అగ్రభాగాన నిలవటం ఖాయం • సినీ నటుడు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ



విజయవాడ: దసరా శరన్నవరాత్రుల సందర్భంగా 'దసరా విజయ వాడ ఉత్సవ్ ఎక్స్‌పో' నిర్వహించడం అభినందనీయమని అగ్ర కథానాయకుడు, హిందూపురం శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. శనివారం నాటి కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. 'మన చేసే మంచి పనికి ఆ ప్రకృతి, దేవుడు సహకరిస్తారని అంటారు. ఆ దేవి కృప వల్ల ఎలాంటి ఆటంకం లేకుండా ఈ కార్యక్రమం ద్విగిజయం జరుగుతోంది.మన దేశం 64 కళలకు నెలవు. ఆ కళల వెలుగులు ప్రపంచం నలుమూలలా వ్యాపింపజేసి మన దేశ ఔన్నత్యాన్ని చాటడం కోసం ఎంతో మంది మహానుభావులు కృషి చేశారు. నిజంగా మన దేశం కళాఖండ దేశం. కళకు చావులేదు. అలాంటి కళలను పునరుద్ధరించడానికి, నేటి తరానికి తెలియజేయడానికి ఈ ఉత్సవాలు జరుపుకొంటున్నాం. కృష్ణాజిల్లా కూచిపూడి, తోలు బొమ్మలాటలకు ప్రసిద్ధి. సినిమాలకు కూడా ఇదొక కేంద్ర బిందువు. ఇక్కడి నుంచే ఎంతో మంది పంపిణీదారులు, నిర్మాతలు సినీ పరిశ్రమ అభివృద్ధికి ఎంతో తోడ్పడ్డారు" "మానవసేవే మాధవ సేవ అంటారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న క్యాన్సర్ వైద్యాన్ని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చికిత్సను రోగులకు అందిస్తున్నాం. తుళ్లూరులోనూ క్యాన్సర్ ఆస్పత్రికి భూమి పూజ చేశాం. వీలైనంత త్వరగా దానిని పూర్తి చేసి, ఏపీలోనూ సేవలు అందుబాటులోకి తెస్తాం. ప్రస్తుతం అందరి చూపు ఆంధ్రప్రదేశ్‌పైనే ఉంది. అందుకు కారణం సీఎం చంద్రబాబునాయుడు. ఎన్ని ఆటంకాలు, సమస్యలు ఉన్నా అధిగమించి రాష్ట్రాభివృద్ధి కోసం చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారు. ఆయన సారథ్యం, అమ్మవారి ఆశీస్సులతో త్వరితగతిన రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది" అని బాలకృష్ణ ఆకాంక్షించారు.



"భవిష్యత్తు ముందుకు సాగేవారికి ప్రతిఫలమిస్తుంది. నాపై జాలిపడటానికి నాకు సమయం లేదు. ఫిర్యాదు చేయడానికి నాకు సమయం లేదు. నేను ముందుకు సాగబోతున్నాను."

- బరాక్ ఒబామా



"ఆలోచనాపరులైన, నిబద్ధత కలిగిన పౌరుల చిన్న సమూహం ప్రపంచాన్ని మార్చగలదని ఎప్పుడూ సందేహించకండి. నిజానికి, అది మాత్రమే ఉంటుంది."

- మార్గరెట్ మీడ్



"ప్రతి బిడ్డ ఒక కళాకారుడు. మనం పెద్దయ్యాక కళాకారుడిగా ఎలా ఉండాలనేది సమస్య."

- పాబ్లో పికాసో

# సముద్ర ఆధారిత పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు

- సీఎం, డిప్యూటీ సీఎంల నేతృత్వంలో ఏపీ టూరిజం శాఖ సరికొత్త ఆవిష్కరణలు
- 15 నెలల్లోనే 103 సంస్థలతో ఎంవోయూలు, రూ.10,644 కోట్ల పర్యాటక పెట్టుబడులు
- శాసనసభలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి
- గత ప్రభుత్వ హయాంలో పర్యాటకాభివృద్ధి శూన్యం..
- వారి అనాలోచిత నిర్ణయాలతో పర్యాటక రంగం కుదేలు
- 2029 నాటికి 50,000 గదుల ఏర్పాటే లక్ష్యంగా అడుగులు
- గ్రామీణ, గిరిజనప్రాంతాల్లో10,000 హోమ్ స్టేలు ఏర్పాటు
- రాష్ట్ర పర్యాటక రంగంపై కేంద్ర ప్రభుత్వ సహకారం మెండు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సముద్ర ఆధారిత పర్యాటక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బృహత్తర ప్రణాళికలు రూపొందిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం శాసనసభలో ప్రసంగించిన మంత్రి దుర్గేష్ గత ప్రభుత్వ హయాంలో పర్యాటకాభివృద్ధి శూన్యమని చెబుతూ వారి అనాలోచిత నిర్ణయాలతో పర్యాటక రంగం కుదేలైందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ 15 నెలల కాలంలో రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి తీసుకున్న చర్యలను సమగ్రంగా వివరించారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో సరికొత్త ఆవిష్కరణలకు ఏపీ టూరిజం శాఖ శ్రీకారం చుట్టిందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న సదుద్దేశంతో సమగ్ర పర్యాటకాభివృద్ధికి రూపొందించిన ప్రణాళికలు, పర్యాటక ప్రాజెక్టులను గురించి మంత్రి దుర్గేష్ సభలో ప్రస్తావించారు. గత శాసనసభ సమావేశాల్లో పర్యాటకాభివృద్ధి గురించి చెప్పిన మాటలను ఇప్పటికే 50 శాతం చేతల్లో చూపించామని మంత్రి కందుల దుర్గేష్ ఘంటాపథంగా చెప్పారు. మంత్రి దుర్గేష్ సమాధానంపై చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సంతృప్తి వ్యక్తం చేశారు. విజయవంతమైన గోవా నమూనాను స్ఫూర్తిగా తీసుకొని చీరాలలో సముద్ర ఆధారిత పర్యాటకాన్ని ప్రోత్సహించి, అభివృద్ధి చేయుటకు తీసుకుంటున్న చర్యలు, చారిత్రక ప్రదేశాలైన మోటుపల్లి, పురాతన వీరభద్రస్వామి గుడిని ప్రధాన పర్యాటక కేంద్రంగా రూపొందించిన ప్రణాళికల వివరాలు, చీరాల సమీప ప్రాంతాల్లోని బీచ్ ల్లో రూపాదిని అనుసంధానంగా మౌలిక సౌకర్యాలు మెరుగుకు తీసుకున్న ప్రణాళికలు, రాష్ట్రంలో, రాష్ట్రం వెలుపల నుండి పర్యాటకులను ఆకర్షించుటకు తీసుకుంటున్న చర్యలపై శాసనసభలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అడిగిన ప్రశ్నకు సభలో మంత్రి దుర్గేష్ సమాధానమిచ్చారు. పర్యాటకులకు మౌలిక సదుపాయాల ఏర్పాటుపై సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా జిల్లా స్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణ రూపొందిస్తామని, తద్వారా మౌలిక సదుపాయాలు మరిన్ని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో మంత్రి కందుల దుర్గేష్ ఇచ్చిన సమాధానంపై రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి చీరాల ప్రజలకు సంతోషాన్నిస్తుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి దుర్గేష్ సుదీర్ఘ ప్రసంగం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గోవా పర్యాటకాన్ని అధ్యయనం చేసి ఏపీలో అమలు చేసేలా, పర్యాటక ఆదాయం పెంపొందేలా చర్యలు తీసుకోవాలని కమిటీ వేయాలని మంత్రి దుర్గేష్ కు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సూచించగా అందుకు మంత్రి దుర్గేష్ స్పందించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పర్యాటక రంగం పురోగతిపై అసెంబ్లీలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. చీరాలలో సముద్ర ఆధారిత పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం బృహత్తర ప్రణాళిక సిద్ధం చేసింది. అందులో భాగంగా బోటింగ్, వాటర్ స్పోర్ట్స్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి కార్యాచరణ ఏర్పాటు చేశాం. చీరాలలోని వీరభద్ర స్వామి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం పురావస్తు శాఖ వద్ద భద్రపరిచిన మూలవిరాట్ విగ్రహాలను ఆలయంలో తిరిగి ప్రతిష్టించే కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం. కోదండరామ స్వామి ఆలయంలో మ్యూజియం ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశాం. హైదరాబాద్ మ్యూజియంలో ఉన్న పంచలోహ విగ్రహాలను విజయవాడ మ్యూజియానికి తరలించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించాం. అదే విధంగా అద్దంకి శాసనాన్ని చెన్నై మ్యూజియం నుండి విజయవాడ మ్యూజియంకు తిరిగి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. చీరాల చుట్టుప్రక్కల ఉన్న బీచ్ కు రోడ్డు అనుసంధానం కలిగించేందుకు రోడ్లు, భవనాలు మరియు పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ విభాగాలతో కలిపి జిల్లా స్థాయి పర్యాటక మౌలిక సదుపాయాల ప్రణాళిక ప్రతిపాదనలు చేపట్టాం. అప్రోచ్ రోడ్లు, పార్కింగ్ సదుపాయాలు, లైటింగ్ మరియు పర్యాటకులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాం. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కల్పన ద్వారా విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేందుకు పర్యాటక శాఖ ద్వారా వినూత్న కార్యక్రమాలు చేపట్టాం. గతంలో శాసనసభ సమావేశాల్లో ఏం చేయబోతున్నామని చెప్పాం.. ఈ సమావేశాల్లో ఏం చేశామో చెప్పబోతున్నాం అనే అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

గతంలో 2019-24 వరకు ఉన్న ప్రభుత్వం పేరుకే మాటల చెప్పింది కానీ ఏనాడూ వాటిని కార్యరూపం దాల్చడంపై శ్రద్ధ పెట్టలేదని మంత్రి దుర్గేష్ అన్నారు. కూటమి ప్రభుత్వం 15 నెలల కాలంలో 103 సంస్థలతో అవగాహన ఒప్పందాలు చేసుకొని రూ.10,644 కోట్ల పర్యాటక పెట్టుబడులు సాధించింది. తద్వారా విభిన్న పర్యాటక ప్రక్రియలతో పాటు హోటళ్లు, రిసార్టులు, థీమ్ పార్కులు, ఎకో మరియు అడ్వెంచర్ ప్రాజెక్టులు, వెల్ నెస్ రిట్రీస్ మీద దృష్టి కేంద్రీకరిస్తున్నాం. ఇప్పటికే రూ.3,887 కోట్లతో 15 ప్రాజెక్టులు ప్రారంభించాం. వీటిలో 2,848 హోటల్ గదులు ఏర్పాటవుతాయి. ప్రస్తుతం 19,500 గదులు అందుబాటులో ఉన్నాయి. 2029 నాటికి మొత్తం గదుల సంఖ్య 50,000కు చేరేలా లక్ష్యాన్నినిర్ణయించాం. అంతేగాక ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం. ఇప్పటికే దీనికోసం ప్రత్యేకంగా పాలసీ తీసుకొచ్చాం. ఎవరైతే ఎక్కువ ఉపాధి కల్పిస్తారో వారికి ఎక్కువ రాయితీలు ఇచ్చే విధానాలను రూపొందించాం. అదే విధంగా 2024-29కి ప్రత్యేక పర్యాటక పాలసీ తీసుకొచ్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీ రాష్ట్రానికి సీఎం, డిప్యూటీ సీఎంలు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించారు. తద్వారా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలన్నీ పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే పెట్టుబడిదారులకు ప్రత్యేక పన్నురాయితీలు, మూలధన సబ్సిడీ, ఉపాధి ప్రోత్సాహకాలు, జీఎస్టీ రీయింబర్స్ మెంట్ వారికి వర్తిస్తాయి అని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాష్ట్ర పర్యాటక పాలసీని, పర్యాటక రంగానికి కల్పించిన పారిశ్రామిక హోదాతో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతిలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ పెట్టుబడిదారుల సమావేశంలో కానీ, ఢిల్లీ, ముంబయి, అంతర్జాతీయంగా ఏర్పాటు తాము పాల్గొన్న సమావేశంలో దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇప్పటికే 17 ప్రాజెక్టులు పట్టాలెక్కించాం.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచనల మేరకు పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో గ్రామీణ, గిరిజనప్రాంతాల్లో10,000 హోమ్ స్టేలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. తద్వారా పూర్వపు ఇళ్లను బాగు చేసుకొని ఆ ఇళ్లలో పర్యాటకులకు వసతి కల్పించడం ద్వారా గ్రామీణ వాతావరణ అనుభూతులను కల్పించడమే గాక, అక్కడి ఆవశ్యకతను తెలియజేస్తున్నాం. దీనివల్ల స్థానికుల ఆదాయం పెరుగుతుంది. స్థానిక సంస్కృతి, జీవన శైలి పరిచయం అవుతుంది.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పదే పదే చెబుతున్నట్లుగా క్యారవాన్ టూరిజంను అందుబాటులోకి తెస్తున్నాం. ఇప్పటికిప్పుడు రాష్ట్రంలో త్రీస్టార్, ఫైవ్ స్టార్, స్టార్ హోటళ్లు కట్టలేని పక్షంలో క్యారవాన్ టూరిజం పాలసీ ద్వారా క్యారవాన్ తో పర్యాటకులు పర్యాటక ప్రాంతాలను సందర్శించడమే గాక వసతి కల్పన కూడా ఉంటుంది. ఇటీవలే వైజాగ్ లో సీఎం చేతుల మీదుగా హాప్-ఆన్ హాప్-ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులను ప్రారంభించాం. అడ్వెంచర్ టూరిజం పాలసీ ద్వారా రాష్ట్రంలోని విశాల సముద్రతీర ప్రాంతంలో అడ్వెంచర్ యాక్టివిటీస్ ను ప్రవేశపెడుతున్నాం. వైజాగ్, కాకినాడ, పేరుపాలెం, చీరాల, బాపట్ల బీచ్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సూచించిన నెల్లూరులో వేలాంగణి చర్చి పరిసర ప్రాంతాలు, కోడూరు బీచ్ తదితర ప్రాంతంలో అభివృద్ధికి చర్యలు చేపట్టనున్నాం. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వెల్ నెస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే రామ్ దేవ్ బాబాతో ఎంవోయూ కుదుర్చుకున్నాం.

ఈ తరహా కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపడుతోంది అన్నారు. అంతేగాక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచనలతో రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజమహేంద్రవరంలో రూ. 94.44 కోట్లతో రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు, కడప జిల్లాలో రూ.77.91 కోట్లతో గండికోట, రూ.97.52 కోట్లతో సూర్యలంక బీచ్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దుర్గేష్ వివరించారు. రూ.29 కోట్లతో బొర్రా గుహల్లో ఎక్స్ పీరియన్స్ సెంటర్, రూ.50 కోట్లతో అహోబిలం, నాగార్జున సాగర్ లలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. రూ.25.32 కోట్లతో అన్నవరం దేవాలయం అభివృద్ధి చేస్తున్నాం. మొత్తంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు తీసుకురావడం, రాష్ట్రంలో పీపీపీ విధానంలో పర్యాటక ప్రాజెక్టులు చేపట్టడం జరుగుతుందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# కురుబల ఉన్నతే చంద్రబాబు లక్ష్యం

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కురుబలను రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థితిలో నిలపడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవంద్రప్ప, ఆ సామాజిక వర్గీయులు శనివారం కలిశారు. పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కురుబలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత స్థానాల్లో నిలిపేలా కురుబలను ప్రోత్సహిస్తున్నారన్నారు. గతేడాది జరిగిన ఎన్నికల్లో కురుబలకు అధిక ప్రాధాన్యమిచ్చారని, ఎంపీలుగా ఇద్దరిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించారని తెలిపారు. కేబినెట్ లో కూడా బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ బాధ్యతలు కురుబ సామాజిక వర్గానికి చెందిన తనకు అప్పగించారని తెలిపారు. ఈ పదవుల కేటాయింపే కురుబలపై సీఎం చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. కురుబల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. అనంతరం మంత్రి సవితను కురుబ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కురబ సంక్షేమ సంఘ ప్రతినిధులు బెల్లెరెడ్డి ప్రసాద్, కార్యదర్శి మేజారి సదాశివ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో పర్యాటక రంగానికి పూర్వ వైభవం

- టూరిజం కార్వాన్ వాహనాల శ్రేణి ప్రారంభించిన సీఎం
- కేరళ లోని హౌస్ బోట్ ఆపరేటర్స్ తో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- స్వదేశీ దర్శన్ 2.0 స్కీం ఫౌండేషన్ స్టోన్ ఆవిష్కరణ
- పాల్గొన్న టూరిజం మంత్రి కందుల దుర్గేష్ తదితరులు




విజయవాడ బ్యూరోప్రతినిధిః సరికొత్త విధానాలతో ఏపీ పర్యాటకాభివృద్ధికి చర్యలు చేపట్టామని సిఎం చంద్రబాబు అన్నారు. . కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల కాలంలోనే రూ. 10,644 కోట్ల పర్యాటక పెట్టుబడులు సాధించడం తమ ప్రభుత్వ గనతగా చెప్పుకొచ్చారాయన ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీటీడీసీ ఆధ్వర్యంలో విజయవాడ పట్టణంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. ముందుగా టూరిజం కార్వాన్ వాహనాల శ్రేణిని సీఎం చంద్రబాబు నాయుడు జండా ఊపి ప్రారంభించారు. అలాగే కేరళ రాష్ట్రంలోని హౌస్ బోట్ ఆపరేటర్స్ తో సీఎం చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు.స్వదేశీ దర్శన్ 2.0 స్కీం ఫౌండేషన్ స్టోన్ ను ఆవిష్కరించారు. ప్రదర్శనలో భాగంగా పర్యాటక శాఖ రూపొందించి ప్రదర్శించిన ఏవీ ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఏపీ టూరిజం పాలసీ ఆపరేషన్ గైడ్ లైన్స్ ను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. బాపట్ల గోల్డెన్ శాండ్ బీచ్ ను సీఎం చంద్రబాబు వర్చువల్ గా ప్రారంభించారు. ఏపీ టూరిజం హోం స్టే పోర్టల్ ను కూడా విడుదల చేశారు. అనంతరం అరకు పాడేరు, అస్సేల్ మెట్ట విశాఖపట్నం, కోనసీమలోని మలికిపురం లలోని హోం స్టే యజమానులతో వర్చువల్ గా మాట్లాడారు. చివరగా రాష్ట్ర పర్యాటక ఎక్స్ లెన్స్ అవార్డులను సీఎం చంద్రబాబు చేతుల మీదుగా అందచేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేస్ మాట్లాడుతూ ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వం లో ఏపీలో పర్యాటక రంగానికి స్వర్ణయుగం నడుస్తోందన్నారు. పర్యాటక రంగం సుస్థిర మార్పు అనే ఈ ఏడాది థీమ్ ను సీఎం నేతృత్వంలో నిజం చేస్తున్నామని, సీఎం చంద్రబాబే మాకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. 15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో పర్యాటక రంగానికి పునర్ వైభవం వచ్చిందని.. అందుకు నిర్వచనం సీఎం చంద్రబాబు అని కొనియాడారు. తొలి నుండి పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో గౌరవ సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపారు. సీఎం సూచనలతో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పర్యాటకాన్ని వృద్ధి చేస్తున్నామని వివరించారు. 2019-24 కాలంలో పర్యాటక రంగం కుంటుపడిందని గత పాలకుల అనాలోచిత విధానాలతో ఎలాంటి పర్యాటకాభివృద్ధి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం శుభ పరిణామమని హర్షం వ్యక్తం చేశారు. 2024-29 పర్యాటక పాలసీకి మంచి స్పందన వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అఖండ గోదావరి, గండికోట పర్యాటక ప్రాజెక్టులు, సూర్యలంక బీచ్ అభివృద్ధి, అన్నవరం, అహోబిలం, సింహాచలం దేవాలయాల అభివృద్ధి, బొర్రా గుహలు, నాగార్జున సాగర్ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఏపీ పర్యాటక రంగంలో క్యారవాన్ టూరిజం పాలసీ, హోమ్ స్టే పాలసీ, ల్యాండ్ పాలసీ, అడ్వెంచర్ పాలసీ, ఎంప్లాయిమెంట్ ఇన్సెంటివ్ పాలసీ ప్రవేశ పెట్టామని తెలిపారు. ఇన్వెస్టర్లపై గత ప్రభుత్వం లా కక్ర పెత్తనం ఉండదని హామి ఇచ్చారు. పర్యాటకంలో సింగిల్ విండో విధానాలు అమలు చేస్తూ త్వరతగతిన అనుమతులు జారీ చేస్తున్నామని చెప్పారు. ఏపీ ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ తో పాటు పర్యాటకాంధ్ర ప్రదేశ్ గా మారుస్తామని మంత్రి తెలిపారు. ఇన్వెస్టర్లు పెట్టుబడులతో రండి.. భరోసా కల్పించే బాధ్యత మాది అని వారిలో భరోసా కల్పించారు. ఏపీ లో పెట్టుబడులు పెడితే ఆదాయంతో పాటు పర్యాటకులకు ఆహ్లాదం అందిద్దామని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మన రాష్ట్రాన్ని గ్లోబల్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దడానికి అద్భుతమైన ప్రణాళికలు అమలు చేస్తున్నారన్నారు. విశాఖపట్నం, అరకువ్యాలీ, రాజమహేంద్రవరం, తిరుపతి, అమరావతి, గండికోట, శ్రీశైలం ఈ ఏడు ప్రాంతాలను టూరిజం పాలసీలో భాగంగా టూరిజం హబ్ లుగా అభివృద్ధి చేయనున్నామన్నారు. ఈ రంగంలో 105 ఎంఓయులను ఇప్పటికే చేసుకున్నామని, దీని ద్వారా రూ. 10వేల కోట్ల కుపైగా పెట్టుబడులు రానున్నాయన్నారు. పీపీపీ పద్దతిలో రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. టూరిజం శాఖ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ మాట్లాడుతూ ఇండస్ట్రీ హోదా టూరిజంకు ఇవ్వడం వల్ల ఈ రంగం మరింత వృద్ధి చెందుతుందన్నారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో టూరిజం పాలసీని కూడా తీసుకురావడం జరిగిందన్నారు. టూరిజం రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని అన్నారు. సీఎం చంద్రబాబు టూరిజం రంగంలో నూతన ఆవిష్కరణలకు నాంధి పలికారన్నారు. నేడు టూరిజం గైడ్ లైన్స్ విడుదల చేయబోతున్నామన్నారు. దీంతో టూరిజంలో పెట్టుబడిదారులకు నమ్మకం మరింత బలపడుతుందన్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా విజయవాడ పట్టణంలో విజయవాడ ఉత్సవ్ పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మంచి స్పందన లభిస్తుండటం హర్షనీయమన్నారు. ఈ ఏడాది విశాఖ, సూర్యలంక తదితర ప్రాంతాల్లో 8 ఉత్సవ్ లు నిర్వహించనున్నామన్నారు. ఉపాధి కల్పనకు టూరిజం రంగం ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని, అలాగే ఈ ఏడాది 20 శాతం గ్రోత్ సాధించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రపంచ, జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా వివిధ కార్యక్రమాలు రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖామాత్యులు సత్యకుమార్ యాదవ్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వరరావు, స్వచ్చాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఏపీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. వి. స్వామి, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఛైర్ పర్సన్ పొడపాటి తేజస్విని, ఎన్. టి. ఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, బాపట్ల జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్, స్టేక్ హోల్డర్లు, అధికారులు, అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.





## AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

అనుబంధం IV {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 22660001119971, బి మరప్ప నాయక్, బనావత్ మీన | 02-Dec-24 Rs. 9,67,681/- 20-నవంబర్-24 నాటికి తొమ్మిది లక్షల అరవై ఏడు వేల ఆరు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే | 23-Sep-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** అన్నమయ్య జిల్లా మదనపల్లి ఉప జిల్లా మదనపల్లి మండలం మదనపల్లి మునిసిపల్ ప్రాంతం పొన్నుటిపాళ్యం గ్రామం 1వ వార్డు నక్కలదిన్నె తండల సర్వే నం. 9 ఆ స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం. తూర్పు-పడమర 46 అడుగులు లేదా 14.03 మీటర్లు ఉత్తరం - దక్షిణం 17 అడుగులు లేదా 5.18 మీటర్ల మధ్య కొలతలు 782 చదరపు అడుగులు లేదా 86.88 చదరపు గజాల స్థలం పూర్తిగా మరియు ఆ స్థలంలో నిర్మించిన ఆర్‌సిసి భవనం తూర్పు-పడమర 46 అడుగులు ఉత్తరం-దక్షిణం 17 అడుగులు ప్రకటన కొలతలు 782 చదరపు అడుగులు. మరియు ఆ భవనం అతికించిన తలుపులు డోర్‌ఫ్రేమ్‌లు వెంటిలేషన్‌లు పైకప్పు విద్యుత్ వస్తువులు విద్యుత్ మీటర్ ప్రస్తుతం హౌస్ డోర్ నం. 1-189-2 ఆఫ్ నక్కలదిన్ని తాండా అసెస్‌మెంట్ నం. 1009001001 విద్యుత్ సర్వీస్ నం. 5211603001050 మరియు ఆ భవనం దానిపై ఉన్న అన్ని ఫిక్చర్‌లు మరియు ఫిట్టింగ్‌లు. తూర్పు: రోడ్డు, పడమర: భూక్య ఆనంద నాయక్ మరియు ఇతర ఇళ్ళు, ఉత్తరం: కొర్రా కృష్ణ నాయక్ మరియు ఇతర ఇళ్ళు, దక్షిణం: బి. లక్ష్మి నాయక్ మరియు బి. కృష్ణ నాయక్ ఇల్లు. | | |
| (Loan A/C No.) 22660000131154, కొప్పనాతి శ్రీ కృష్ణ, కొప్పనాతి వెంకటేశ్వర్లు | 18-Jul-24 Rs. 6,88,571/- 17-జూలై-24 నాటికి ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే | 23-Sep-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** అంశం సంఖ్య 1- 60.44 చదరపు గజాలు లేదా 50.76 చదరపు మీటర్ల ఖాళీ స్థలం Rcc తో రిజర్వ్ హౌస్ డో. సంఖ్య 4-193, ప్రస్తుత డో. సంఖ్య 4-194 (పన్ను రసీదు ప్రకారం) సర్వే నెం. 106 లో పెడవల్సల్ గ్రామం H/O పోలికుర్రు, గడిమొగ గ్రామ పంచాయతీ, తల్లరేవు మండలం, తల్లరేవు గ్రామం, తూర్పు గోదావరి జిల్లా సరిహద్దులు: పై సరిహద్దులలో 60.44 చదరపు గజాలు లేదా 50 చదరపు మీటర్ల ఖాళీ స్థలం Rcc తో టెర్రస్డ్ ఇల్లు తలుపులు, ద్వారాలు, సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైనవి. ఐటం నెం.-2- తూర్పు గోదావరి జిల్లా, తల్లరేవు మండలం, గడిమొగ గ్రామ పంచాయతీ, పెదవల్సల గ్రామం, H/O ప్లెకుర్రు వద్ద ఉన్న సై నెం. 106లో టైల్డ్ ఇల్లు కలిగిన 41.16 చదరపు మీటర్ల ఖాళీ స్థలం, తూర్పు గోదావరి జిల్లా సరిహద్దులోబీ పైన పేర్కొన్న సరిహద్దుల లోపల మరియు 49 చదరపు గజాల విస్తీర్ణంలో లేదా 41.46 చదరపు మీటర్ల ఖాళీ స్థలం, టైల్డ్ ఇల్లు కలిగిన స్తంభం ప్రాంతంతో 253 చదరపు అడుగుల తలుపులు, ప్రస్తుత సేవలు సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులతో సహా పైన పేర్కొన్న రెండు అంశాల లోపల మొత్తం 60.44 చదరపు గజాల విస్తీర్ణం = 109.44 చదరపు మీటర్ల ఖాళీ స్థలం. ఆర్‌సిసి టెర్రస్డ్ ఇంటితో పాటు గజాల స్థలం సాధారణ మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులతో మొదలైనవి తూర్పు: ఐటెమ్ నెం 1 - 17 అడుగులు 3 అడుగుల పాసేజ్ వే, ఐటెమ్ నెం -2 14 అడుగులు 3 అడుగుల పాసేజ్ వే, పశ్చిమం: ఐటెమ్ నెం -1 - 17వ అడుగు ఇల్లు రేకాడ అర్జునరావుకు చెందినది, ఐటెమ్ నెం 2- 14 అడుగులు, ఇల్లు రేఖడ అర్జునరావుకు చెందినది, ఉత్తరం: ఐటెమ్ నెం 10 32 అడుగులు బి షెడ్యూల్‌లోని ఐటం నెం 2. ఐటెమ్ నెం -2-ఇల్లు దక్షిణం, కొప్పనాథి శ్రీనుకు చెందినది: ఐటెమ్ నెం -31 అడుగులు: స్కూల్ గ్రౌండ్ ఐటెమ్ నెం 2 - 32 అడుగులు: ఐటెమ్ నెం 1 బి షెడ్యూల్‌కు చెందినది. | | |
| (Loan A/C No.) 22660000884966, అంగడి రామ కోటేశ్వర రావు, అంగడి జయలక్ష్మీ | 21-Jan-25 Rs. 9,06,137/- 16-జనవరి-25 నాటికి తొమ్మిది లక్షల ఆరు వేల నూట ముప్పై ఏడు రూపాయలు మాత్రమే | 23-Sep-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 165 చదరపు గజాల స్థలం, పాత డో.నెం.662 కలిగిన టెర్రస్డ్ ఇంటితో పాటు, కొత్త డో.నెం.6-77 (ప్లింత్ ఏరియా 650 చదరపు అడుగులు, లాట్రిన్ బాత్రూమ్ 63 చదరపు అడుగులు) బ్లాక్ నెం.6లో సర్వే నెం.753లో ఉంది. పోలేకుర్రు రెవెన్యూ గ్రామం, గడిమొగ గ్రామ పంచాయతీ ప్రాంతం, తల్లరేవు మండలం, తల్లరేవు సరోవరం, కాకినాడ జిల్లా రిజిస్ట్రీ, తూర్పుగోదావరి జిల్లా సరిహద్దులు: తూర్పు: 45 అడుగులు: గడిమొగ రోడ్డు పశ్చిమం వైపు: 45 అడుగులు: స్థలం అంగడి అప్పారావుకు చెందినది ఉత్తరం: 33 అడుగులు: దక్షిణం వైపు: 33 అడుగులు: పై సరిహద్దుల లోపల పాలెపు గంగరాజుకు చెందిన స్థలం 165 చదరపు గజాల స్థలం, సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని సౌకర్య హక్కులతో కూడిన టెర్రస్డ్ ఇంటితో పాటు, తూర్పు: 45 అడుగులు: గడిమొగ రోడ్డు మార్గం, పశ్చిమం: 45 అడుగులు: స్థలం అంగడి అప్పారావుకు చెందినది, ఉత్తరం: 33 అడుగులు: పాసేజ్ వే, దక్షిణం: 33 అడుగులు: స్థలం పాలెపు గంగరాజుకు చెందినది. | | |
| (Loan A/C No.) 22660000300647 & 23660000644677, బొడ్డు తాతారావు, బొడ్డు ప్రసన్న కుమార్ | 21-Jan-25 Rs. 6,52,214/-16-జనవరి-25 నాటికి ఆరు లక్షల యాభై రెండు వేల రెండు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే | 23-Sep-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 8వ వార్డులో, 8-9 ఉన్న RCC టెర్రస్డ్ ఇంటితో పాటు 124 చదరపు గజాల స్థలం, సర్వే నెం.479-1, చిన్నవలసల గ్రామం, Wo PolRR_U, గడిమోగ గ్రామ పంచాయతీ, Wo పోలెకుర్రు, తల్లరేవు మండలం, తల్లరేవు ష్రో, తూర్పుగోదావరి జిల్లా వద్ద ఉంది. పై సరిహద్దుల లోపల Pc Eytent Pf 179 చదరపు గజాల స్థలం, సాధారణ ఇంటితో పాటు. Ppd '''Ith Pil కేస్‌మెంట్ హక్కులు మొదలైనవి తూర్పు: 31 '.3'' : పనేహాయత్ రోడ్, పశ్చిమం: 31 6'' : ఈ రోజు కార్యనిర్వాహకుడు లంక లోవ కుమారికి విక్రయించిన స్థలం, ఉత్తరం: 52'.6'' : ఇల్లు లంక సత్తిరాజుకు చెందినది, దక్షిణం: 50 అడుగులు: ఈ రోజు కార్యనిర్వాహకుడు లంక పుష్పకు విక్రయించిన స్థలం | | |
| (Loan A/C No.) 23660001291303, బొల్లింకల స్వామి రెడ్డి, బొల్లింకల దివ్య భారతి, బొల్లింకల జయ లక్ష్మీ | 03-Feb-25 Rs. 6,80,196/- 16-జనవరి-25 నాటికి ఆరు లక్షల ఎనభై వేల నూట తొంబై ఆరు రూపాయలు మాత్రమే | 23-Sep-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** చింతపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ ప్రాంతంలో ఉన్న 2వ బ్లాక్‌లోని సి. నెం. 3-2లో పాత టైల్డ్ ఇంటిని తొలగించినప్పటి నుండి 54.86 చదరపు గజాల స్థలం మరియు ఇంటి డి. నెం. 2-42. ప్రస్తుతం కాకినాడ జిల్లా గతంలో తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు Sro పెదపూడి మండలం. సరిహద్దుల్లో సాధారణ మార్గాలు మరియు అన్ని సులభతర హక్కులతో కూడిన ఇంటితో పాటు 54.86 చదరపు గజాల స్థలం. తూర్పు: పశ్చిమాన రామచంద్రపురంకు 29.06 అడుగుల రహదారి: 19 అడుగుల స్థలం జుట్టుక డేవిడ్ విల్సన్‌కు చెందినది, ఉత్తరం: 26 అడుగుల స్థలం జుట్టుక డేవిడ్ విల్సన్‌కు చెందినది, దక్షిణం: 24 అడుగుల స్థలం కొయ్య పెద రాముకు చెందినది. | | |
| (Loan A/C No.) 23660000168673, డట్ల వి వి విజయ రామ రాజు, డట్ల సత్యవతి | 29-Mar-25 Rs. 9,39,281/-26-మార్చి-25 నాటికి తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల రెండు వందల ఎనభై ఒక్క రూపాయలు మాత్రమే | 23-Sep-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 311.72 చదరపు గజాల స్థలం, Rcc టెర్రస్డ్ ఇల్లు, డో. నెం. 1.82, 1వ బ్లాక్, 199/1లో రంగపురం గ్రామం మరియు గ్రామ పంచాయతీ బిక్కవోలు గ్రామం వద్ద ఉన్న అప్పటి తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, బిక్కవోలు మండలం, పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 311.72 చదరపు గజాల స్థలం, సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని సులభతర హక్కులతో కూడిన Rcc టెర్రస్డ్ ఇల్లు, తూర్పున: 45.03 అడుగుల ఇంటి గోడ, దాట్ల వెంకటపతి రాజుకు చెందినది, ఈ ఆస్తిని వదిలి 6 అడుగుల వెడల్పు, పశ్చిమాన: 45.03 అడుగుల ఉమ్మడి ఖాళీ స్థలం, ఇతరులకు చెందినది, ఉత్తరాన: 62 అడుగుల ఇంటి గోడ, దాట్ల సత్యనారాయణ రాజుకు చెందినది, ఉత్తరం వైపున ఉన్న ఈ ఆస్తిలో 6 అడుగుల వెడల్పు, సిసి రోడ్డు, దక్షిణాన: 62 అడుగుల స్థలం. దాట్ల రామరాజుకు చెందినది | | |
| (Loan A/C No.) 23630000002016, నంగి వీరభద్రరావు, నంగి సునీత | 13-Nov-24 Rs. 5,08,502/- 14-అక్టోబర్-24 నాటికి ఐదు లక్షల ఎనిమిది వేల ఐదు వందల రెండు రూపాయలు మాత్రమే | 23-Sep-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** రామచంద్రపురం మండలం రామచంద్రపురం సరోవరం డాక్టర్ బి ఆర్ అమేద్కర్ కోన్సేమా జిల్లాలోని ఓడూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 2వ బ్లాక్‌లోని 85.16 చదరపు గజాలు లేదా 71.20 చదరపు మీటర్ల స్థలం, టెర్రస్డ్ ఇల్లు, డి. నెం. 2-87/A1. పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 85.16 చదరపు గజాలు లేదా 71 చదరపు మీటర్ల స్థలం, సాధారణ నీటి మార్గాలు మరియు అన్ని సులభతర హక్కులతో కూడిన టెర్రస్డ్ ఇల్లు. తూర్పు: ఈ రోజున స్థిరనివాసులు నమ్మి వీరబాబుకు బహుమతిగా ఇచ్చిన 40 అడుగుల టెర్రస్డ్ ఇల్లు, పశ్చిమం: 33 అడుగులు పంచాయతీ రోడ్డు, ఉత్తరం: 21 అడుగులు పంచాయతీ రోడ్డు, దక్షిణం: 21 అడుగులు మాధవరపు త్రిమూర్తులుకు చెందిన ఇల్లు. | | |
| (Loan A/C No.) 24660001053580, మండపల్లి కొండబాబు, మండపల్లి అప్పలకొండ | 31-Dec-24 Rs. 9,69,145/- 12-డిసెంబర్-24 నాటికి తొమ్మిది లక్షల అరవై తొమ్మిది వేల నూట నలభై ఐదు రూపాయలు మాత్రమే | 25-Sep-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 121 చదరపు గజాలు లేదా 101.64 చదరపు మీటర్ల స్థలం, RCC స్లాబ్ హౌస్‌తో పాటు డో. నం. 9-58 ప్రస్తుత డో. నం. 9-39A (పన్ను రసీదు ప్రకారం) అసెస్‌మెంట్ నం. 890 దుర్గాడ గ్రామం మరియు గ్రామ పంచాయతీ గొల్లప్రోలు మండలం పిఠాపురం సరోవరం వద్ద ఉంది, గతంలో తూర్పు గోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా. పైన పేర్కొన్న సరిహద్దుల్లో 121 చదరపు గజాలు లేదా 101.64 చదరపు మీటర్ల స్థలం, సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులు మొదలైన RCC స్లాబ్ హౌస్‌తో పాటు తూర్పు: 33 అడుగులు. స్థలం కాకడ సంపతరావుకు చెందినది, పశ్చిమం: 33 అడుగులు. స్థలం పెదపాటి అప్పలస్వామికి చెందినది, ఉత్తరం: 33 అడుగులు. స్థలం మండపల్లి సత్యవతికి చెందినది, కొంత విస్తీర్ణంలో 4 అడుగులు. ఈ ఆస్తి యొక్క ప్రయాణ మార్గం వెడల్పు కొంత వరకు, దక్షిణం: 33 అడుగులు. స్థలం బోడపాటి చిన్న శేషులుకు చెందినది. | | |
| (Loan A/C No.) 23660000765369, ఓసుపల్లి సత్తిబాబు, ఓసుపల్లి కృపావతి | 28-Nov-24 Rs. 10,49,596/- 13-నవంబర్-24 నాటికి పది లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల తొంబై ఆరు రూపాయలు మాత్రమే | 25-Sep-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 101.88 చదరపు గజాలు లేదా 83.39 చదరపు మీటర్ల స్థలం, ఆర్‌సిసి టెర్రస్డ్ ఇల్లు, డో.నెం.16-3-2, అసెస్‌మెంట్ నెం.1060102480, టి.ఎస్.నెం.1964, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సరోవర్, కాకినాడ జిల్లా, గతంలో తూర్పు గోదావరి జిల్లా, పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 101.88 చదరపు గజాలు లేదా 83.39 చదరపు మీటర్ల స్థలం, ఆర్‌సిసి టెర్రస్డ్ ఇల్లు సాధారణ మార్గాలు, నీటి మార్గాలు మరియు అన్ని సౌలభ్య హక్కులతో పాటు. తూర్పు: రోడ్డు, పడమర: ఇల్లు గండ సమ్మిటికి చెందినది, ఉత్తరం: స్థలం సురద పోలేరమ్మకు చెందినది, దక్షిణం: ఇల్లు నిమ్మదల బంగారికి చెందినది. | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

సం/-
తేది : 26/09/2025 స్థలం : ఆంధ్రప్రదేశ్ అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

సూర్య
విజయవాడ
ఆదివారం
28 సెప్టెంబర్ 2025



సంపాదకీయం
editpage@suryaa.com

# వృద్ధి పథంలో భారత పర్యాటకం!

భారతదేశ పర్యాటక రంగం 2025లో అపూర్వమైన వృద్ధిని సాధిస్తోంది. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు, ఉపాధి కల్పనకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తోంది. ప్రపంచ కోవిడ్–19 మహమ్మారి నుండి కోలుకుంటున్న వేళ, భారతదేశం అంతర్జాతీయ ప్రయాణికులను ఆకర్షించే ముఖ్య గమ్యస్థానంగా రూపుదిద్దుకుంటోంది, ఇది చారిత్రక, సాంస్కృతిక మరియు ఆధ్యాత్మిక అనుభూతుల కలయికను అందిస్తోంది. 2025 ఆగస్టు నాటికి 56 లక్షలకు పైగా విదేశీ పర్యాటకుల రాక (ఫారిన్ టూరిస్ట్ అరైవల్స్ –ఎఫ్ టి ఏ) నమోదైంది, ఈ గణాంకం దేశంపెరుగుతున్న ఆకర్షణకు నిదర్శనం. విదేశీ పర్యాటకుల పెరుగుదలతో పాటు, దేశీయ పర్యాటకం కూడా భారీగా పుంజుకుంది. 2025 ఆగస్టు నాటికి భారతీయులు తమ స్వదేశంలో 303 కోట్ల కంటే ఎక్కువ సందర్శనలు చేశారు. ఈ దేశీయ పర్యాటక ప్రవాహం స్థానిక ఆర్థిక వ్యవస్థలు, చిన్న వ్యాపారాలు మరియు మారుమూల ప్రాంతాల అభివృద్ధికి అత్యంత కీలకంగా మారింది. పర్యాటక రంగం ద్వారా భారత జీడీపీకి 2023–24లో ₹ 15.73 లక్షల కోట్ల సహకారం (దేశ మొత్తం ఆర్థిక ఉత్పత్తిలో 5.22%) అందింది. ఈ రంగం సుమారు 84.6 మిలియన్ల ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగాలను కల్పించింది, ఇది దేశ మొత్తం ఉపాధిలో 13% పైగా ఉంది. ఈ వృద్ధిలో అత్యంత ముఖ్యమైన విభాగం మెడికల్ టూరిజం. భారతదేశం అత్యున్నత నాణ్యత గల ఆరోగ్య సంరక్షణ సేవలను, ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే, చాలా తక్కువ ఖర్చుతో అందిస్తుండడం వలన ప్రపంచవ్యాప్తంగా రోగులను ఆకర్షిస్తోంది. 2025 ఏప్రిల్ నాటికి వైద్య చికిత్సల కోసం భారతదేశానికి వచ్చిన విదేశీ పర్యాటకుల సంఖ్య 1.31 లక్షలుగా ఉంది, ఇది మొత్తం విదేశీ సందర్శకులలో 4.1% వాటాను కలిగి ఉంది. శస్త్రచికిత్సలు, సంక్లిష్ట వైద్య విధానాలు, అలాగే ఆయుర్వేదం, యోగా వంటి సంప్రదాయ చికిత్సల కోసం అంతర్జాతీయ రోగులు ఢిల్లీ, ముంబై, చెన్నై వంటి ప్రధాన నగరాల్లోని ఆసుపత్రులను ఎంచుకుంటున్నారు. ప్రభుత్వం 'హీల్ ఇన్ ఇండియా' ప్రచారంతో పాటు, వీసా విధానాలను సరళీకృతం చేయడం ద్వారా మెడికల్ టూరిజాన్ని మరింతగా ప్రోత్సహిస్తోంది. ఈ పెరుగుతున్న డిమాండ్ను తీర్చడానికి, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు మరియు నైపుణ్యం కలిగిన వైద్య నిపుణులతో భారతదేశం తన స్థానాన్ని పటిష్టం చేసుకుంటోంది. భారత ప్రభుత్వం పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడానికి అనేక వ్యూహాత్మక కార్యక్రమాలను అమలు చేస్తోంది. 'స్వదేశ్ దర్శన్' మరియు 'స్వదేశ్ దర్శన్ 2.0' వంటి పథకాల ద్వారా రామాయణ, బౌద్ధ, తీరప్రాంత మరియు గిరిజన సర్క్యూట్ల వంటి థీమాటిక్ టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేయడంలో 110 ప్రాజెక్టులకు మద్దతు లభించింది. అదేవిధంగా, సుస్థిర మరియు బాధ్యతాయుత పర్యాటక కార్యక్రమం కింద స్థానిక సంస్కృతి, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి 40 ప్రాజెక్టులకు ₹3,295.76 కోట్ల నిధులను కేటాయించారు. ఈ చొరవలు పర్యాటకులకు మెరుగైన మౌలిక సదుపాయాలను అందించడమే కాకుండా, స్థానిక సమాజాలకు దీర్ఘకాలిక ప్రయోజనాలను చేకూరుస్తున్నాయి. ఈ నిరంతర పెట్టుబడులు మరియు ప్రభుత్వ దృష్టి కారణంగా, భారతదేశం ప్రపంచ పర్యాటక పటంలో తన ప్రాముఖ్యతను మరింత పెంచుకుంటోంది. అక్టోబర్ నుండి మార్చి వరకు ఆహ్లాదకరమైన వాతావరణం పర్యాటకులకు అనువైన సమయంగా పరిగణించబడుతున్నందున, రాబోయే నెలల్లో పర్యాటక వృద్ధి మరింత ఊపందుకునే అవకాశం ఉంది. భారతదేశ పర్యాటక రంగం అద్భుతమైన వృద్ధిని సాధిస్తున్నప్పటికీ, ఈ రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి కొన్ని ముఖ్యమైన సవాళ్లను అధిగమించాల్సిన అవసరం ఉంది. వీటిలో ప్రధానమైనది పరిశుభ్రత మరియు పారిశుద్ధ్యం. చాలా ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలు, చారిత్రక కట్టడాల చుట్టూ ఉన్న పరిసరాలు మరియు ప్రజా రవాణా కేంద్రాలలో వ్యర్థాల నిర్వహణ, తగినన్ని టాయిలెట్ సౌకర్యాల లేమి పర్యాటకుల అనుభవాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. 'స్వచ్ఛ భారత్' వంటి కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉన్నప్పటికీ, ఈ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి, స్థానిక ప్రభుత్వాలు మరియు పర్యాటక సంస్థల మరింత కఠినమైన నియమాలను అమలు చేయాలి. అలాగే, పర్యాటకులలో, స్థానిక ప్రజలలో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, బాధ్యతాయుతమైన ప్రవర్తనను ప్రోత్సహించడం అత్యవసరం. పర్యాటక రంగంలో వృద్ధి కొనసాగాలంటే, పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన నిర్వహణ విధానాలను తప్పనిసరిగా అనుసరించాలి. మరొక ముఖ్యమైన అవసరం ఏమిటంటే, పర్యాటకాన్ని కొన్ని ఎంచుకున్న ప్రాంతాలకే పరిమితం చేయకుండా, దేశవ్యాప్తంగా కొత్త గమ్యస్థానాలను (టూరిజం స్పాట్స్) అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత. ప్రస్తుతం, ఎక్కువ మంది పర్యాటకులు కేవలం కొన్ని ప్రసిద్ధ ప్రాంతాలకే తరలిరావడం వలన ఆ ప్రాంతాలపై అధిక ఒత్తిడి పెరుగుతోంది. కొత్త ప్రాంతాలను, ప్రత్యేకించి ఈశాన్య రాష్ట్రాలలో, గ్రామీణ మరియు తక్కువగా అన్వేషించబడిన ప్రదేశాలలో అభివృద్ధి చేయడం వలన పర్యాటక ప్రవాహం వికేంద్రీకరణ అవుతుంది, తద్వారా స్థానిక ప్రజలకు కొత్త ఉపాధి, ఆదాయ అవకాశాలు లభిస్తాయి. దేశంలోని అపారమైన సహజ సౌందర్యాన్ని, సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడానికి ప్రభుత్వం 'స్వదేశ్ దర్శన్' వంటి పథకాలను అమలు చేస్తోంది. ఈ ప్రయత్నాలను మరింత వేగవంతం చేసి, మౌలిక సదుపాయాలు (రోడ్లు, రవాణా, వసతి) మెరుగుపరచడం ద్వారా, ఈ కొత్త ప్రాంతాలను ప్రధాన పర్యాటక సర్క్యూట్లలో చేర్చాలి. తద్వారా, దేశీయ మరియు అంతర్జాతీయ పర్యాటకులకు భారతదేశం యొక్క వైవిధ్యాన్ని పూర్తిగా ఆస్వాదించే అవకాశం కలుగుతుంది. ఈ పరిశుభ్రత మరియు కొత్త టూరిజం స్పాట్స్ సమస్యలతో పాటు, పర్యాటక రంగం ఎదుర్కొంటున్న ఇతర సవాళ్లు కూడా ఉన్నాయి. విదేశీ పర్యాటకుల విషయంలో భద్రత మరియు మోసాల నుండి రక్షణ కల్పించడం చాలా ముఖ్యం. పర్యాటక ప్రాంతాలలో ప్రయాణ ఏజెంట్లు, టాక్సీ డ్రైవర్లు, వ్యాపారులు పారదర్శకంగా, నమ్మకంతో వ్యవహరించేలా కఠినమైన నియంత్రణలను అమలు చేయాలి. మెరుగైన ప్రయాణ మౌలిక సదుపాయాలు , అనగా మెరుగైన రహదారులు, రైలు కనెక్టివిటీ,లాస్ట్ మైల్ కనెక్టివిటీ మరింత పెరగాలి. అంతర్జాతీయ పర్యాటకుల కోసం ఇ–వీసా సౌకర్యం వంటి సాంకేతికతను మరింతగా మెరుగుపరచాలి. ఈ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నట్లయితే, భారతీయ పర్యాటక రంగం కేవలం అభివృద్ధి చెందడమే కాక, ప్రపంచంలోనే అత్యుత్తమ, అత్యంత స్థిరమైన పర్యాటక గమ్యస్థానంగా నిలబడుతుంది.

భారతీయ పర్యాటక రంగం ఒక కీలకమైన పరివర్తన దశలో ఉంది. దేశీయ మరియు విదేశీ పర్యాటకంలో వచ్చిన భారీ వృద్ధి, మెడికల్ టూరిజంలో చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్నిస్తున్నాయి. పరిశుభ్రత, మెరుగైన మౌలిక సదుపాయాలు మరియు బాధ్యతాయుతమైన పర్యాటక విధానాలపై దృష్టి సారించినప్పటికీ, భవిష్యత్తులో స్థిరమైన వృద్ధిని సాధించడానికి కొన్ని కొత్త రంగాలపై దృష్టి పెట్టడం అవసరం. ముఖ్యంగా పర్యావరణ పర్యాటకం మరియు సాహస పర్యాటకం భారతదేశానికి అపారమైన అవకాశాలను అందిస్తున్నాయి. హిమాలయాలు, పశ్చిమ కనుమలు, ఈశాన్య ప్రాంతాల అడవులు వంటి ప్రాంతాలలో పర్యావరణహితమైన వసతి, ట్రెక్కింగ్ మార్గాలు మరియు ప్రకృతిని ఆస్వాదించే కార్యక్రమాలను అభివృద్ధి చేయడం ద్వారా అంతర్జాతీయ పర్యాటకులను మరింతగా ఆకర్షించవచ్చు. ఈ చర్యలు సహజ వనరులను పరిరక్షించడంలో మరియు స్థానిక గిరిజన సమాజాలకు ఆర్థిక ప్రయోజనాలను అందించడంలో సహాయపడతాయి.

దీంతో పాటు, పర్యాటక రంగంలో డిజిటల్ టెక్నాలజీ వినియోగాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన సమాచారం, బుకింగ్స్, స్థానిక గైడ్ల నియామకం మరియు ప్రయాణ మార్గదర్శకాలను అందించే మొబైల్ అప్లికేషన్లు మరియు ఆన్లైన్ ప్లాట్ఫారమ్లు మెరుగుపడాలి. ప్రభుత్వ చొరవతో ప్రారంభమైన 'స్టార్టప్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా పర్యాటక రంగంలోని సాంకేతిక సంస్థలకు (ప్రోత్సాహం అందించడం వలన, పర్యాటకుల ప్రయాణ అనుభవం మరింత సులభతరం అవుతుంది, పారదర్శకత పెరుగుతుంది. అంతేకాక, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి పెట్టడం వలన మెరుగైన ఆతిథ్యం) మరియు సేవలను అందించే శిక్షణ పొందిన మానవ వనరులు లభిస్తాయి, తద్వారా పర్యాటకులకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన అనుభూతి లభిస్తుంది. ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న పెట్టుబడులు మరియు పర్యాటకంలో ఉద్యోగ అవకాశాలు ఈ రంగానికి ఉజ్వల భవిష్యత్తును సూచిస్తున్నాయి. భారతదేశం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలనే లక్ష్యాన్ని చేరుకోవడంలో, పర్యాటక రంగం అత్యంత శక్తివంతమైన చోదక శక్తిగా నిలవబోతోంది. సుస్థిరత, సాంకేతికత మరియు వైవిధ్యభరితమైన పర్యాటక ప్రదేశాలను అందించడం ద్వారా, భారతదేశం తన గొప్ప వారసత్వం మరియు వైద్య సేవలను ప్రపంచానికి పరిచయం చేస్తూ, అంతర్జాతీయ పర్యాటక మార్కెట్లో తిరుగులేని శక్తిగా ఎదగగలదు. భారతదేశంలోని ప్రతి మూల స్థానిక సంస్కృతి మరియు సహజ సౌందర్యానికి నిలయంగా నిలిచేలా అన్ని రకాల ప్రయత్నాలు చేసి, పర్యాటకాన్ని దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక నిరంతర వృద్ధి సాధనంగా నిలబెట్టుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

# భారతావనికి మేలుకొలుపు!

తేజస్వి
హైదరాబాద్

- ఎన్నో శతాబ్దాలుగా 'ప్రపంచ ఔషధ భాండాగారం' గా భారత్
- ప్రపంచంలోనే అత్యధికంగా జెనెరిక్ మందులను సరఫరా మననుంచే
- తాజాగా అమెరికా విధించిన 100% సుంకాల కారణంగా కొత్త సవాళ్ళు
- ముడి పదార్థాలను సేకరించడానికి ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ కరువు
- ఈ రంగం భవిష్యత్తు వృద్ధిపై దీని ప్రభావం ఉండవచ్చన్న ఆందోళన



భారతదేశాన్ని 'ప్రపంచ ఔషధ భాండాగారం' (ఫార్మసి ఆఫ్ ద వరల్డ్ ) అని పిలుస్తారు. ప్రపంచంలోనే అత్యధికంగా జెనెరిక్ మందులను సరఫరా చేసే మన దేశం, అమెరికా విధించిన 100% సుంకాల కారణంగా కొత్త సవాళ్ళను ఎదుర్కొంటోంది. ఈ సుంకాలు ముఖ్యంగా బ్రాండెడ్ లేదా పేటెంట్ ఉన్న ఔషధాలపై దృష్టి సారించినప్పటికీ, భారతదేశం యొక్క మొత్తం ఔషధ ఎగుమతులపై, ముఖ్యంగా భవిష్యత్తు వృద్ధిపై దీని ప్రభావం ఉండవచ్చు. ఇంతటి తీవ్రమైన పరిస్థితికి భారత్ ఎందుకు చేరుకుంది? దీనికి కారణాలు కేవలం వ్యాపారపరమైనవి కావు, మన వ్యవస్థాగత లోపాలను కూడా ఇది ఎత్తి చూపుతోంది.

**లోపభూయిష్ట నిర్మాణం :** భారతీయ ఔషధ రంగం ఎదుర్కొంటున్న ఈ ఒత్తిడికి ప్రధాన కారణాలు క్రింద వివరించబడ్డాయి:

**1. ఏపిఐ ల కోసం చైనాపై అపారమైన ఆధారపడటం :** భారతదేశం ప్రపంచానికి ఫార్ములేషన్ (మందుల తయారీ) కేంద్రంగా ఉన్నప్పటికీ, ఆ మందుల తయారీకి అవసరమైన ముడి పదార్థాలైన యాక్టివ్ ఫార్మస్యూటికల్ ఇన్గ్రీడియంట్స్ మరియు కీ స్టార్టింగ్ మెటీరియల్స్ కోసం చైనాపై విపరీతంగా ఆధారపడుతోంది. అంచనాల ప్రకారం, మన దేశం 70–80% ఏపిఐ లను చైనా నుంచే దిగుమతి చేసుకుంటోంది. ఒకే సరఫరాదారుపై ఆధారపడటం: ప్రపంచంలోని అతిపెద్ద ఔషధ తయారీ దారులలో ఒకటిగా ఉండి కూడా, కీలక ముడి పదార్థాల కోసం ఒకే దేశంపై ఆధారపడటం అనేది వ్యూహాత్మక బలహీనత. కోవిడ్–19 సమయంలో చైనా సరఫరా గొలుసు లో ఏర్పడిన అంతరాయాలు దీనిని ఇప్పటికే రుజువు చేశాయి.

**జియో పొలిటికల్ రిస్క్ :** చైనాపై ఈ ఆధారపడటం వల్ల, అమెరికా వంటి దేశాలు వాణిజ్యపరమైన నిర్ణయాలు తీసుకునేటప్పుడు, అవి పరోక్షంగా మన ఉత్పత్తి వ్యయాన్ని, ఎగుమతి సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి.

**2. పరిశోధన మరియు అభివృద్ధి పై తక్కువ పెట్టుబడి :** భారతీయ ఔషధ కంపెనీలు చౌకైన జెనెరిక్ మందుల తయారీపై దృష్టి పెట్టాయి. ఈ వ్యాపార నమూనా తక్కువ రిస్క్తో కూడుకున్నది, దీని వల్ల ప్రపంచ స్థాయిలో మన మందులకు డిమాండ్ పెరిగింది. అయితే:

**కొత్త ఆవిష్కరణల కొరత :** అమెరికా వంటి దేశాలు ఎక్కువగా పేటెంట్ ఉన్న, వినూత్న ఔషధాలను దిగుమతి చేసుకుంటాయి. ఆర్ అండ్ డి పై తక్కువ ఖర్చు పెట్టడం వలన, భారతదేశం కొత్త, అధిక–విలువైన (హై వాల్యు)పేటెంట్ ఉత్పత్తులను తయారు చేయడంలో వెనుకబడి ఉంది.

వాల్యూమ్ నుండి విలువకు మారకపోవడం: మన ఫార్మా పరిశ్రమ పరిమాణం పరంగా పెద్దదైనా, విలువ పరంగా ఇంకా వెనుకబడే ఉంది. పేటెంట్ ఔషధాలపై సుంకాలు విధించినప్పుడు, అధిక విలువ కలిగిన ఈ మార్కెట్లో మనకు ప్రత్యామ్నాయం చూపించే శక్తి లేకుండా పోయింది.

**3. మార్కెట్ల వికేంద్రీకరణ లేమి :** అమెరికా భారతదేశ ఔషధ ఎగుమతులలో సుమారు 30–40% వాటాను కలిగి ఉంది. ఒకే మార్కెట్పై ఇంత భారీగా ఆధారపడటం వలన, అమెరికా వాణిజ్య విధానాలలో ఏ చిన్న మార్పు వచ్చినా, అది మొత్తం భారత ఔషధ రంగాన్ని తీవ్రంగా కుదిపేస్తుంది. సప్లై చెయిన్ ను ఇతర దేశాలకు విస్తరించకపోవడం ఈ సమస్యకు దారితీసింది. భారతదేశం తన బలహీనతలను సరిదిద్దుకొని, ప్రపంచ ఫార్మా రంగంలో తన స్థానాన్ని పటిష్టం చేసుకోవాలంటే ఈ విదేశీ విజయ నమూనాలను అనుసరించాలి.

భారతదేశం ఎదుర్కొంటున్న ఈ సవాళ్లను ఇతర దేశాలు ఎలా అధిగమించాయో, ముఖ్యంగా తమ ఔషధ రంగంలో వినూత్నత మరియు సప్లై చెయిన్ సెక్యూరిటీ ను ఎలా పెంపొందించుకున్నాయో పరిశీలించడం ముఖ్యం.

దక్షిణ కొరియా ఫార్మా రంగం కేవలం జెనెరిక్లపై ఆధారపడకుండా, భవిష్యత్తు రంగాలైన బయోసిమిలర్లు (బయో) మరియు బయోఫార్మాసూటికల్స్పై దృష్టి పెట్టింది. ప్రభుత్వ భారీ ప్రోత్సాహం: బయోటెక్నాలజీ మరియు బయోఫార్మా ఆర్ అండ్ డి కోసం ప్రభుత్వం భారీ నిధులు మరియు పన్ను రాయితీలు అందించింది. దీని ఫలితంగా, శామ్సంగ్ , సెల్ట్రియాన్ వంటి కంపెనీలు అతి తక్కువ కాలంలోనే బయోసిమిలర్ల మార్కెట్లో ప్రపంచ నాయకులుగా ఎదిగాయి.

**క్లస్టర్ అభివృద్ధి:** బయోటెక్నాలజీ క్లస్టర్లను (ఉదా: సామ్సంగ్ బయోలాజిక్స్ ప్లాంట్ ఉన్న ఇంచియాన్) అభివృద్ధి చేసి,ఆర్ అండ్ డి సంస్థలు, తయారీ యూనిట్లు ఒకే చోట పనిచేసేలా ప్రోత్సహించింది. భారతదేశం కూడా బయోటెక్నాలజీ రంగంలో ఇలాంటి దీర్ఘకాలిక వ్యూహాన్ని అనుసరించాలి.

ఇజ్రాయెల్ భారీ స్థాయిలో మందులను ఉత్పత్తి చేయకపోయినా, అధిక–విలువ కలిగిన ప్రత్యేక జెనెరిక్లు మరియు కొత్త ఔషధాల ఆవిష్కరణలలో ప్రపంచ వ్యాప్తంగా అగ్రగామిగా ఉంది.

**విద్య మరియు పరిశోధన అనుసంధానం:** ఇజ్రాయెల్ విశ్వవిద్యాలయాలు, స్టార్టప్లు మరియు ఫార్మా కంపెనీల మధ్య బలమైన అనుసంధానాన్ని సృష్టించింది. ఇది పేటెంట్ పొందిన ఔషధాల మార్కెట్లో ఇజ్రాయెల్కు గణనీయమైన వాటాను అందిస్తోంది.

**నిధులతో కూడిన ఆవిష్కరణలు:** ప్రభుత్వం ప్రారంభ దశలో ఉన్న ఫార్మా స్టార్టప్లకు మూలధనాన్ని అందించింది, దీని వలన అవి రిస్క్ తీసుకుని కొత్త, వినూత్న ఔషధాలను అభివృద్ధి చేయగలిగాయి. భారతీయ స్టార్టప్లకు కూడా ఇలాంటి బలమైన మద్దతు అవసరం. కోవిడ్–19 సంక్షోభం తర్వాత, జపాన్ మరియు యూరోపియన్ యూనియన్ దేశాలు చైనాపై ఏ పిఐ ల కోసం ఉన్న ఆధారపడటాన్ని తగ్గించుకోవడానికి తీవ్ర చర్యలు చేపట్టాయి.

**రీషోరింగ్ (ప్రోత్సాహకాలు:** కీలకమైన ఏపిఐ లను తిరిగి తమ దేశంలోనే తయారు చేయడానికి లేదా నమ్మకమైన దేశాల నుండి (ఉదా: ఇండియా) దిగుమతి చేసుకోవడానికి కంపెనీలకు ఆర్థిక ప్రోత్సాహకాలను అందించాయి. బహుళ సరఫరాదారు విధానం: ఒకే సరఫరాదారుపై కాకుండా, కనీసం రెండు లేదా మూడు వేర్వేరు దేశాల నుండి కీలకమైన ముడి పదార్థాలను సేకరించే విధానాన్ని తప్పనిసరి చేశాయి. ఈ భద్రతా వ్యూహం భారతదేశానికి అనుసరించదగినది.

**పరిష్కార మార్గాలు:** భారతీయ ఔషధ రంగం ఈ సుంకాల సంక్షోభం నుండి తప్పించుకోవాలంటే, తక్షణ మరియు దీర్ఘకాలిక వ్యూహాలను అమలు చేయాలి. 'ప్రపంచ ఔషధ భాండాగారం' అనే పేరును నిలబెట్టుకోవడానికి ఈ మార్పులు అత్యవసరం:

**1. ఏపిఐ లలో స్వావలంబన:**

**పిఎల్ఐ పథకం బలోపేతం:** కీలకమైన ఏపి ఐ లు మరియు కె ఎస్ ఎం ల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రారంభించిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాన్ని మరింత బలోపేతం చేయాలి. దేశీయ తయారీ వ్యయాన్ని తగ్గించడానికి పరిశ్రమకు ఆర్థిక సహాయం అందించాలి.

**బల్క్ డ్రగ్ పార్కుల ఏర్పాటు:** బల్క్ డ్రగ్ పార్కులను వేగంగా అభివృద్ధి చేయాలి. ఈ పార్కులు ఉమ్మడి మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా ఏపిఐ తయారీ ఖర్చులను తగ్గించి, చైనాతో పోటీ పడేందుకు వీలు కల్పిస్తాయి.

**2. ఆర్ అండ్ డి మరియు ఇన్నోవేషన్పై పెట్టుబడి:** వినూత్న ఔషధాలపై దృష్టి: జెనెరిక్ల తయారీ నుండి దృష్టిని మళ్లించి, కొత్త ఔషధాల ఆవిష్కరణ , బయోసిమిలర్లు మరియు క్లిష్టమైన జెనెరిక్ల (కాంప్లెక్స్ జెనరిక్స్ ) ఆర్ అండ్ డి పై పెట్టుబడి పెట్టాలి. ప్రైవేట్ కంపెనీలు ఆర్ అండ్ డి కోసం చేసే ఖర్చులకు ప్రభుత్వ రాయితీలు పెంచాలి.

**విద్యాసంస్థలతో భాగస్వామ్యం:** ఉన్నత విద్యా సంస్థలు, పరిశోధనా కేంద్రాలు, ఔషధ కంపెనీల మధ్య సహకారాన్ని పెంచడం ద్వారా కొత్త సాంకేతికతలను, ఉత్పత్తులను వేగంగా అభివృద్ధి చేయాలి.

**3. మార్కెట్ మరియు సరఫరా గొలుసు వికేంద్రీకరణ :** చైనా ప్లస్ వన్ వ్యూహం: ఏ పి ఐ ల కోసం చైనాపై ఆధారపడటాన్ని తగ్గించి, దక్షిణ కొరియా, సింగపూర్ లేదా యూరప్లోని కొన్ని దేశాల నుండి ముడి పదార్థాలను సేకరించడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలి.

**కొత్త ఎగుమతి మార్కెట్లు:** అమెరికాపైనే కాకుండా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆగ్నేయాసియా మరియు యూరోపియన్ మార్కెట్లలో తమ ఉనికిని పెంచుకోవాలి. ఈ మార్కెట్లలో చౌకైన భారతీయ జెనెరిక్లకు భారీ డిమాండ్ ఉంది. అమెరికా సుంకాల నిర్ణయం భారత ఫార్మా రంగానికి భయం కలిగించినా, ఇది ఒక పరివర్తనకు దారి తీసే అవకాశం. దక్షిణ కొరియా ఆవిష్కరణ నమూనా, ఇజ్రాయెల్ ఆరబ్ అండ్ డి ప్రత్యేకత, యూరప్ సరఫరా భద్రతా వ్యూహా లను అనుసరించి, భారతదేశం తన బలహీనతలను సరిదిద్దుకోవాలి. ఏపిఐలలో స్వావలంబన సాధించడం, ఆర్ అండ్ డి పై ధైర్యంగా పెట్టుబడి పెట్టడం ద్వారా, భారతదేశం భవిష్యత్తులో కేవలం జెనెరిక్ల తయారీదారుగా కాకుండా, ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో వ్యూహాత్మక స్వాతంత్ర్యం మరియు నిర్ణయాత్మక శక్తి కలిగిన దేశంగా నిలబడుతుంది. ఈ చర్యల ద్వారానే భారత ఫార్మా రంగం భవిష్యత్తులో ఇలాంటి భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొని, సుస్థిరమైన వృద్ధిని సాధించగలుగుతుంది.

అమెరికా విధించిన 100% సుంకాల నిర్ణయం భారత ఫార్మా రంగానికి కేవలం వాణిజ్యపరమైన సవాలు మాత్రమే కాదు, ఇది మన వ్యవస్థాగత లోపాలను సరిదిద్దుకోవడానికి లభించిన ఒక చారిత్రక హెచ్చరిక. ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో మన స్థానాన్ని నిలుపుకోవాలంటే, మనం ఇకపై పరిమాణ–ఆధారిత వ్యాపార నమూనాని వదిలి, విలువ–ఆధారిత మరియు ఆవిష్కరణ–ఆధారితపరిశ్రమగా మారాలి.

ఈ సమగ్ర సంస్కరణల ద్వారా, భారతదేశం భవిష్యత్తులో ఇలాంటి వాణిజ్య పరమైన బెదిరింపులను ఎదుర్కొనే శక్తిని సాధిస్తుంది. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో స్వావలంబన సాధించడం, ఆర్ అండ్ డి లో ధైర్యంగా పెట్టుబడి పెట్టడం ద్వారా, భారతదేశం కేవలం చౌక జెనెరిక్ల తయారీదారుగా కాకుండా, ప్రపంచ ఆరోగ్య సంరక్షణలో వ్యూహాత్మక స్వాతంత్ర్యం మరియు నిర్ణయాత్మక శక్తి కలిగిన దేశంగా నిలబడుతుంది. ఈ పరివర్తన దిశగా మనం వేసే ప్రతి అడుగు, మన ఫార్మా రంగానికి, జాతీయ ఆరోగ్య భద్రతకు సుస్థిరమైన భవిష్యత్తును అందిస్తుంది.

# ఎటుపోతున్నాం? ఏమైపోతున్నాం?

మల్లాది వేంకట గోపాలకృష్ణ
832 828 7821

సొంత తెలివిని ఆసాంతం మింగేస్తున్న ఆధునిక ప్రపంచంలోబాంబులు పేలుతున్నాయి. యుద్ధ భూముల్లో కాదు. మన గుండెల్లోనే. ప్రతి ఇంట్లోనూ. కానీ యుద్ధ భూమిలో పేలే బాంబు చాలా శబ్దం చేస్తుంది. ఫెటిల్లుమని పేలి తీవ్రమైన ప్రాణ నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని కలిగిస్తుంది. యుద్ధ భూమిలో పేలే బాంబులు చాలా స్పష్టంగా వినాశనాన్ని కళ్లకు కడతాయి. కానీ ఇప్పుడు ఆ బాంబులన్నింటికంటే చాలా శక్తిమంతమైన ఓ సరికొత్త బాంబు పుట్టుకొచ్చింది. ఆ మూలా ఈ మూలా అని లేకుండా మొత్తంగా అది ప్రపంచాన్నే ఆక్రమిం చేసింది. పుట్టడం పుట్టడమే అది ఇంటింటికీ బిరబిరా పాక్కుంటూ పోయింది. అది లేకపోతే అసలు మానవ జాతికి మనుగడే లేదు అన్నంతగా భూగోళమంతా అల్లుకుంటూ పోయింది. అవును. ఈ అక్షరాల వెంట పరిగెడు తున్న మీ కళ్లు పసిగట్టే ప్రయత్నం చేస్తున్నా ఊహకు అందని ఆ అత్యంత అధునాతమైన బాంబు పేరే స్మార్ట్ ఫోన్. ఓ శక్తిమంతమైన బాంబు కొందరు మనుషుల ప్రాణాలు తీయవచ్చు, కొంత మేరకు ఆస్తి నష్టం కలిగించవచ్చు, కొంత మేర భూభాగాన్ని నాశనం చెయ్యొచ్చు. అదే అణుబాంబైతే ఊళ్లకు ఊళ్లనే తుడిచిపెట్టేయవచ్చు. కానీ అంతటి శక్తిమంతమైన అణుబాంబుకు కూడా ఓ పరిమితంటూ ఉంది. స్మార్ట్ ఫోన్అనే విశ్వవినాశకర శక్తిగా పరిణమించిన బాంబుకు మాత్రం ఎల్లలు లేవు. భూగోళం చివరికంటా, ఆకాశపు టంచులవరకూ అది అనేక తరాలు తుడిచిపెట్టుకుపోయేంతటి అంతులేని వినాశనాన్ని సృష్టించగలదు. మౌనంగా పేలే ఈస్మార్ట్ ఫోన్ అనే బాంబు మనం దరి ఇళ్లలో, వీధుల్లో, పాఠశాలల్లో ఆఖరికి గుడుల్లో కూడా నిరంతరాయంగా, ఎడతెరిపిలేకుండా మోగుతూనే ఉంది, పేలుతూనే ఉంది. విలువలను కోల్పోవడం, సంస్కృతిని విస్మరించడం, డిజిటల్ వ్యసనం ఈ స్మార్ట్ ఫోన్ అనే బాంబుకు ఉన్న అవలక్షణాలు.

**అంతులేని హడావుడి :** ప్రపంచం మొత్తంమీద ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో, ఏ పట్టణంలో, పల్లెలో చూసినా హడావుడి. ఏం చేస్తున్నారో, ఎటు పోతున్నారో కూడా తెలియని అంతూపొంతూ లేని హడావుడి. బడికి వెళ్లే చిన్న పిల్లల చేతుల్లో పుస్తకాలు ఉంటాయో లేదో తెలీదు. కానీ ఓ స్మార్ట్ ఫోన్ మాత్రం ఉంటుంది. తల్లిపాలు తాగే స్థితినుండి కాస్త ఓముద్ద అన్నంతినే స్థితికి వచ్చినపసి పాపాయిలకు కూడా ఆ స్మార్ట్ ఫోన్ లేనిదే ముద్ద దిగదు. అందులో కనిపించే వికారాలు, వికృత చేష్టలు, అసంబద్ధమైన రీల్స్, ఆటపాటలు అన్నీ కలిపి మొ త్తంతా సంస్కృతిని నాశనం చేసేవే. బడిలో, గుడిలో, కాలేజీలో, పార్క్ లో, విహార యాత్రలో, ఇంటిలోపలి గదుల్లో ఎక్కడ ఎవరి చేతిలో చూసినా స్మార్ట్ ఫోన్లే. ఆఖరికి అన్నీ మర్చిపోయి తమ గుండెగదుల్లోనే అంతులేని అగాధాలను సృష్టించే గోడలు కట్టేసుకుంటూ, మొత్తం ప్రపంచాన్ని చిన్నగా చేసేసుకుంటూ, అన్ని దారులూ మూసేసుకుంటూ గమ్మత్తైన స్మార్ట్ ఫోన్ మత్తులో మునిగిపోతున్న వాళ్లలో యువతరానిదే అగ్రస్థానం. అర్థంపర్థం లేని రీల్స్,అసలు పసే లేని కామెడీ పేరుతో చెలామణీ అయ్యే అసభ్యమైన, అభ్యంతరకరమైన పదజాలం, భాష, ఊసులు నేడు రాజ్యమేలుతున్నాయి. వాటన్నింటినీ ఆఘమే ఘాలమీద ప్రపంచం మొత్తం చుట్టించే వైరల్ డిస్ట్రాక్షన్లు బలంగా పిల్లల మన సుల్లో పాతుకుపోతున్నాయి. వేలగంటలు వ్యర్థమైపోతున్నాయి. జీవితాలు నిరుపయోగంగా మారిపోతున్నాయి. స్మార్ట్ ఫోన్లో మునిగితేలేవాళ్లకు చుట్టూ ఉన్న ప్రపంచం ఏమైపోయినా ఫర్వాలేదు. ఆఖరికి తమంతట తామే నిలువెత్తు గోతులు తవ్వుకుని మట్టికొట్టుకుపోయినా ఫర్వాలేదు. విచిత్రమైన, వికృతమైన మనస్తత్వాలు ప్రబలుతున్నాయి. ఎవరో తమను గుర్తించాలన్న ఆరాటం. దాని కోసం ఎడతెగని పోరాటం. ఎందుకో తెలీదు. ఆ గుర్తింపు ఎక్కడ, ఎంతవరకూ అక్కరకొస్తుందోకూడా తెలీదు. కానీ అటువంటి ప్రయత్నాల్లో తమను తాము పూర్తి గా పాడుచేసుకునే స్థితికి మొత్తంగా యువత మారిపోతోంది. అధఃపాతాళానికి దిగజారిపోతోంది. చేతిలో ఉన్న ఫోన్ ఎవరైనా లాక్కున్నారా! అంతే సంగతులు. ఆత్మలు ఘోషిస్తాయి. అంతరంగాలు అల్లల్లాడతాయి. ఏడుపులు, కేకలు, పెడబొబ్బలు మొదలవుతాయి. పిల్లలకైనా సరే, పెద్దలకైనా సరే చేతిలో ఫోన్ లాక్కుంటే హూనాహిత్వం వచ్చేస్తుంది. పసిపిల్లలనుండి పండు ముదసళ్ల దాకా ఇదే వరస. ఏ వయసువారికైనా సరే ఇదే అంతులేని రసాభాస. వినోదంతో మొదలైన ఆ ఆకలి ఎవరో గుర్తించాలన్న తపనతో ముదిరి పాకాన పడి అంతులేని ఐడెంటిటీ క్రైసిస్గా పరిణమిస్తోంది. జనం బంధాలు అనుబంధాల గురించి మర్చిపోతున్నారు. మానవత్వపు విలువల్ని తుంగలో తొక్కేశారు. ఒకటే ఆశ. లైకులు, షర్లు, ఫాలోవర్లు, వైరల్ ఫీవర్లు. ఇవన్నీ కలగలిసి తెలియని మెదడు వాపుగా మారిపోతున్నాయి. జ్ఞాన తృష్ణ, పరీక్షలు, ఫలితాలు, సిసలైన విజయాలను అవి వెనక్కి తోసి పారేస్తు న్నాయి. జీవితాల్లో అంతులేని అగాధాలను మిగులుస్తున్నాయి. డిజిటల్ అద్దం పగిలిందా! గుండె ముక్కలైనట్టే! డిజిటల్ జీవనానికి క్షణకాలం దూరమయ్యారా! మొత్తం ప్రపంచమంతా తగలబడిపోయినట్టే!

**సంస్కృతిహననం :** ఇవ్వాళ్ల సంస్కృతి పతనంపోయి సంస్కృతి పతనం మొదలయ్యింది. పాఠ్యపుస్తకాల్లో ఉన్న మన సంస్కృతి ఇవ్వాళ్ల ఎవరికీ అక్కర్లదు. పాఠాల్లో పేజీలు తిప్పడమే ఆధునిక చదువుల మర్మం. వాటిలో ఉన్న అక్షరాలను పరీక్ష కాగితాలమీద కుమ్మరించే మార్కుల వేటే పరమావధి. సోషల్ మీడియా ప్రచారమే ప్రపంచాన్ని చుట్టేస్తున్న మహోదధి. బట్టలు ఎంత కురచగా ఉంటే అంత గొప్ప. ఎంత చింపుకుంటే అంత గొప్ప. కడుపును కకావికలం చేసే పానీయాలు తాగడమే గొప్ప. ఆరోగ్యాన్ని పాడుచేసే బ్రెడ్డుముక్కలు తినడమే గొప్ప. పట్టుమని పదిమంది పాతతరం నేతలు, సంఘ సంస్కర్తల పేర్లు చెప్పేవాళ్లే లేరు. పోస్టాఫీసుకెళ్లి ఉత్తరాన్ని పోస్టు చెయ్యడమో, బ్యాంకుకెళ్లి లావాదేవీలు చేసుకురావడమో, బజారుకెళ్లి కూరగాయలు, నిత్యావసరాలు కొనుక్కురావడమో కూడా తెలియని యువతేఎటుచూసినా కనపడుతోంది. చదువుకున్న చదువుకూ, జీవితానికీ పొంతనే లేదు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్టుగా మన సంస్కృతి, మన సంప్రదాయం, మన మార్గదర్శకులు, మన సేవాదురంధరులు, జాతిని నిలబెట్టిన మేటి నేతలు వంటి పేర్లుకూడా ఎవరికీ అక ర్లేదు. ఇతర దేశాల వికృత పోకడల్నీ, చేష్టల్నీ, మనస్తత్వాల్నీ ఇష్టపడేవాళ్లే ఎక్కడ చూసినా కనపడుతున్నారు.

**సంస్కార హననం :** నమస్కారం సంస్కారం అనుకునే సంస్కృతి పోయి హాయ్లు, హెయలే గొప్ప అనుకునే కుహనా సంస్కృతి పరిఢవిల్లుతోంది. దీనికి కారణం ఎవరు? పూర్తిగా మనమే! అవును ముమ్మాటికీ మనమే! స్మార్ట్ ఫోన్లని మనమే పిల్లల చేతుల్లో పెడుతున్నాం. మనకి సమయం లేదనే మిషతో మనం వాళ్ల జీవితాలను చేజేతులా నాశనం చేసే పనులకు ఒడిగడుతున్నాం. పిల్లలు ఆ ఫోన్లలో చూసి నేర్చుకునే వికృత చేష్టల్ని, పోకడల్నీ గొప్పగా భావించి, వాళ్లను ప్రోత్సహించి మరీ పతనం దిశగా రెచ్చగొడుతున్నాం. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా? అన్న సామెతను అక్షరాలా నిజం చేసి మరీ చూపిస్తున్నాం. భావోద్వేగాల బలహీనతలు, సామాజిక అసహనం, ఆధ్యాత్మిక వాసనలే లేని నిస్సారమైన జీవితం పెద్దల ప్రోద్బలంతోనే నేటి పిల్లలకు శాపంగా పరిణమిస్తోంది. స్వార్థమే జీవన పరమార్థం అనే రీతిలో ప్రవర్తిస్తున్న పెద్దవాళ్లు పిల్లల్లో అవే గుణాల్ని నూరిపోస్తున్నారు. సాటివాళ్లతో కలసిమెలసి ఉండాలన్న ఆలోచనలను పిల్లలకు దూరం చేస్తున్నారు. సత్యం, న్యాయం, ధర్మం, సేవ అనే బలమైన మూలాలైన వేర్లను పిల్లలనుంచి ఉద్దేశపూర్వకంగా వేరు చేస్తున్నారు.ఆజీవన పర్యంతం వాళ్లకు ఆస్తిగా పరిణమించే సంస్కృతిని, సంస్కారాన్నీ వాళ్లకు దూరం చేస్తున్నారు, తరాలకు తరాలనే కాలరాస్తున్నారు. పునాది బలంగా లేని ఏ తరమూ సరిగ్గా ఎదగలేదు, ఎదిగినా నిలబడలేదు. నేలలో వేర్లు బలంగా పాతుకోని చెట్టు పైకి పచ్చగా కనిపించొచ్చుగానీ ఒక్క తుపాను వస్తే అది మూలంతో సహా పెళ్లగించుకుపోతుంది. విదేశీ సంస్కృతిపట్ల వెర్రి తలలు వేస్తున్న వ్యామోహం అనే ఆ తుపాను ఇప్పటికే రానే వచ్చింది. మూలంతో సహా మన ముందు తరాలను పెళ్లగించి పారేస్తోంది.

**బాధ్యులెవరు?:** తప్పంతా పూర్తిగా తల్లిదండ్రులదే. పూర్తిగా బాధ్యత వహించాల్సిందికూడా వాళ్లే. పిల్లాడు అన్నం తినడానికి ఎప్పుడో తల్లులు చందమామను చూపించేవారు. పిల్లల్ని భయపెట్టి నిద్రపుచ్చడానికి లేని బూచిని ఉన్నట్టుగా భ్రమలు కల్పించేవాళ్లు. కానీ అనగననగ రాగమతిశయిల్లుచునుండు, తినగ తినగ వేము తియ్యనుండు అన్నట్టుగా కథలకు, కల్పనలకు మాత్రమే



ఎన్నో యుగాలు పరిమితమైన ఆ బూచి స్మార్ట్ ఫోన్ అనే పేరు పెట్టుకుని నిజంగా రానే వచ్చింది. రావడమే కాక మొత్తంగా అందర్నీ తనలో కలుపుకుని, తనతోపాటు తీసుకుని విశ్వమానవాళిని విధ్వంసం దిశగా నడిపిస్తోంది. ఈ రోజుల్లో తల్లిదండ్రులు పిల్లలకు సౌకర్యాలను కల్పించడంమీదే దృష్టి పెడుతున్నారు. క్రమశిక్షణ అనే పదం పూర్తిగా అటకెక్కింది. పాఠశాలలు సమాచారాన్ని పంచే వేదికలయ్యాయి. విలువలు జీవితాల్లోంచి మాయమయ్యాయి. ఆధునికత పేరుతో అనర్థాలను కొని తెచ్చుకుంటున్న ప్రపంచం హద్దుల్ని పూర్తిగా మర్చిపోయింది. మంచిచెడు, వరసావాయా లేని విపరీత పోకడలు, ధోరణులు, మనస్తత్వాలు అందరికీ ముద్దుముద్దుగా తోస్తున్నాయి. వ్యసనాల్ని లాభార్జన మార్గం గా మలచుకుంటున్న ప్రభుత్వాలు మత్తుపదార్థాల విక్రయాన్ని సైతం చూసీచూడనట్టుగా పోతున్నాయి. ఈ కారణాలన్నీ కలసి అహంకారం, అసహనం, విలువలు, వలువల్లేని, జీవికకు, మనుగడకు మూలమైన బలాలను పూర్తిగా విస్మరించి తమకు తెలిసిందే వేదం, తాము చెప్పిందే గొప్ప, చేసిందే చట్టం అనుకునే అంతులేని అగాధంలో కూరుకుపోయే తరాలను తయారు చేస్తున్నాయి. పిల్లలు ఇవ్వాళ్ల కంటిముందున్న ప్రపంచాన్ని చూస్తున్నారు. కానీ దాన్ని ఎలా ఎదుర్కోవాలో నేర్పించేవారే లేరు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నారు. కానీ వివేకంతో దాన్ని ఉపయోగించుకోవడం ఎలా అనేది మాత్రం ఎవరూ నేర్పడంలేదు. ఫలితంగా తరాలకు తరాలే కూర్చొన్న కొమ్మను నరుక్కునే స్థితికి చేరుకున్నాయి.

**ముట్టడిలో యువతరం :** పుట్టిన రోజునుండే చుట్టుముట్టే అవలక్షణాలు/ కంటి ముందు స్పష్టంగా కనిపించే దుర్వ్యసనాలు/ అరచేతిలో, అందుబాటు లో అవసరం లేని పరిజ్ఞానం / నట్టింట నాట్యం చేస్తున్న విచిత్రమైన, వికృత పోకడలు / బతకడానికి పనికిరాని జ్ఞానం / గుర్తింపుకోసం ఎడతెగని ఆరాటం / పనిమీద శ్రద్ధ కరవు / ఫలితాలకోసం పాకులాట / విలువలు, వలువలకు జీవితాలు దూరం / వర్చువల్ పండుగలు, వింత ఆచార వ్యవహారాలు / భావోద్వేగాలను తట్టుకోలేని బలహీనతలు / ప్రభావశీలత పేరుతో పసలేని పనులు / ప్రయోజనం లేని జీవన పయనం / ఆధ్యాత్మికతకు అల్లంత దూరం

**ఏం చేయాలి :** ఇప్పుడు మనకి కావాల్సింది ఎవరికి వాళ్లుగా తమ ఇంటిని కడుక్కోవడం. పిల్లల జీవితాలను కాపాడుకోవడం. దానికోసం ఏం చెయ్యాలి? విలువలు బోధించాలి /పరిమితులువిధించాలి/పుస్తకాలతో, సంస్కృతీ సంప్రదాయాలతో అనుబంధాన్ని పెంచాలి/ చరిత్రను బోధించాలి / ఇతిహాసాలను చిన్న కథలుగా చెప్పాలి / స్క్రీన్ టైమ్ను పూర్తిగా నియంత్రించాలి / సౌకర్యాలను పక్కన పెట్టి సంస్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి / కష్టం విలువను తెలియజెప్పాలి / స్వీయ నియంత్రణ సామర్థ్యాన్ని పెంచాలి

**మార్పు సాధ్యమేనా? :** ముమ్మాటికీ సాధ్యం. కానీ మార్పు ఎప్పుడూ ఉపదేశాలతో సాధ్యంకాదు. ఉదాహరణలతోనే సాధ్యం. తల్లిదండ్రులకు తాము విలువలతో జీవిస్తేనే వాటిని పిల్లలకు బోధించే హక్కు ఉంటుంది. పిల్లలు తమను అనుక్షణం గమనిస్తున్నారన్న స్పృహ పెద్దలకు ఉంటేనే పిల్లల జీవితాలు గాడిలో పడతాయి. విశ్వమానవాళి శ్రేయస్సుకు, మనుగడకు ఉపయోగపడతాయి.

## అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 రికార్డు బ్రేక్




అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 మొదటి రెండు రోజుల్లోనే 38 కోట్లకు పైగా కస్టమర్ విజిట్స్‌ను సాధించి, భారతదేశంలో అతి పెద్ద ప్రారంభం సాధించింది. ఈ ఉత్సవంలో 70% కస్టమర్లు టాప్ 9 మెట్రో ప్రాంతాలకు వెలుపల ఉన్న ప్రాంతాల నుంచి వచ్చారు. స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్, హెూమ్ డెకార్, అద్భుతమైన బ్రాండ్లతో కూడిన లక్షలాది ఉత్పత్తులను ప్రత్యేక డిస్కౌంట్లు, జీఎస్‌టీ లాభాలతో అందించారు. స్మాల్, మీడియం బిజినెస్ (ఎస్ఎంబి) కూడా పెద్దగా వృద్ధి పొందినట్లు తెలుస్తోందిబీ 16,000కు పైగా ఎస్ఎంబి వారి సేల్స్ మూడు రెట్లు పెంచుకున్నట్లు మరియు ద్వితీయ, తృతీయ పట్టణాల్లోనుండి అత్యధికంగా అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రైమ్ సభ్యులు మరింత వేగంగా డెలివరీలు పొందారు, 80 లక్షలకి పైగా ఉత్పత్తులు కేవలం రెండు రోజులలో అందుబాటులోకి వచ్చాయి. ఈ ఉత్సవం ద్వారా వినియోగదారులు ఎస్బిఐ డెబిట్ మరియు క్రెడిట్ కార్డుల ద్వారా ₹260 కోట్లకు పైగా ఆదా చేశారు. గృహ వినియోగ వస్తువులు, ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులు, ప్రీమియం ఎలక్ట్రానిక్స్ మరియు ఫ్యాషన్ ఉత్పత్తులు గట్టి అమ్మకాలు నమోదు చేశాయి. గిరాకీలు ఆన్‌లైన్ డిజిటల్ పేమెంట్స్‌కి ఎక్కువగా వాల్యూ ఇస్తూ, అమెజాన్ పే ఆధారంగా కొనుగోళ్లు పెరిగాయి. దీన్ని బట్టి, దేశంలోని చిన్న, మధ్యతరహా పట్టణాల్లోనూ ప్రీమియం వస్తువులపై విస్తృత వ్యాప్తి కనిపిస్తుంది. అమెజాన్ ఈ ఉత్సవం దీవాలి వరకు కొనసాగుతుందని ప్రకటించింది. "అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2025 యొక్క మొదటి 48 గంటలు నా వ్యాపారానికి పరివర్తన కలిగించేవిగా ఉన్నాయి. ఫెస్టివ్ డెకర్‌లో ప్రత్యేకత కలిగిన అజ్మీర్‌కు చెందిన విక్రేతగా, మేము మా లోజువారీ అమ్మకాల పరిమాణంలో 7 రెట్లు పెరుగుదలను చూశాము మరియు భారతదేశం అంతటా, మెట్రోల నుండి చిన్న పట్టణాల వరకు కస్టమర్ల నుండి ఆర్డర్‌లను అందుకున్నాము. పండుగ సమయంలో అమెజాన్ యొక్క దృశ్యమానత మాకు గతంలో కంటే ఎక్కువ మంది కస్టమర్‌లతో కనెక్ట్ అవ్వడానికి సహాయపడింది మరియు అమెజాన్ నుండి కార్యాచరణ మద్దతు ఆర్డర్‌లలో ఈ పెరుగుదలను సమర్థవంతంగా నెరవేర్చడానికి మాకు సహాయపడింది.

## ఫోక్స్‌వ్యాగన్ కార్లపై జీఎస్టీ తగ్గింపుతో భారీ లాభం

ఫోక్స్‌వ్యాగన్ ఇండియా సెప్టెంబర్ 22, 2025 నుంచి తమ అన్ని మోడళ్లపై తగ్గించిన జీఎస్టీ ధరల ప్రయోజనాలను వినియోగదారులకు అందించనున్నట్టు ప్రకటించింది. ఈ తగ్గింపు ముఖ్యంగా విర్టస్, టైగన్, టిగువాన్ ఆర్–లైన్ కార్లపై వర్తిస్తుంది. విర్టస్ కారుపై రూ.66,900 వరకు, టైగన్ పై రూ.68,400 వరకు, టిగువాన్ ఆర్–లైన్ పై రూ.3,26,900 వరకు ధర తగ్గింపులు ఉన్నాయి. అంతేకాక, ఈ మోడళ్లపై రూ.1.61 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు అదనపు ఆఫర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. మరిన్ని వివరాలకు వినియోగదారులు తమ సమీప ఫోక్స్‌వ్యాగన్ షోరూంకు వెళ్లాల్సి ఉంటుంది. ఫోక్స్‌వ్యాగన్ యూరప్‌లో ప్రముఖ కార్ల తయారీ సంస్థగా పేరుగాంచింది. ఇది ప్రపంచవ్యాప్తంగా 150 కంటే ఎక్కువ దేశాల్లో విస్తృతంగా విక్రయాలను చేస్తోంది. ఈ సంస్థ ఈ–మొబిలిటీ, స్మార్ట్ మొబిలిటీ, డిజిటల్ మార్పు లక్ష్యాలతో ముందుకెళ్తోంది. 2019లో మొదటి ఈవీ కారైన ఐడి.3ను యూరప్‌లో విడుదల చేసిన ఫోక్స్‌వ్యాగన్ ప్రస్తుతం ఇండియాలో టైగూన్, విర్టస్, టిగువాన్ ఆర్–లైన్, గోల్ఫ్ జిటిఐ మోడళ్లను అందిస్తోంది.

## హీరో మోటోకార్ప్‌కు పండుగ సీజన్‌లో రికార్డ్ డిమాండ్




భారతీయ ఆటో మార్కెట్‌లో నవరాత్రి పండుగ సీజన్ ప్రారంభం కావడంతో రెండు చక్రాల వాహనాల కొనుగోళ్లు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా 100సిసి, 125సిసి కమ్యూటర్ వాహనాల్లో జీఎస్టీ తగ్గింపు వల్ల కొత్త యజమానులకు ధర భారం తగ్గింది. హీరో మోటోకార్ప్ షోరూమ్‌లలో కస్టమర్ విచారణలు మరియు సందర్శనలు గత సంవత్సరం కంటే 50%కు మించి పెరిగాయి. మొదటి రోజే నవరాత్రి రోజున షోరూమ్‌లో వచ్చే కస్టమర్లు మరియు కొనుగోళ్లు రెండింతలు జరిగాయి. కొత్త ధరల అనుమానంతో వాయిదా వేసిన కొనుగోళ్లు ఇప్పుడు పెరుగుతున్నాయి. స్కూటర్లు, మోటారుసైకిళ్లలో 12 విభాగాల్లో కొత్త మోడల్స్ విడుదల చేసి, ఆన్‌లైన్ విచారణలు మూడు రెట్లు పెరిగాయి. 100% జీఎస్టీ లాభాలతో పాటు, "హీరో గుడ్‌లైఫ్ ఫెస్టివ్" క్యాంపెయిన్ ద్వారా ఖాతాదారులకు క్యాష్ బ్యాక్, బంగారం వంటి బహుమతులు ఇచ్చే అవకాశముంది. డెస్టిని 110, జూమ్ 160, గ్లామర్ ఎక్స్ 125, హెచ్ఎఫ్ డీలక్స్ ప్రో వంటి కొత్త వాహనాలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. అధిక డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని ఉత్పత్తి పెంచి, స్టాక్ ఎత్తివేత సమస్యలు లేకుండా సరఫరా కొనసాగిస్తున్నారు. పండుగ సీజన్‌తో పాటుగా హీరో మోటోకార్ప్‌కు వినూత్నమైన డిమాండ్ పెరిగింది.

### హైదరాబాద్‌లో మొదటి హెక్సు స్టోర్: హెటిక్క్ సరికొత్త జర్మన్ పరిష్కారాలు



హైదరాబాద్‌లో హెటిక్క్ ఇండియా తొలి హెటిక్క్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్ ప్రారంభమయ్యింది. ఈ స్టోర్ ద్వారా జర్మన్ ఫర్నిచర్ ఫిట్టింగ్స్, ఆర్కిటెక్చరల్ డోర్ హార్డ్వేర్, ఫర్నిచర్ లైటింగ్ మరియు బిల్ట్–ఇన్ కిచెన్ అప్లయెన్సెస్ వంటి ఆధునిక ఇంటీరియర్ పరిష్కారాలను వినియోగదారులు ప్రత్యక్షంగా అనుభవించవచ్చు. స్టోర్‌లో ఉచిత డిజైన్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి, ఇందులో ప్రొఫెషనల్ డిజైనర్లు ఫర్నిచర్ రూపకల్పనలో సహాయం చేస్తారు. హైదరాబాద్‌లో రివాంప్ చేసిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ కూడా వినియోగదారులు మరియు పరిశ్రమ నిపుణులకు హెటిక్క్ యొక్క జర్మన్ ఇంజనీర్డ్ పరిష్కారాలను సవివరంగా చూపుతుంది. హెటిక్క్ ఇండియా సేల్స్ డైరెక్టర్ రాహుల్ థక్కర్ మాట్లాడుతూ, హైదరాబాద్ వంటి పురాతనత మరియు ఆధునికత కలిసిన నగరంలో ప్రీమియం ఫర్నిచర్ పరిష్కారాలకు భారీ డిమాండ్ ఉన్నదని, హెక్సు స్టోర్ ప్రారంభం ద్వారా వినియోగదారులకు ప్రత్యక్ష అనుభవాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఈ స్టోర్, భారతదేశంలో 25 హెక్సు స్టోర్లు ప్రారంభించనున్న హెటిక్క్ వ్యూహంలో భాగంగా, వినియోగదారులకు స్మార్ట్, దీర్ఘకాలిక, ఆధునిక జీవనశైలికి సరిపోయే పరిష్కారాలను అందించే లక్ష్యంతో పని చేస్తుంది. హైదరాబాద్‌లో %నాచీ% ప్లాజా, 3వ అంతస్తు, కొంపల్లి, జీడిమెట్లలో ఈ కొత్త స్టోర్ సందర్శించవచ్చు.

## ఎస్ఎమ్ ఫ్రెష్ ఫుడ్ లిమిటెడ్ ఐపిఒ ప్రారంభం




డిఎస్ఎం ఫ్రెష్ ఫుడ్ లిమిటెడ్, జాప్రెష్ బ్రాండ్ పేరుతో ప్రాచీనమైన మాంసం, రెడీ టు కుక్/ఇట్ ఉత్పత్తుల ఆమోదించిన ఒమన్నానల్ రీటైలర్, 59,06,400 ఈక్విటీ షేర్ల ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఒ) ని ప్రకటించింది. షేర్ల ధర ₹96 నుండి ₹101 వరకు ఉండగా, కనీసంగా రెండు బిడ్ లాట్లు, ఒక్కో లాట్లో 1200 షేర్ల కొనుగోలు అవసరం. ఆంకర్ ఇన్వెస్టర్లు కోసం సెప్టెంబర్ 25, 2025న ఆఫర్ ప్రారంభమై, సాధారణ ప్రజలకు సెప్టెంబర్ 26 నుండి 30వ తేదీ వరకు ఉంటుంది. ఈ ఆఫర్ ద్వారా సమాహరించిన నిధులను కంపెనీ కార్యనిర్వాహక మూలధనం, మార్కెటింగ్, క్యాపిటల్ ఖర్చులు మరియు వ్యూహాత్మక అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించే ప్రణాళిక ఉంది. నార్నోలియా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ ఈ ఆఫర్‌కి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్ గా పని చేస్తుంది. డిఎస్ఎం ఫ్రెష్ ఫుడ్ షేర్లు ఎస్ఎంఈ ప్లాట్‌ఫారమ్ ద్వారా బిఎస్ఇ లో లిస్టింగ్ పొందనుంది. ఈ ఐపిఒ మాంసం రిటైల్ రంగంలో ఆధునికతతో కొత్త దారులు సృష్టించే అవకాశంగా ఉంటుంది.

### భారతీయ పారిశ్రామిక అభివృద్ధికి అంతర్జాతీయ ఫోటోనిక్స్ వేదిక




బెంగళూరులో జరిగిన లేజర్ వరల్డ్ ఆఫ్ ఫోటోనిక్స్ ఇండియా 2025 కార్యక్రమం భారతదేశ పారిశ్రామిక, తయారీ రంగాల్లో ఫోటోనిక్స్ మరియు లేజర్ సాంకేతికతల సమగ్రతను సవాలుగా కాకుండా అవకాశంగా మార్చుతూ, ఒక కీలక అంతర్జాతీయ వేదికగా నిలిచింది. 20కి పైగా దేశాల 150కి పైగా సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొని, 6,000 చదరపు మీటర్ల ప్రదేశంలో 10,844 పరిశ్రమ నిపుణులతో 500కి పైగా బిజినెస్ సమావేశాలు నిర్వహించి, గ్లోబల్ మరియు స్థానిక కంపెనీలకు వ్యాపార విస్తరణ, భాగస్వామ్యాల రూపకల్పనలో దోహదపడింది. మెస్సే ముంచెన్ ఇండియా అధ్యక్షుడు భూపిందర్ సింగ్ ఈ వేదిక ప్రధానంగా 'ఎలా' అనే అంశంపై దృష్టి సారిస్తూ, భారత మార్కెట్ సాంకేతిక సంయోజనంలో కీలకంగా మారినట్లు చెప్పారు. మెస్సే ముంచెన్ సీఈఓ డాక్టర్ రైనార్డ్ ఫైఫర్, భారతదేశం వృద్ధి చెందుతున్న ఆవిష్కరణ కేంద్రంగా, పెద్ద లోకల్ మార్కెట్‌గా ఉన్నందున దీర్ఘకాలిక భాగస్వామ్యాలపై చర్చలు జరుగుతున్నాయని వివరించారు. లిథువేనియా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి జూలియస్ ప్రానేవిచియస్, ఈ వేదిక అంతర్జాతీయ, స్థానిక నైపుణ్యాలను కలిపి సరఫరా గొలుసు బలపర్చేందుకు మరియు సాంకేతికత ద్రుత గమనంలో స్వీకరించేందుకు సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి విడిఎంఎ, ఇపిఐసి, ఎల్ఐఎ, ఎన్‌సిఎఎమ్, లిథువేనియా లేజర్ అసోసియేషన్ వంటి ప్రముఖ పరిశ్రమ సంఘాల మద్దతు లభించింది. ఎల్ అండ్ టి, సిఎమ్ఐటి, ఇపిక్, ఎన్‌సిఎఎమ్ వంటి ప్రముఖ సంస్థల ముఖ్యులు పాల్గొని, ఆటోమోటివ్, మొబిలిటీ రంగాల్లో సాంకేతికత ప్రయోగాలు, భద్రత, సామర్థ్యం పెంపు కోసం ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతోందని గుర్తించారు. ఫోటోనిక్స్ ఆధారిత సాంకేతికతలు వ్యాపార, తయారీ రంగాల్లో సమర్థత, ఖచ్చితత్వం, ఆవిష్కరణలను ప్రేరేపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ కార్యక్రమం భారతీయ పారిశ్రామిక రంగాన్ని ప్రపంచ స్థాయిలో మరింత బలోపేతం చేయడంలో ఒక మైలురాయి అవుతుంది. సాంకేతిక స్వీకరణ మరియు కార్యాచరణ ఏకీకరణ అనే జంట సవాళ్లను పరిష్కరించడానికి సమావేశ ఎజెండా వ్యూహాత్మకంగా రూపొందించబడింది.

## ప్రవాసీ రాజస్థానీ దివస్ లోగోను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి




సెప్టెంబర్ 26న హైదరాబాద్‌లో ప్రవాసీ రాజస్థానీ సమావేశం జరగనుంది" రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసీ రాజస్థానీలు కీలక పాత్ర పోషిస్తారు" %–% రాజస్థాన్ ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ భజన్ లాల్ శర్మ సామాజిక సేవలో రాణిస్తున్న ప్రవాసీ రాజస్థానీయులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరిస్తారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ భజన్ లాల్ శర్మ.. బుధవారం తన నివాసంలో ప్రవాసీ రాజస్థానీ దివస్ లోగోను ఆవిష్కరించారు. రైజింగ్ రాజస్థాన్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ 2024 సందర్భంగా, ప్రతి ఏడాది డిసెంబర్ 10న ప్రవాసీ రాజస్థానీ దివస్ జరపనున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ క్రమంలో, మొదటి 'ప్రవాసీ రాజస్థానీ దివస్' 2025 డిసెంబర్ 10న జైపూర్‌లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముందు, ప్రవాసీ రాజస్థానీ సమావేశం సెప్టెంబర్ 26న గౌరవనీయ ముఖ్యమంత్రి అధ్యక్షతన హైదరాబాద్‌లో నిర్వహిస్తారు.

హైదరాబాద్ సమావేశానికి సంబంధించిన సన్నాహాలను సమీక్షిస్తూ, కార్యక్రమాన్ని అద్భుతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం ప్రవాసీ రాజస్థానీలు, పెట్టుబడిదారులు మరియు ప్రభుత్వ ప్రతినిధులకు ఒక ఉమ్మడి వేదికగా ఉపయోగపడుతుందని, బాండ్లను బలోపేతం చేస్తుందని మరియు పారిశ్రామిక సహకారం మరియు పెట్టుబడులకు కొత్త మార్గాలను తెరుస్తుందని ఆయన భావిస్తున్నారు. ఎక్కువమంది ప్రవాసీ రాజస్థానీల భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి ఈ కార్యక్రమానికి విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన ప్రధానంగా చెప్పారు.

రాజస్థాన్ ప్రభుత్వం పెట్టుబడిదారులను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని, రాష్ట్ర పథకాలు, కార్యక్రమాలు, ఆవిష్కరణలు, పెట్టుబడి అవకాశాలు మరియు పారిశ్రామిక విధానాలపై వివరణాత్మక సమాచారాన్ని ప్రవాసీ రాజస్థానీలతో పంచుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు, తద్వారా వారు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడగలరని ఆయన భావిస్తున్నారు. గౌరవనీయ ముఖ్యమంత్రి నాయకత్వంలో, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి బృంద వ్యవస్థాపకులు మరియు దాతలతో వన్ టు వన్ సెషన్స్ ఉంటాయి. అంతేకాకుండా, సామాజిక సేవా రంగంలో గణనీయమైన కృషి చేసిన ప్రముఖ ప్రవాసీ రాజస్థానీలను ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరిస్తారు. ఈ సందర్భంగా, సంబంధిత శాఖల అధికారులు హైదరాబాద్‌లో జరిగే ప్రవాసీ రాజస్థానీ సమావేశానికి సన్నాహాలపై ఒక ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు.

## టర్కిష్ ఎయిర్లైన్స్ గెలుచుకున్న మూడు అత్యుత్తమ విమాన ఆర్థిక అవార్డులు




టర్కిష్ ఎయిర్లైన్స్ లండన్‌లో జరిగిన ఎయిర్‌లైన్ ఎకనామిక్స్ ఏవియేషన్ 100 యూరోపియన్ %ఆ% సస్టైనబిలిటీ అవార్డ్స్‌లో మూడు ప్రతిష్టాత్మక అవార్డులు పొందింది.

స్విస్ ఫ్రాంక్‌లో ఇస్లామిక్ ఫైనాన్స్ లీజ్ ద్వారా ఏయిర్బస్ ఏ350 విమానానికి "యూరోపియన్ ఓవరాల్ డీల్ ఆఫ్ ది ఇయర్" అవార్డు, జపనీస్ యెన్‌లోని బాల్తజార్–గ్యారెంటీడ్ జోల్కో ఫైనాన్సింగ్ కోసం "యూరోపియన్ సపోర్టెడ్ ఫైనాన్స్ డీల్ ఆఫ్ ది ఇయర్" అవార్డు, అలాగే 2024లో సొసైటీ జెనరల్ ఆధ్వర్యంలో సస్టైనబిలిటీ–లింక్డ్ జోల్కో ద్వారా ఏయిర్బస్ ఏ321నియో రెండు విమానాల ఆర్థిక వ్యవహారానికి "సస్టైనబిలిటీ అవియేషన్ ఓవరాల్ డీల్ ఆఫ్ ది ఇయర్" అవార్డును అందుకుంది. ఈ అవార్డులు టర్కిష్ ఎయిర్లైన్స్ ఆర్థిక బలాన్ని, వినూత్న ఆర్థిక నమూనాలను, మరియు సుదీర్ఘకాల సాంకేతిక, వ్యాపార వ్యూహాలను ప్రతిబింబిస్తున్నాయి.

టర్కిష్ ఎయిర్లైన్స్ ఆర్థిక బృందం అనుభవజ్ఞులైన సిబ్బందితో అత్యల్ప ఆర్థిక వ్యయాలతో విమానాలను నిధుల సమకూర్పు చేస్తుంది. 2009 నుండి ఇప్పటి వరకు ప్రపంచ ప్రసిద్ధ సంస్థల నుండి మొత్తం 30 అంతర్జాతీయ విమాన ఆర్థిక అవార్డులు ఈ సంస్థకి దక్కినవి.

చైనా వెలుపల చైనా యువాన్‌లో మొదటిసారి విమానాల ఆర్థికసమావేశం, మొదటి ఇటాస్కా రీయిన్యూరెన్స్ కవర్ ఫైనాన్స్ లీజ్ వంటి పలు ప్రత్యేక ఆవిష్కరణలు కూడా టర్కిష్ ఎయిర్లైన్స్ ద్వారా సాకారం చేసబడ్డాయి. ఈ అవార్డులు, ఆవిష్కరణలు, విజయాలు టర్కిష్ ఎయిర్లైన్స్ విశ్వవ్యాప్తమైన ఆర్థిక నైపుణ్యం మరియు వ్యూహాత్మక దృష్టిని స్పష్టంగా చూపిస్తున్నాయి.


## టర్కిష్ ఎయిర్లైన్స్ గెలుచుకున్న మూడు అత్యుత్తమ విమాన ఆర్థిక అవార్డులు

టర్కిష్ ఎయిర్లైన్స్ లండన్‌లో జరిగిన ఎయిర్‌లైన్ ఎకనామిక్స్ ఏవియేషన్ 100 యూరోపియన్ %ఆ% సస్టైనబిలిటీ అవార్డ్స్‌లో మూడు ప్రతిష్టాత్మక అవార్డులు పొందింది.

స్విస్ ఫ్రాంక్‌లో ఇస్లామిక్ ఫైనాన్స్ లీజ్ ద్వారా ఏయిర్బస్ ఏ350 విమానానికి "యూరోపియన్ ఓవరాల్ డీల్ ఆఫ్ ది ఇయర్" అవార్డు, జపనీస్ యెన్‌లోని బాల్తజార్–గ్యారెంటీడ్ జోల్కో ఫైనాన్సింగ్ కోసం "యూరోపియన్ సపోర్టెడ్ ఫైనాన్స్ డీల్ ఆఫ్ ది ఇయర్" అవార్డు, అలాగే 2024లో సొసైటీ జెనరల్ ఆధ్వర్యంలో సస్టైనబిలిటీ–లింక్డ్ జోల్కో ద్వారా ఏయిర్బస్ ఏ321నియో రెండు విమానాల ఆర్థిక వ్యవహారానికి "సస్టైనబిలిటీ అవియేషన్ ఓవరాల్ డీల్ ఆఫ్ ది ఇయర్" అవార్డును అందుకుంది. ఈ అవార్డులు టర్కిష్ ఎయిర్లైన్స్ ఆర్థిక బలాన్ని, వినూత్న ఆర్థిక నమూనాలను, మరియు సుదీర్ఘకాల సాంకేతిక, వ్యాపార వ్యూహాలను ప్రతిబింబిస్తున్నాయి.

టర్కిష్ ఎయిర్లైన్స్ ఆర్థిక బృందం అనుభవజ్ఞులైన సిబ్బందితో అత్యల్ప ఆర్థిక వ్యయాలతో విమానాలను నిధుల సమకూర్పు చేస్తుంది. 2009 నుండి ఇప్పటి వరకు ప్రపంచ ప్రసిద్ధ సంస్థల నుండి మొత్తం 30 అంతర్జాతీయ విమాన ఆర్థిక అవార్డులు ఈ సంస్థకి దక్కినవి.

చైనా వెలుపల చైనా యువాన్‌లో మొదటిసారి విమానాల ఆర్థికసమావేశం, మొదటి ఇటాస్కా రీయిన్యూరెన్స్ కవర్ ఫైనాన్స్ లీజ్ వంటి పలు ప్రత్యేక ఆవిష్కరణలు కూడా టర్కిష్ ఎయిర్లైన్స్ ద్వారా సాకారం చేసబడ్డాయి. ఈ అవార్డులు, ఆవిష్కరణలు, విజయాలు టర్కిష్ ఎయిర్లైన్స్ విశ్వవ్యాప్తమైన ఆర్థిక నైపుణ్యం మరియు వ్యూహాత్మక దృష్టిని స్పష్టంగా చూపిస్తున్నాయి.




## స్లీప్ నుండి సోఫాకు సెంట్యూరీ కొత్త ఆవిష్కరణ



సెంట్యూరీ మాడతలు, భారతదేశంలో నిద్ర సౌకర్యంలో గుర్తింపు పొందిన బ్రాండ్, ఇప్పుడు సోఫాల రంగంలో ప్రవేశించింది. పీవీ సింధు చేతుల మీదుగా హైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ లాంచ్ ద్వారా సెంట్యూరీ సోఫాలు ప్రదర్శించబడ్డాయి. ఈ సోఫాలు 'కంఫర్ట్ రీ–ఇంజనీర్డ్' అనే భావనతో రూపొందించబడి, మాడతల సైన్స్ ఆధారంగా మరింత దీర్ఘకాలికమైన, శరీరాన్ని అనుకూలంగా తీసుకునే సీటింగ్ అందిస్తున్నాయి. సర్టిఫైడ్ ఫోమ్స్ మరియు ప్రీమియం మెటీరియల్స్ ఉపయోగించి రూపొందించిన ఈ సోఫాలు మూడు సీటర్లు, రెండు సీటర్లు, సింగిల్ సీటర్లు మరియు లౌంజర్ మోడళ్లలో అందుబాటులో ఉంటాయి. సెంట్యూరీ సోఫాలు వినూత్నమైన డిజైన్‌తో, సౌకర్యంతో పాటు లాంఛనిక స్థాయి మద్దతును కలిగివుంటాయి. సెంట్యూరీ సోఫాల తయారీ భారతదేశంలో జరుగుతూ, 'మెడ్ ఇన్ ఇండియా' ధ్యేయాన్ని ప్రతిబింబిస్తున్నాయి. శ్రేష్టమైన కట్టడాలు, సర్టిఫైడ్ ఫోమ్స్, ఎర్గోనోమిక్స్ ఆధారంగా రూపొందించిన ఈ సోఫాలు కుటుంబ జీవితం మరియు ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడానికి రూపొందించబడ్డాయి. ఉత్పత్తి నాణ్యత మరియు సౌకర్యం పరంగా మిగతా సోఫాల కంటే భిన్నంగా నిలుస్తాయి. పీవీ సింధు ఈ బ్రాండ్ విలువలను ప్రతిబింబిస్తూ, సోఫాలు కూడా ముడి విశ్రాంతి వలె కుటుంబ జీవితంలో ముఖ్యమైన భాగమై ఉంటాయని పేర్కొన్నారు. సెంట్యూరీ సోఫాలు ఆధునిక జీవన శైలిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.

## గ్లోబల్ సెమికండక్టర్ రాజ్యాంగం కోసం టి-చిప్ సమ్మిట్




సెంట్యూరీ మాడతలు, భారతదేశంలో నిద్ర సౌకర్యంలో గుర్తింపు పొందిన బ్రాండ్, ఇప్పుడు సోఫాల రంగంలో ప్రవేశించింది. పీవీ సింధు చేతుల మీదుగా హైదరాబాద్‌లో జరిగిన గ్రాండ్ లాంచ్ ద్వారా సెంట్యూరీ సోఫాలు ప్రదర్శించబడ్డాయి. ఈ సోఫాలు 'కంఫర్ట్ రీ–ఇంజనీర్డ్' అనే భావనతో రూపొందించబడి, మాడతల సైన్స్ ఆధారంగా మరింత దీర్ఘకాలికమైన, శరీరాన్ని అనుకూలంగా తీసుకునే సీటింగ్ అందిస్తున్నాయి. సర్టిఫైడ్ ఫోమ్స్ మరియు ప్రీమియం మెటీరియల్స్ ఉపయోగించి రూపొందించిన ఈ సోఫాలు మూడు సీటర్లు, రెండు సీటర్లు, సింగిల్ సీటర్లు మరియు లౌంజర్ మోడళ్లలో అందుబాటులో ఉంటాయి. సెంట్యూరీ సోఫాలు వినూత్నమైన డిజైన్‌తో, సౌకర్యంతో పాటు లాంఛనిక స్థాయి మద్దతును కలిగివుంటాయి. సెంట్యూరీ సోఫాల తయారీ భారతదేశంలో జరుగుతూ, 'మెడ్ ఇన్ ఇండియా' ధ్యేయాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

శ్రేష్టమైన కట్టడాలు, సర్టిఫైడ్ ఫోమ్స్, ఎర్గోనోమిక్స్ ఆధారంగా రూపొందించిన ఈ సోఫాలు కుటుంబ జీవితం మరియు ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడానికి రూపొందించబడ్డాయి. ఉత్పత్తి నాణ్యత మరియు సౌకర్యం పరంగా మిగతా సోఫాల కంటే భిన్నంగా నిలుస్తాయి.

పీవీ సింధు ఈ బ్రాండ్ విలువలను ప్రతిబింబిస్తూ, సోఫాలు కూడా ముడి విశ్రాంతి వలె కుటుంబ జీవితంలో ముఖ్యమైన భాగమై ఉంటాయని పేర్కొన్నారు. సెంట్యూరీ సోఫాలు ఆధునిక జీవన శైలిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు.

## ఆలెన్ ఆన్‌లైన్ కొత్త సిఇఒ గా రాకేష్ రంజన్ నియామకం



ఆలెన్ క్యారియర్ ఇన్స్టిట్యూట్, భారతదేశంలో విద్యా రంగంలో ప్రముఖ సంస్థ, తన డిజిటల్ విభాగమైన "ఆలెన్ ఆన్‌లైన్"కి రాకేష్ రంజన్‌ను సీఈఓగా నియమించింది. 18 సంవత్సరాల సాంకేతిక, కన్స్యూమర్ ఇంటర్నెట్ అనుభవం కలిగిన రాకేష్, గతంలో జొమాటో సీఈఓగా కంపెనీని లాభదాయకత మరియు మార్కెట్ నాయకత్వానికి తీసుకు వెళ్లారు. అలానే, జొమాటో బి2బి విభాగమైన హైపర్ప్యూర్‌ను కూడా వేగంగా అభివృద్ధి చేశారు. ఆయన నేతృత్వంలో, ఆలెన్ ఆన్‌లైన్ విద్యా రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారంగా ఆధునిక, వ్యక్తిగతీకృతమైన, అత్యుత్తమ విద్యా అనుభవాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఆలెన్ సీఈఓ నితిన్ కుక్రేజా మాట్లాడుతూ, "భారతదేశంలో ఉన్న పెద్ద విద్యా లోటును సాంకేతికత సహాయంతో మాత్రమే పరిష్కరించవచ్చు. రాకేష్ రంజన్ వంటి నేతృత్వం ద్వారా, 37 సంవత్సరాల విద్యా అనుభవం మరియు ఏఐ ఆధారిత సాంకేతికతను కలిపి, దేశ వ్యాప్తంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యా ఫలితాలను అందిస్తాము" అని పేర్కొన్నారు. 2024, 2025లో వేలాది విద్యార్థులు ఐఐటీలు, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశాలు పొందడంలో ఆలెన్ ఆన్‌లైన్ కీలకపాత్ర పోషించింది. రాకేష్ మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి తన సామర్థ్యాన్ని బయటకు తెచ్చుకునేందుకు అవకాశాలను అందించడం మా ధ్యేయం" అని చెప్పారు.

## యూరోపియన్ యూనియన్‌లో ఫిలిప్ మోరిస్ ఆర్థిక ప్రభావం




యూరోపియన్ యూనియన్‌లో ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ సుమారు ఆ290 బిలియన్ల ఆర్థిక పాదముద్రను సృష్టించి, ఈ ప్రాంతంలో 1.5 మిలియన్లకు పైగా ఉద్యోగాలకు మద్దతు ఇచ్చింది. ఐదేళ్ల కాలంలో 27 దేశాల్లో పరిశోధన, అభివృద్ధి, మౌలిక సదుపాయాలకు యూరో43 బిలియన్ల పెట్టుబడులు పెట్టి, చిన్న, మధ్యతరహా సంస్థలకు యూరో19.6 బిలియన్ల మద్దతు అందించింది. అలాగే, యూరోపియన్ రైతులు మరియు వ్యవసాయ సంఘాలకు ఆ625 మిలియన్ల సహాయం అందించడం ద్వారా స్థానిక వ్యవసాయాన్ని ప్రోత్సహించింది. పరిశ్రమలో పెట్టుబడులు, శ్రామిక శక్తి శిక్షణ, ఎగుమతులు వంటి విభాగాల్లో పిఎంఐ కీలక పాత్ర పోషించింది. యూరప్ రీజియన్ పిఎంఐ అధ్యక్షుడు మాస్సిమో ఆండోలినా మాట్లాడుతూ, పొగాకు పరిశ్రమ నుండి పొగ రహిత ఉత్పత్తులకు మార్పు డీజిల్ నుంచి పర్యావరణ అనుకూల వాహనాల దిశగా మార్పుకు సమాంతరంగా ఉందని చెప్పారు. పిఎంఐ తన వ్యాపార మార్పులో 10 సంవత్సరాల ప్రయాణంలో 40 శాతం ఆదాయాన్ని పొగ రహిత ఉత్పత్తుల నుండి పొందుతున్నట్లు వివరించారు. పెట్టుబడులు, ఉద్యోగాలు, మేధో సంపత్తి అభివృద్ధి ద్వారా యూరోపియన్ యూనియన్ పోటీతత్వాన్ని పెంపొందించడంలో పిఎంఐ ముందుండి సేవలందిస్తోంది.

## టర్కిష్ ఎయిర్లైన్స్ ఫ్లీట్ విస్తరణలో బోయింగ్ ఒడర్



విజన్టర్కిష్ ఎయిర్లైన్స్ ప్రపంచంలోనే అత్యధిక దేశాలకు ప్రయాణించే వందనం కలిగిన ఎయిర్లైన్స్‌గా, తన వ్యూహాత్మక వృద్ధి ప్రణాళికల ప్రకారం, 2029 నుండి 2034 మధ్య కాలంలో 75 విస్తృత–శరీర బోయింగ్ 787–9 మరియు 787–10 విమానాలను తన ఫ్లీట్లో చేర్చేందుకు ఒప్పందం చేసుకుంది. ఇందులో 50 కఠిన ఆర్డర్లు, 25 ఆప్షనల్ ఆర్డర్లు ఉన్నాయి. ఇంజిన్ సరఫరాదారులైన రోల్స్–రాయిస్, జీ ఎరోస్పేస్‌తో చర్చలు కొనసాగుతున్నాయి. అలాగే, 737–8/10 మాక్స్ మోడళ్లకు సంబంధించిన 150 విమానాల కొరకు ఒప్పందాలు పూర్తి చేసుకున్న ఈ సంస్థ, సిఎఫ్ఎం ఇంటర్నేషనల్‌తో ఇంజిన్ చర్చలు విజయవంతంగా ముగిసిన తర్వాత ఆ ఆర్డర్లు పెట్టనుంది. ఈ ఒప్పందం టర్కీ మరియు అమెరికా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యానికి మరియు టర్కిష్ ఎయిర్లైన్స్ మరియు బోయింగ్ మధ్య దీర్ఘకాలిక సహకారానికి సంకేతం. "విజన్ 2033" కింద 2033 నాటికి 800 పైగా విమానాలతో ఫ్లీట్‌ను విస్తరించి, కొత్త తరహా విమానాల నిష్పత్తిని 90%కి పెంచాలని టర్కిష్ ఎయిర్లైన్స్ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కొత్త బోయింగ్ విమానాలు 25% ఇంధన సామర్థ్యం మెరుగుదలతో పనిచేసి ఆపరేషన్ ఖర్చులను తగ్గించి, ప్రయాణికులు మరియు సరుకుల సామర్థ్యాన్ని పెంచి అమెరికా, ఆఫ్రికా, దక్షిణ ఆసియా, మధ్యప్రాచ్యం వంటి ఉన్నత డిమాండ్ ప్రాంతాల్లో సేవలను బలోపేతం చేస్తాయి. 737 మాక్స్ విమానాలు చిన్న, మధ్యదూర రూట్లలో సామర్థ్యాన్ని పెంచుతాయి. ఈ ఫ్లీట్ విస్తరణతో ఇస్తాంబుల్ ప్రయాణికులు, సరుకు రవాణాకు కీలక కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. టర్కిష్ ఎయిర్లైన్స్ అధిక స్థాయి సేవలు, వినూత్నత మరియు సౌకర్యాలను పర్యాటకులకు అందిస్తూ, ప్రపంచవ్యాప్తంగా విమానయాన రంగంలో నాయకత్వాన్ని కొనసాగిస్తుంది.

## హెర్బలైఫ్ ఇండియా కొత్త లిఫ్టాఫ్ డ్రింక్ విడుదల




హెర్బలైఫ్ ఇండియా సరికొత్త, జీరో జతచేసిన చక్కెరలేని లిఫ్టాఫ్ ఎఫర్వెసెంట్ డ్రింక్‌ను విడుదల చేసింది. ఈ వాటర్‌మెలన్ ఫ్లేవర్ ఉన్న పానీయం కాఫీన్ ఆధారితంగా ఉంటుంది, ఇది శక్తివంతంగా మరియు హెచ్చరికతో ఉండేందుకు సహాయపడుతుంది. ఆధునిక, క్రియాశీల జీవనశైలిని కోరుకునే వినియోగదారులకు ఇది సౌకర్యవంతమైన ఎంపికగా రూపుదిద్దుకుంది. ప్రతి సర్వింగ్‌లో 80 మిల్లీగ్రాముల కాఫీన్, 300 మిల్లీగ్రాముల ఆల్పినియా గలాంగ ఎక్స్‌ట్రాక్ట్, విటమిన్లు (సి, బి1, బి2, బి3, బి5, బి6, బి 7, బి12) ఉంటాయి, ఇవి శక్తి సరఫరా, అలసట తగ్గించడం, సెల్ రక్షణ వంటి ప్రయోజనాలు ఇస్తాయి. స్వీట్‌నర్‌గా స్టీవియా ఆకుల నుండి తీసుకున్న స్టేవియోల్ గ్లైకోసైడ్ ఉపయోగించి, సహజ బీట్‌రూట్ కలర్‌తో తయారు చేసిన ఈ డ్రింక్‌లో ఎటువంటి కళాకృతిక రంగులు లేదా సంరక్షకాలు లేవు. హెర్బలైఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ ఖన్నా చెప్పినట్టు, లిఫ్టాఫ్ వినియోగదారులకు శక్తిని పెంపొందించుకునేందుకు, సక్రియ జీవనశైలిని కొనసాగించేందుకు శాస్త్రవేత్తల ఆధారిత పోషకాహార పరిష్కారంగా అందుబాటులో ఉంటుంది.

### హైదరాబాద్ అభయ్ చక్ర సదినేని, విశాఖపట్నం వరుణ్ సాయి లకు నియో స్కాలర్‌షిప్



తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకోసం ట్రావెల్ ఫిన్‌టెక్ సంస్థ నియో 'ఫ్లై విత్ నియో' కార్యక్రమం ద్వారా ఉచిత అంతర్జాతీయ విమాన టిక్కెట్లు అందిస్తూ మద్దతు అందిస్తోంది. హైదరాబాద్ నుండి అభయ్ ఎంబీఏ, మెంగ్ బయోఇంజనీరింగ్ కోర్సులకు యునివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్క్లీకి వెళతుండగా, విశాఖపట్నం వరుణ్ ఎంబిబిఎస్ కోసం కిర్గిజిస్తాన్ లోని ఓష్ స్టేట్ యూనివర్సిటీకి చేరతాడు. ఈ స్కాలర్‌షిప్ ద్వారా వారు ₹50,000 విలువైన విమాన టిక్కెట్లు ఉచితంగా పొందారు. మొత్తం ₹5 లక్షల విలువైన ఈ కార్యక్రమం 10 మంది భారతీయ విద్యార్థులకు యుకె, ఐర్లాండ్, జర్మనీ, దక్షిణాఫ్రికా, అమెరికా వంటి దేశాల్లో చదువుకోవడానికి మద్దతు ఇస్తోంది. నియో ఇప్పటి వరకు 5 లక్షల పైగా భారతీయ విద్యార్థులకు ఫైనాన్షియల్ సౌకర్యాలు అందిస్తూ, ప్రత్యేకంగా టియర్ 2, 3 నగరాల విద్యార్థుల నుంచి అభిరుచి పెరిగింది. ఈ సంస్థ కొత్తగా ప్రారంభించిన ప్రీమియం స్టూడెంట్ ప్లాన్ ద్వారా అంతర్జాతీయ ఇ–సిమ్, ఫ్రీ ఎటిఎం విత్‌డ్రా, విమాన బుకింగ్‌లపై జీరో సదుపాయం ఫీజులు వంటి లైఫ్‌స్టైల్ ప్రయోజనాలు అందిస్తోంది. నియో బ్రాండ్ మార్కెటింగ్ %ఆ% పిఆర్ వైస్ ప్రెసిడెంట్ స్మృతి అడ్వాణీ మాట్లాడుతూ, విద్యార్థుల అభిరుచులకు ఆర్థిక అడ్డంకులు ఉండకూడదని, ఫ్లై విత్ నియో స్కాలర్‌షిప్ ద్వారా వారి అంతర్జాతీయ ప్రయాణాన్ని సులభతరం చేస్తున్నామన్నారు.

## కడపలో జెఎస్‌డబ్ల్యు స్టీల్ నకిలీ ఉత్పత్తులపై పోలీసుల దాడి



జేఎస్డబ్ల్యూష్ స్టీల్ కోటెడ్ బృందం కడపలో నకిలీ జెఎస్‌డబ్ల్యు వెండి శట్టర్ ఉత్పత్తులను గుర్తించి స్థానిక పోలీసుల సహకారంతో కీలక దాడి నిర్వహించింది. ఎస్‌డిఎస్ – సన్స్ వద్ద నకిలీ ఉత్పత్తులపై విచారణ జరిపి 18 ఉత్పత్తులు మరియు వాటి ఎచింగ్ మోల్డ్ స్వాధీనం చేసుకుంది. సెప్టెంబర్ 12, 2025న కడప తాలూకు పోలీస్ స్టేషన్‌లో నకిలీ వ్యాపారంపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ చర్య జేఎస్డబ్ల్యూష్ స్టీల్ బ్రాండ్ ప్రతిష్టను కాపాడుకోవడంలో కంపెనీ పట్టుదలతో కూడిన జీరో–టాలరెన్స్ విధానాన్ని ప్రదర్శిస్తుంది. కంపెనీ వినియోగదారులు నేరం నుంచి దూరంగా ఉండేందుకు, నకిలీ ఉత్పత్తులను అరికట్టేందుకు, నాణ్యతా ప్రమాణాలను నిలబెట్టేందుకు పోలీసులు, సంబంధిత అధికారులతో సమన్వయం కొనసాగిస్తోంది. ఈ చర్య ద్వారా మార్కెట్‌లో నమ్మకమైన జేఎస్డబ్ల్యూష్ ఉత్పత్తుల వాణిజ్యాన్ని కాపాడడం లక్ష్యంగా పెట్టుకుంది.

## శామ్సంగ్ గెలాక్సీ ఎ56, ఎ36 కొత్త రంగులు, పండుగ ఆఫర్లు




సామ్‌సంగ్ తన ప్రముఖగెలాక్సీ ఎ56 5జి, గెలాక్సీ ఎ36 5జి ఫోన్లకు కొత్త మరియు ఆకర్షణీయమైన అద్భుతమైన గులాబీ, అద్భుతమైన సున్నం రంగులను పరిచయం చేసి, పండుగ సీజన్ సందర్భంగా వినియోగదారులకు ప్రత్యేక ఆఫర్లను అందిస్తోంది. ఈ ఫోన్లు 5జి సామర్థ్యాలతో పాటు, ఆధునిక 4ఎన్ఎమ్ ఎక్సినోస్ 1580 మరియు క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ ప్రాసెసర్లతో శక్తివంతమైన పనితీరును అందిస్తాయి. గెలాక్సీ ఎ56 5జి లో మెటల్ ఫ్రేమ్, కార్నింగ్ గోరిల్లా గ్లాస్ విక్టస్ం ప్రొటెక్షన్ వంటి నాణ్యతా ఫీచర్స్ ఉన్నాయి. రెండు ఫోన్లలో 50ఎంపీ ఓఐఎస్ మెయిన్ కెమెరా, అల్ట్రా వైడ్, మాక్రో, ఫ్రంట్ కెమెరాలు ఉన్నాయి, ఇవి వివిధ ప్రకాశ పరిస్థితులలో స్పష్టమైన ఫోటోలు, వీడియోలు తీసేందుకు సహాయపడతాయి. ఏఐ ఆధారిత జెమిని లైవ్, సర్కిల్ టు సెర్చ్, ఆబ్జెక్ట్ ఎరేజర్ వంటి సాంకేతిక ఫీచర్లు వినియోగదారులకు వినూత్న అనుభవం అందిస్తాయి. పండుగ ఆఫర్లలో, గెలాక్సీ ఎ56 5జి ప్రారంభ ధర రూ. 35,999 కాగా గెలాక్సీ ఎ36 5జి రూ. 25,999 నుండి అందుబాటులో ఉన్నాయి. నో కాస్ట్ ఈఎంఐ, బ్యాంక్ డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు మరియు గెలాక్సీ బడ్స్ కోర్ తగ్గింపు ధరలో లభిస్తాయి. శామ్సంగ్ గెలాక్సీ ఎ సిరీస్ పండుగ సీజన్ లో అధిక విలువ కలిగిన టెక్నాలజీని అందిస్తూ వినియోగదారులను ఆకట్టుకుంటోంది.

## ప్రతిభాభివృద్ధికి దోహదం బిసిజి హైదరాబాద్ కార్యాలయం ప్రారంభం



బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బిసిజి) భారతదేశంలో తన వ్యాపారాన్ని విస్తరిస్తూ, హైదరాబాద్‌లో ఐదవ కార్యాలయాన్ని ప్రారంభిస్తోంది. ముంబై, ఢిల్లీ, బెంగుళూరు, చెన్నై తర్వాత ఈ కార్యాలయం భారతీయ మార్కెట్లో సంస్థ యొక్క ఉత్సాహభరితమైన అభివృద్ధి దిశగా కీలక మైలురాయిగా నిలుస్తుంది. గత దశాబ్దంలో భారత్‌లో 20% సీఏజీఆర్ సాధించిన బిసిజి, తదుపరి దశలో మరింత పెరుగుదల ఆశిస్తోంది. హైదరాబాద్ కార్యాలయం స్థానిక పరిశ్రమలు, క్లయింట్లకు సమీపంగా సేవలు అందించేందుకు, అత్యున్నత ప్రతిభను ఆకర్షించేందుకు కేంద్రంగా మారనుంది. హైదరాబాద్ ఫార్మాస్యూటికల్స్, తయారీ, పరిశోధన మరియు అభివృద్ధి, టెక్నాలజీ రంగాల్లో కీలక కేంద్రంగా, దేశ ఆర్థిక వృద్ధికి ముఖ్య భూమిక పోషిస్తుంది. బిసిజి హైదరాబాద్లో స్థానిక ప్రతిభను నిమగ్నం చేస్తూ, విద్యాసంస్థల నుంచి ప్రతిభావంతులను నియమించి, స్థానిక, గ్లోబల్ క్లయింట్లకు సమగ్ర మద్దతును అందించే దిశగా పనిచేస్తుంది.

## మారుతి సుజుకి ఇన్విక్టో 5 స్టార్ భద్రతా రేటింగ్ సాధించింది




మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ యొక్క ప్రీమియం స్ట్రాంగ్ హైబ్రిడ్ యూటిలిటీ వాహనం ఇన్విక్టో, భారత న్యూ కార్ అసెస్‌మెంట్ ప్రోగ్రామ్ (భారత్ ఎన్‌సిఎపి)లో అత్యున్నతమైన 5–స్టార్ భద్రతా రేటింగ్‌ను సాధించింది. 360 డిగ్రీల కెమెరా, 6 ఎయిర్బ్యాగ్లు, ఇఎస్పి హిల్ హెూల్డ్ అసిస్టుతో సహా అధునాతన సక్రియ, పాసివ్ సురక్షిత ఫీచర్లతో కూడిన నెక్సా సేఫ్టీ షీల్డ్ ఈ వాహనంలో ప్రాముఖ్యతనిస్తాయి. ఇన్విక్టో శక్తివంతమైన నిర్మాణ స్థిరత్వంతో, కస్టమర్ భద్రతను అగ్ర ప్రాధాన్యతగా ఉంచి రూపొందించబడింది. మారుతి సుజుకి 15 మోడల్స్‌లో 6 ఎయిర్బ్యాగ్లు స్టాండర్డ్‌గా అందిస్తోంది. ఏబిఎస్, ఈబిడి, ఐసోఫిక్స్ చైల్డ్ సీట్ యాంకరేజ్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ వంటి ఫీచర్లు ప్రయాణికుల రక్షణను పెంచి, వినియోగదారులకు విశ్వసనీయ, సురక్షిత డ్రైవింగ్ అనుభవాన్ని కల్పిస్తాయి.



"ఎదుర్కొనే ప్రతిదాన్ని మార్చలేము, కానీ దానిని ఎదుర్కొనే వరకు ఏదీ మార్చబడదు." - జేమ్స్ బాల్డ్విన్



"వర్తమానం వారిది నేను నిజంగా పనిచేసిన భవిష్యత్తు నాది." - నికోలా టెస్లా



"పుస్తకాన్ని ప్లాన్ చేయడానికి ఉత్తమ సమయం మీరు వంటలు కడుగుతున్నప్పుడు.' - అగాథా క్రిస్టీ

# దేశ ప్రజలను కాంగ్రెస్ దోచుకుంది

- అందివచ్చిన ఏ అవకాశాన్ని వదిలిపెట్టలేదు
- కాంగ్రెస్, దాని మిత్రపక్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలి
- ఒడిశా పర్యటనలో కాంగ్రెస్ పై నిప్పులు చెరిగిన ప్రధాని మోడీ
- జర్సుగూడలో జరిగిన కార్యక్రమంలో రూ.60 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభం
- 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో ఒడిశా అభివృద్ధి శరవేగం
- దేశం ప్రతిదానిలోనూ స్వావలంబన సాధించాలనేది మా లక్ష్యం



భువనేశ్వర్‌: కాంగ్రెస్పై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ ప్రజలను దోచుకోవడానికి కాంగ్రెస్ ఏ అవకాశాన్ని కూడా వదిలిపెట్టలేదని ధ్వజమెత్తారు. ఆ పార్టీ తక్కువ ఆదాయం వర్గాలపై పన్నులు విధించిందని విమర్శించారు. ఒడిశా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ శనివారం జర్సుగూడలో జరిగిన కార్యక్రమంలో రూ.60 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించారు. అలాగే బీఎస్ఎన్ఎల్ 4జీ నెట్వర్క్ను కూడా ప్రారంభించారు. అనంతరం ప్రసంగిస్తూ కాంగ్రెస్పై ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. బెర్హంపూర్ నుండి సూరత్ వరకు ఆధునిక అమృత్ భారత్ రైలును ఆయన జెండా ఊపి ప్రారంభించారు, ప్రజలకు కలిగే గొప్ప ప్రయోజనాన్ని ఆయన నొక్కి చెప్పారు. గుజరాత్లోని సూరత్ నుండి వర్చువల్గా కనెక్ట్ అయిన కేంద్ర రైల్వేలు, సమాచార %ꣳ% ప్రసార, ఎలక్ట్రానిక్స్ %ꣳ% ఐటీ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ కూడా ఉన్నారని గుర్తించారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నింటికీ ఆయన ఒడిశా ప్రజలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

'ప్రజలను దోచుకోవడంలో కాంగ్రెస్ ఏ అవకాశం వదల్లేదు. సంవత్సరానికి రూ.2 లక్షల ఆదాయం ఉన్నవారిపైనా పన్ను విధించింది. బీజేపీ ప్రభుత్వం ఆ పరిమితిని రూ.12 లక్షలకు పెంచింది. కాంగ్రెస్, దాని మిత్రపక్షాల పట్ల జాగ్రత్తగా ఉండాలి. వారు ప్రజలను దోచుకుంటున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీలో సంస్కరణలు తీసుకురావడం వల్ల ప్రజలకు ఉపశమనం కలిగించింది. సిమెంట్ ధరలు తగ్గించాం. అయితే హిమాచల్ ప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పన్ను విధించింది. దేశవ్యాప్తంగా ధరలు తగ్గినా, కాంగ్రెస్ మాత్రం ప్రజలకు ఆ ఉపశమనం కల్పించడానికి ఇష్టపడటం లేదు' అని ప్రధాని మోదీ ఆరోపించారు.

**'డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో ఒడిశా అభివృద్ధి'**

ఈ పవిత్ర దినాలలో, మా సమలై మరియు మా రామచండి పవిత్ర భూమిని సందర్శించి, అక్కడ గుమిగూడిన ప్రజలను కలిసే అదృష్టం తనకు లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తల్లులు మరియు సోదరీమణులు హాజరుకావడాన్ని ఆయన గమనించారు, వారి ఆశీర్వాదాలే నిజమైన బలమని పేర్కొంటూ, ప్రజలకు తన వందనాలు అర్పించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం కింద ఒడిశా వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధాని మోదీ తెలిపారు. 'అనేక దశాబ్దాలుగా పేదరికాన్ని చూసిన ఒడిశా ఇప్పుడు అభివృద్ధిగా అడుగులు వేస్తోంది. పేదలు, దళితులు, గిరిజనలకు సాధఇకారత కల్పించడంపై కృషి చేస్తున్నాం. భారత్ ప్రతిదానిలోనూ స్వావలంబన సాధించాలనేది మా లక్ష్యం. చిప్ నుంచి షిప్ వరకు అన్ని రంగాలలో భారత్ స్వదేశీగా తయారు కావాలి అనేది మా సంకల్పం. ఇందులో భాగంగా, ఒడిశాలో రెండు సెమీకండక్టర్ యూనిట్లను ఆమోదించాం. అమృత్ భారత్ రైలు గుజరాత్లోని ఒడియా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుంది. కళలు, సంస్కృతిపై ఒడిశా ప్రజలు చూపించే ప్రేమ, ఆప్యాయత ప్రపంచ ప్రసిద్ధి చెందినది' అని ప్రధాని మోదీ వెల్లడించారు.




## నేడు సంఘ్ శతాబ్ది ఉత్సవ గీతాల ఆవిష్కరణ

**స్వరపరిచి ఆలపించిన శంకర్ మహదేవన్ .. ఆవిష్కరించనున్న ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్**



న్యూఢిల్లీ: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 28న ఆదివారం ప్రత్యేకంగా రూపొందించబడిన సంఘ్ గీతాల ఆవిష్కరణ జరగనుంది.. తరతరాలకు స్ఫూర్తినిచ్చిన ఈ ఐకానిక్ దేశభక్తి గీతాలలో కొన్నింటిని ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్ స్వరపరిచారు.. ఈ కార్యక్రమంలో వాటిని ప్రత్యక్షంగా ప్రదర్శించనున్నారు. ఈ సంకలనాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ అధికారికంగా విడుదల చేస్తారు. ఈ వేడుకకు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ముఖ్య అతిథులుగా హాజరవుతారు. 1925లో ప్రారంభమైనప్పటి నుంచి ఈ పాటలను ఆర్ఎస్ఎస్ శాఖలు.. శిబిరాల్లో ఆలపిస్తున్నారు. ఖర్హార్ సాంస్కృతిక మహోత్సవ్ సమితి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం సంగీతం, సంస్కృతి, దేశభక్తిని మిళితం చేసేలా ఉంటుందని.. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పేర్కొంది.కొత్తగా కూర్చబడిన సంఘ్ గీత్ సేకరణ సమకాలీన సంగీతంతోపాటు.. సాంప్రదాయ స్ఫూర్తిని మిళితం చేస్తుంది.. ఇది దీర్ఘకాల మద్దతుదారులకు, యువ ప్రేక్షకులకు ఆకర్షణీయంగా నిలవనున్నాయి.. శంకర్ మహదేవన్ ప్రదర్శన స్వయం సేవక్, భక్తి - దేశభక్తి సారాన్ని కాపాడుతూ ఆధునిక శక్తిని నింపుతుందని భావిస్తున్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఈ ఆవిష్కరణ జరగనుండటం విశేషం..దశాబ్దాలుగా, 'సంఘ్ గీత్' జాతీయ గర్వానికి మూలంగా మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక ప్రేరణగా కూడా నిలుస్తున్నాయని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నేతలు తెలిపారు. రేషింబాగ్లోని కవి వర్య సురేష్ భట్ ఆడిటోరియంలో సాయంత్రం 6 గంటలకు ఈ పాటల సంకలనాన్ని RSS సర్సంఘ్చాలక్ డాక్టర్ మోహన్ భగవత్ ప్రారంభిస్తారని ఆర్ఎస్ఎస్ తెలిపింది.

# 2,417 మంది భారతీయులని గెంటేసిన అమెరికా

- అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తీసుకుంటున్న ట్రంప్
- వివరాలు వెల్లడించిన విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ



అమెరికా అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది. ట్రంప్ అధ్యక్ష పదవి చేపట్టిన నుంచి అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తీసుకుంటోంది అమెరికా ప్రభుత్వం. 2025 ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 2,400 మందికి పైగా భారతీయులను అమెరికా స్వదేశానికి పంపించిందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అక్రమ వలసలను నిరోధించడంలో భారత్ కట్టుబడి ఉందని, అయితే చట్టపరంగా వలసలను ప్రోత్సహించాలని కోరుకుంటుందని ఎంఈఏ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు అమెరికా నుంచి 2,417 మంది భారతీయులని స్వదేశానికి తీసుకువచ్చామని ఆయన తెలిపారు. ఈ విషయంపై భారత్, అమెరికా మధ్య సన్నిహిత సహకారం ఉందని ఆయన వివరించారు. అమెరికాలో చట్టబద్ధమైన హోదా లేని భారతీయుల గురించి సమాచారం అందినప్పుడు, వారి పౌరసత్వాన్ని నిర్ధారించిన తర్వాత వారిని వెనక్కి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.కొంతమంది భారతీయులు ఏజెంట్ల మోసపూరిత హామీలతో లేదా అక్రమంగా అమెరికా లోకి ప్రవేశిస్తున్నారని, దీంతో వారుఅమెరికా వలస చట్టాలను ఉల్లంఘించాల్సి వస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఈ అక్రమ వలసలని నిరోధించడానికి భారత ప్రభుత్వం కూడా ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తోందని, ప్రజలకు చట్టబద్ధమైన వలస గురించి అవగాహన కల్పిస్తోందని జైస్వాల్ తెలిపారు.అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల సంఖ్య భారీగా ఉందని అంచనా. ఇటీవలి కాలంలో, ఈ అక్రమ వలసదారులపైఅమెరికా కఠినంగా వ్యవహరిస్తోంది. దీనిలో భాగంగా పెద్ద సంఖ్యలో భారతీయులను స్వదేశానికి పంపిస్తోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి భారత్, అమెరికా రెండూ పరస్పరం సహకరించుకుంటున్నాయి. అయినప్పటికీ, డాలర్ కలలు కనే యువత ఇప్పటికీ అక్రమ మార్గాలను ఎంచుకుని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వాలు మరింత విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## స్కూల్‌కు ప్రవేశ పరీక్ష

**సుప్రీంకోర్టును ఆశ్రయించిన విద్యార్థి**



న్యూఢిల్లీ: స్కూల్లో అడ్మిషన్ పొందడానికి ప్రవేశపరీక్ష నిర్వహిస్తుండడంపై ఓ 11 ఏళ్ల విద్యార్థి సుప్రీంకోర్టు ఆశ్రయించాడు. ఈ విధానాన్ని ప్రశ్నిస్తూ.. న్యాయస్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. ఢిల్లీలో సీఎం శ్రీ స్కూళ్ల లో అధికారులు 6,7,8 తరగతుల్లో ప్రవేశాలకు కూడా ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొంటూ.. ప్రభుత్వ సర్వోదయ బాల విద్యాలయంలో 6వ తరగతి చదువుతున్న జన్మేశ్ సాగర్ అనే విద్యార్థి సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశాడు. ఈ చర్యలు ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం (2009) నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయని పిటిషన్లో పేర్కొన్నాడు. 2025-26 విద్యా సంవత్సరానికి తాను సీఎం శ్రీ పాఠశాలలో ప్రవేశానికి దర ఖా స్తు చేసుకున్నట్లు జన్మేశ్ సాగర్ పిటిషన్లో తెలిపాడు. జూలై 23, 2025న జారీ చేసిన ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం.. సెప్టెంబర్ 13, 2025న ప్రవేశపరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నాడు. ఇటువంటి ప్రత్యేక కేటగిరీ ఉన్న పాఠశాలల్లో ప్రవేశ పరీక్షలు నిర్వ హించడం చట్టవిరుద్ధమని పిటిషన్లో తెలియజేశాడు. ఇందుకుగాను జులై 23 నాటి సర్క్యులర్ను రద్దు చేసి.. ప్రవేశపరీక్షల ద్వారా కాకుండా లాటరీ వ్యవస్థ ద్వారా విద్యా ర్థులకు అడ్మిషన్లు నిర్వహించేలా.. పాఠశాల యాజమాన్యాన్ని ఆదేశించాలని సర్వో న్నత న్యాయస్థానాన్ని కోరాడు

# 'డీఎంకేకు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లే'

- అధికార పార్టీపై విజయ్ విసుర్లు
- రానున్న ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్య పోటీ ఉంటుందని వ్యాఖ్య

చెన్నై: తమిళనాడులో అధికారమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేస్తున్న టీవీకే అధినేత విజయ్, అధికార డీఎంకేపై విరుచుకుపడ్డారు. వచ్చే ఏడాది జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే పార్టీకి ఓటు వేస్తే అది బీజేపీకి వేసినట్లే అవుతుందని తెలిపారు. డీఎంకే, బీజేపీతో రహస్య ఒప్పందాన్ని కుదుర్చుకుందని ఆరోపించారు. నియంత్రిత్వ బీజేపీ పాలనకు వ్యతిరేకంగా చేసే ఉద్యమంలో టీవీకే రాజీకి బోదని స్పష్టం చేశారు. నమక్కల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. టీవీకే సామాన్య ప్రజల గొంతుకని, అధికార డీఎంకే తమిళనాడును దోచుకుందని విమర్శించారు. 2026 ఎన్నికల్లో పోటీ టీవీకే, డీఎంకే మధ్య ఉంటుందని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షమైన అన్నాడీఎంకే కాషాయ పార్టీతో పొత్తు పెట్టుకోవడం అనైతికం, అవకాశవాదమని విజయ్ విమర్శించారు. దివంగత జయలలిత నెలకొల్పిన సిద్ధాంతాలను అన్నాడీఎంకే మరిచిపోయిందని ఆరోపించారు.

"బీజేపీ, డీఎంకే మధ్య రహస్య సంబంధం ఉంది. డీఎంకేకు ఓటు వేస్తే అది బీజేపీకి వేసినట్లే. 2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో డీఎంకే ఇచ్చిన హామీలను పూర్తి చేశారా? ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించారా? కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం తమిళనాడుకు ఏం చేసింది? తమిళనాడును నీట్ పరీక్ష నుంచి మినహాయింపును ఇచ్చిందా?. ఇక ఇప్పటికే చెత్త పాలన అందిస్తున్న డీఎంకేకు ఇంకోసారి అధికారం ఇద్దామా? లేదా మన టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామా? అనేది ప్రజలే నిర్ణయించుకోవాలి. నామీద పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేరుస్తాను. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా గెలిచి అనేక మంచి పనులు చేపడతాం." అని టీవీకే అధినేత విజయ్ అన్నారు.

**కిడ్నీ రాకెట్ నిందితులను శిక్షిస్తామని హామీ**

తమ పార్టీ అధికారంలోకి రాగానే కిడ్నీ రాకెట్ నిందితులను శిక్షిస్తామని హామీ ఇచ్చారు. "నమక్కల్లో ఉత్తమ్మళ్ళ గుడ్డకు సర్వైన గుడ్డలను ఉందాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు. కానీ ఇప్పుడు అధికారంలో ఉన్న డీఎంకే చేసిందా? కానీ ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఆస్పత్రిలో పేద ప్రజల కిడ్నీలను మాత్రం మాయం చేస్తారు. దీని వెనుక ఎవరున్నా టీవీకే అధికారంలోకి రాగానే కచ్చితంగా శిక్షిస్తాం. ప్రజలకు అవసరమైన కనీస అవసరాలను అందిస్తామని మేము చెప్పాం. కానీ రాజకీయ శాస్త్రవేత్తల మాత్రం కొత్తగా ఏం చేస్తారో చెప్పాలని అడుగుతున్నారు. ప్రతి ఒక్కరూ ఇంట్లోనే గాలిలో ఎగురుతారని చెప్పాలా? లేదా అమెరికా వరకు నేరుగా రోడ్డు వేస్తామని చెప్పాలా?" అని ప్రశ్నించారు.



**రాష్ట్రవ్యాప్తంగా ప్రచారానికి శ్రీకారం**

2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా టీవీకే పార్టీ అధినేత విజయ్ ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సెప్టెంబర్ 13న తిరుచ్చి, అరియలూర్ జిల్లాలో ప్రచారాన్ని ప్రారంభించిన ఆయన, సెప్టెంబర్ 20న నాగపట్టణం, తిరువారూర్ జిల్లాల్లో పర్యటించారు.

## లిసాను తక్షణమే తొలగించండి

**మైక్రో సాఫ్ట్ కు ట్రంప్ డిమాండ్**

**ఆమె తో జాతీయ భద్రతకు ముప్పుందని వ్యాఖ్యలు**



వాషింగ్టన్ : ప్రముఖ సంస్థ మైక్రోసాఫ్ట్ కీలక హోదాలో ఉన్న ఓ ఉద్యోగిని తొలగించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేస్తున్నారు. ఆమె జాతీయ భద్రతకు ముప్పు అని విమర్శించారు. ఈమేరకు తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ పోస్ట్ పెట్టారు. ఇంతకీ ఎవరా ఉద్యోగి..? మైక్రోసాఫ్ట్ లో గ్లోబల్ అఫైర్సు ప్రెసిడెంట్గా లీసా మోనాకో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బరాక్ ఒబామా హయాంలో జాతీయ భద్రతా సీనియర్ సలహాదారుగా విధులు నిర్వర్తించారు. జో బైడెన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో (2021-2025) డిప్యూటీ అటార్నీగా జనరల్గా పనిచేశారు. హార్వర్డ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ చికాగో లా స్కూల్లో ఉన్నతవిద్యను అభ్యసించిన ఆమె .. ఈ ఏడాది జులైలో మైక్రోసాఫ్ట్ లో చేరారు. "ఆమె నియామకం ఆశ్చర్యపరిచింది. ఆమె అత్యంత సున్నితమైన సమాచారం పొందగలిగే సీనియర్ హోదాలో ఉన్నారు. ఆమెను ఆ పదవిలో కొనసాగించరాదు" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం, టెక్ సంస్థ మధ్య ఆమె ఒప్పందాలు కుదుర్చుతున్నారు.. ఆమెవల్ల జాతీయ భద్రతకు ముప్పుగా ట్రంప్ పేర్కొన్నారు. ఆమె ఎన్నో చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడ్డారని, నేషనల్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ నుంచి ఎలాంటి సమాచారం పొందకుండా ఆమెపై ఇప్పటికే ఆంక్షలు విధించామని చెప్పారు. అందుకే వెంటనే మైక్రోసాఫ్ట్ పదవి నుంచి ఆమెను తొలగించాలన్నది తన అభిప్రాయమని రాసుకొచ్చారు. ఈ డిమాండ్పై మైక్రోసాఫ్ట్ ప్రతినిధులు.. స్పందించేందుకు నిరాకరించిందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.2021 జనవరి 6న అమెరికా క్యాపిటల్ భవనంపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. అప్పుడు డిప్యూటీ అటార్నీ జనరల్గా ఉన్న లిసా . బైడెన్ ప్రభుత్వం తరఫున చురుగ్గా పనిచేశారు. ఆమెకున్న సెక్యూరిటీ క్లియరెన్సును (సున్నితమైన సమాచారాన్ని పొందేందుకు అనుమతి ఉంటుంది) ఈ ఫిబ్రవరిలో ట్రంప్ ఉపసంహరించుకున్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటమే అందుకు కారణం అని అప్పట్లో ఆరోపించారు.

# పాకిస్థాన్‌తో వాంగ్ చుక్‌కు సంబంధాలు

- ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నాం: లద్దాఖ్ డీజీపీ

లద్దాఖ్ : లద్దాఖ్ ఉద్యమ నేత సోనమ్ వాంగ్చుక్ కు పాకిస్థాన్తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్నట్లు డీజీపీ ఎస్డీ సింగ్ జామ్వాల్ వెల్లడించారు. లేహ్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వాంగ్చుక్తో సంబంధాలు కలిగి ఉన్నట్లు అనుమానిస్తున్న ఓ పాకిస్థానీ గూఢచారి ని ఇటీవల అరెస్టు చేసినట్లు చెప్పారు. సోనమ్ నిరసనల వీడియోలను ఆ వ్యక్తి పాకిస్థాన్కు పంపేనట్లు తెలిపారు."లద్దాఖ్లో చెలరేగిన హింస వెనుక వాంగ్చుక్ కీలక వ్యక్తి. ఆయన రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకలో చోటుచేసుకున్న నిరసనలను ప్రస్తావించారు. ఆయన నేతృత్వంలో జరిగిన నిరసనల వీడియోలను పొరుగు దేశానికి రిపోర్ట్ చేస్తున్న ఓ పీఐవోను ఇటీవల అరెస్టు చేశాం. ఆదేవిధంగా వాంగ్చుక్ విదేశీ పర్యటనల్లో కొన్ని అనుమానాస్పదంగా ఉన్నాయి. పాకిస్థాన్లో 'ది డాన్' నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. బంగ్లాదేశ్ను సందర్శించారు. వాంగ్చుక్ స్వచ్ఛంద సంస్థకు విదేశీ నిధులపై ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది. కేంద్రం, లద్దాఖ్ ప్రతినిధుల మధ్య చర్చలను అడ్డుకునేందుకు ఆయన యత్నించారు. ఈ నెల 25న ఇరుపక్షాల మధ్య సమావేశం ఉందని తెలిసీ.. తన నిరాహార దీక్షను కొనసాగించారు. సమావేశానికి ఒక రోజు ముందు రెచ్చగొట్టే వీడియోలు, ప్రకటనలు చేశారు. శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీసేందుకు ఉద్దేశపూర్వకంగా యత్నించారు. ఇది హింసకు, మరణాలకు దారితీసింది" అని డీజీపీ జామ్వాల్ తెలిపారు. లద్దాఖ్ హింసలో విదేశీ కుట్ర జరిగిందంటూ లెఫ్టినెంట్ గవర్నర్ కవీందర్ గుప్తా చేసిన ఆరోపణలపై డీజీపీ స్పందించారు. ఇటీవలి ఘటనల అనంతరం ముగ్గురు నేపాల్ పౌరులు బుల్లెట్ గాయాలతో ఆసుపత్రిలో చేరారు, మరికొందరి ప్రమేయం కూడా వెలుగులోకి వచ్చిందన్నారు. మొత్తం 50 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారిలో దాదాపు 10-12 మందిని ప్రధాన నిందితులుగా అనుమానిస్తున్నట్లు చెప్పారు. లద్దాఖ్కు రాష్ట్ర ప్రతిపత్తి కల్పించాలని, ఆ ప్రాంతాన్ని ఆరో షెడ్యూల్ పరిధిలో చేర్చాలని కోరడంతో పాటు పలు డిమాండ్ల సాధన కోసం సాగుతున్న ఉద్యమం ఇటీవల హింసాత్మకంగా మారిన విషయం తెలిసిందే. నలుగురు మృతిచెందగా.. 90 మంది గాయపడ్డారు. ఈ క్రమంలోనే వాంగ్చుక్ను శుక్రవారం జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద అరెస్టు చేసి వేరే ప్రాంతానికి తరలించారు. ఆయన అరెస్టును కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ సహా ప్రతిపక్షాలన్నీ ఖండించాయి.



## హింసాత్మకంగా 'ఐ లవ్ మహమ్మద్' నిరసనలు

**పోలీసులపై దాడులు.. మతాధికారి అరెస్ట్**

లక్నో : ఉత్తరప్రదేశ్లోని బరేలీలో 'ఐ లవ్ మహమ్మద్' ప్రచారం హింసాత్మకంగా మారింది. ఈ ప్రచారంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ ప్రచారానికి కారణమైన స్థానిక మతాధికారి, ఇత్తెహాద్-ఎ-మిల్లత్ కౌన్సిల్ చీఫ్ తౌకీర్ రజా ఖాన్ ను శనివారం నాడు అరెస్ట్ చేశారు. శుక్రవారం స్థానికంగా ప్రార్థనల అనంతరం పెద్దఎత్తున కొత్వాలి ఏరియాలోని మసీదు వెలుపల జనం గుమిగూడటం కలకలం రేపింది. వారంతా 'ఐ లవ్ మహమ్మద్' పోస్టర్లు పట్టుకుని పోలీసులతో ఘర్షణకు దిగడంతో ఉద్రిక్తత దారి తీసింది. రజాఖాన్ ప్రతిపాదించిన ప్రదర్శనకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, ప్రదర్శన నిలిపివేయడంతో ఆ గుంపు రెచ్చిపోయింది. పోలీసులపై రాళ్లు రువ్వారు. దీంతో పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘటనలో పలువురు పోలీసులు గాయపడ్డారు. ఇందుకు బాధ్యులైన రజాతో సహా ఎనిమిది మందిని పోలీసులు కస్టడీలోకి తీసుకుని జైలుకు పంపారు. పది ఎఫ్ఐఆర్లు నమోదు చేశారు. వీటిలో ఎనిమిది ఎఫ్ఐఆర్లలో రజా నిందితుడిగా ఉన్నట్లు తెలుస్తోంది.

ఉత్తరప్రదేశ్లో 'ఐ లవ్ మహమ్మద్' బ్యానర్ వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైంది. బరేలీ, మౌ జిల్లాలో జరిగిన ఘర్షణల్లో పోలీసులు, ఆందోళనకారుల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనల నేపథ్యంలో పోలీసులు 30 మందిని పైగా వ్యక్తులను అరెస్టు చేశారు. కొన్ని వారాల కిందట కాన్పూర్లో ఈద్-ఎ-మిలాద్-ఉన్-నబీ ఊరేగింపు సందర్భంగా 'ఐ లవ్ ముహమ్మద్' అని రాసి ఉన్న బ్యానర్లను పోలీసులు తొలగించారు. దీంతో ఈ వివాదం మొదలైంది. దీనిపై స్థానిక మతాధికారులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నిరసన చేపట్టారు. ఈ నేపథ్యంలో, బరేలీకి చెందిన మత గురువు మౌలానా తౌకీర్ రజా ఖాన్ శుక్రవారం ప్రార్థనల అనంతరం నిరసనలకు పిలుపునివ్వడం ఉద్రిక్తతలకు దారి తీసింది.

ఐ లవ్ మహమ్మద్ హింసాత్మక ఘటనల అనంతరం రజాతో సహా 8 మందిని పోలీసులు జైలుకు పంపారు. రాళ్లు రువ్వడంతోపాటు విధ్వంసానికి పాల్పడిన మొత్తం 39 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు

# వామ్మో.. అమెరికాలో కొత్త రకం కరోనా..

## దీనికి స్ట్రాటస్ అని పేరు పెట్టిన సైంటిస్టులు

ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్-19 మహమ్మారి మళ్లీ కలవరపెడుతోంది. కొత్తగా ఉద్భవించిన ఎక్స్ ఎఫ్ జి వేరియంట్, దీనికి స్ట్రాటస్ అని పేరు పెట్టారు. ప్రస్తుతం ఆందోళన కలిగిస్తోంది. ఈ వేరియంట్ ఈ సంవత్సరం జనవరిలో తొలిసారిగా ఆగ్నేయాసియాలో గుర్తించబడింది. ఇప్పుడు ప్రపంచంలోని అనేక దేశాలకు వ్యాపించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ఇది జూన్ నాటికి 38 దేశాలకు వ్యాప్తి చెందింది. కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో.. భారతదేశంతో సహా ప్రపంచం అప్రమత్తంగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పెరుగుతున్న స్ట్రాటస్ వేరియంట్ గురించి కొన్ని విషయాలు ఈ ఆర్టికల్లో తెలుసుకుందాం.

**వేగంగా విస్తరిస్తున్న స్ట్రాటస్:** గతంలో వచ్చిన ఒమిక్రాన్ వేరియంట్ చాలా వేగంగా సంక్రమించింది.. గొంతు నొప్పిని తీవ్రంగా కలిగించింది. ఇప్పుడు స్ట్రాటస్ వేరియంట్ కూడా వేగంగా వ్యాపిస్తూ భిన్న రూపాల్లో లక్షణాలను చూపుతోంది. అమెరికాలోని న్యూయార్క్, న్యూజెర్సీ, మిచిగాన్ వంటి 9 రాష్ట్రాల్లో కోవిడ్-19 కేసులు అకస్మాత్తుగా పెరిగాయని యుఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ తెలిపింది. ఇది శ్వాస ఆడకపోవడం లేదా ఛాతీ బిగుతుగా అనిపించడం, గొంతు నొప్పి, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, కడుపు నొప్పి, వాంతులు లేదా విరేచనాలు, మానసిక అలసట, ఏకాగ్రత లోపం, రుచి లేదా వాసన కోల్పోవడం వంటి లక్షణాలు ఈ వేరియంట్లో కనిపిస్తున్నాయి. వైద్యుల సలహా మేరకు యాంటీ వైరల్ మందులు తీసుకోవాలి. ప్రారంభ లక్షణాలకు వేడి నీరు తాగడం.. ఆవిరి పట్టడం, పసుపు



పాలు తాగడం వంటి ఇంటి చిట్కాలు ఉపశమనాన్ని ఇస్తాయి. జ్వరం, నొప్పికి సాధారణ మందులు వాడవచ్చు. కానీ డాక్టర్ సలహా లేకుండా మందులు తీసుకోవద్దు. తగినంత విశ్రాంతి, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు. వైరస్ రూపాంతరం చెందుతూనే ఉంటుంది.. అందుకే మాస్కులు ధరించడం, చేతులు కడుక్కోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వంటి జాగ్రత్తలు పాటించడమే ఉత్తమ చికిత్స అని నిపుణులు సూచిస్తున్నారు.



"ప్రపంచాన్ని మెరుగుపరచడం ప్రారంభించడానికి ముందు ఎవరూ ఒక్క క్షణం కూడా వేచి ఉండనవసరం లేదు అనేది ఎంత అద్భుతం." - అన్నే ఫ్రాంక్



"విజయం అనేది మనశ్శాంతి, ఇది మీరు చేయగలిగినంత ఉత్తమంగా మారడానికి ప్రయత్నం చేశారని తెలుసుకోవడంలో ఆత్మ సంతృప్తి యొక్క ప్రత్యక్ష ఫలితం." - జాన్ వుడెన్



"చర్య ఎల్లప్పుడూ ఆనందాన్ని తీసుకురాకపోవచ్చు, కానీ చర్య లేకుండా ఆనందం లేదు." - బెంజమిన్ డిస్రాయెలి

# తీరం దాటిన వాయుగుండం

● మరో 24 గంటల పాటు భారీ వర్షాలు ● తీరం వెంబడి 40-60 కి.మీ. వేగంతో ఈదురుగాలులు

● ఉత్తరాంధ్ర, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో మోస్తరు వర్షాలు



విశాఖపట్నం : బంగాళాఖాతంలో వాయుగుండం తీరం దాటింది. దక్షిణ ఒడిశా-గోపాల్పూర్ సమీపంలో వాయుగుండం తీరాన్ని తాకింది. ఇది పశ్చిమ దిశగా ఛత్తీస్గఢ్ వైపు కదిలి బలహీనపడుతుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాలకు మరో 24 గంటలపాటు వర్షాలు పడుతాయని హెచ్చరించారు. శ్రీకాకుళం, పార్వతీపురం, మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్ టీఆర్ , పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖ, గంగవరం, కాకినాడ పోర్టుల్లో 3వ నంబరు హెచ్చరికలు జారీ చేశారు.గోదావరి వరద మళ్లీ పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ఈరోజు ఉదయం 10 గంటలకు 6,09,607 క్యూసెక్కుల వరద నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. కోనసీమలోని కనకాయలంక కాజ్ వే వరద ముంపు బారిన పడటంతో ఆ గ్రామస్థులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. కోనసీమలోని వశిష్ట వైనతేయ గౌతమి, వృద్ధ గౌతమి నదీపాయలు జోరుగా ప్రవహిస్తున్నాయి.గాజులదిన్నె జలాశయానికి పోటెత్తిన వరద నీరు: ఉమ్మడి కర్నూలు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు మండలాల్లో వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఆత్మకూరు మండలంలో సిద్ధాపురం అలుగు పొంగటంతో కర్నూలు-గుంటూరు మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. వాహనాలను నంద్యాల-గిద్దలూరు మీదుగా దారి మళ్లించారు. ఆదోని పట్టణాన్ని వర్షం ముంచెత్తింది. శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఎడతెరిపి లేని వర్షం కారణంగా రాంజలి చెరువు పొంగిపొర్లుతోంది.ఇటు వర్షపు నీరు అటు రాంజలి చెరువు నీటితో లోతట్టు కాలనీలు జలమయమయ్యాయి. ఇళ్ల చుట్టూ నీరు చేరడంతో జనం బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. ప్రధాన రోడ్లపై సైతం వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. 126.2 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసినట్లు రెవెన్యూ అధికారులు వెల్లడించారు. పురపాలక కమిషనర్ కృష్ణ వరద నీటిలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ఆవుదూడ వంక పొంగి ప్రవహిస్తోంది. ఆదోని శివారులోని రాంజల చెరువు పొంగటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.పొంగిపొర్లుతున్న రామదల చెరువు: ఆదోని పట్టణంలో అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పట్టణంలోని రామదల చెరువు ఉప్పొంగి ప్రవహిస్తోంది. వర్షపు నీరు చేరి చెరువుకు సమీపాన ఉన్న కాలనీలన్నీ జలమయమయ్యాయి. దీంతో ఇళ్లల్లోకి వర్షం నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎమ్మిగనూరులోని తిరుమల నగర్తో పాటు పంటపొలాలు నీటమునిగాయి. 30 గొర్రెలు మృత్యువాత పడ్డాయి.దేవనకొండ మండలం పొట్లపాడు గ్రామంలో హంద్రీ ఉగ్రరూపం దాల్చటంతో పంట పొలాలు నీట మునిగాయి. గోనెగండ్ల మండలంలో మల్లెలవాగు ఉప్పొంగింది. దీంతో గంజహళ్లి గ్రామంలోని కాలనీలు నీట మునిగాయి. గాజులదిన్నె ప్రాజెక్టుకు 15 వేల క్యూసెక్కుల వరద వస్తోంది. దీంతో రెండు గేట్లు ఎత్తి 13 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని గాంధీ నగర్ లోతట్టు ప్రాంతం జలమయం అయ్యింది. ఆదోనిలో శుక్రవారం రాత్రి నుంచి ఇవాళ ఉదయం భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. రామజల చెరువు పొంగి పొర్లుతుంది. లోతట్టు ప్రాంతాలలో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.700 ఎకరాల్లో పంట నష్టం: నంద్యాల జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. చాగలమర్రి మండలంలోని నేలంపాడులో దాదాపు 700 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఇక్కడ 300 ఎకరాల్లో మొక్కజొన్న, 100 ఎకరాల్లో బెండ, 100 ఎకరాల్లో జనపనార, 50 ఎకరాల్లో మినుము, 50 ఎకరాల్లో ఉల్లి, మరో 100 ఎకరాల్లో ఇతర పంటలు సాగుచేశారు. వర్ష ప్రభావం గత ఆరు రోజుల నుంచి తగ్గకపోవడంతో పొలాల్లో నీరు చేరి ఈ పంటలన్నీ దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల మొక్కజొన్న పంట నీటిలోనే కుళ్లిపోయే దశకు చేరుకుంది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.కొల్లేరు ఉగ్ర రూపం: రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వస్తున్న వరదతో కొల్లేరు ఉగ్ర రూపం దాల్చింది. 64 ప్రధాన డ్రెయిన్ ద్వారా ఒకేసారి పెద్దఎత్తున నీరు కొల్లేరు చేరడంతో కొల్లేరు నిండు కుండలా తయారైంది. ఇన్ఫ్లో ఎక్కువ ఉండటం అవుట్ ఫ్లో తక్కువగా ఉండటంతో గ్రామాల సరిహద్దుల వరకు నీరు వచ్చి చేరింది. పెదఎడ్లగాడి వంతెన వద్ద భారీ ఎత్తున గుర్రపు డెక్క తూడు వంతెనను అడ్డంగా పట్టేయడం వంతెన పటిష్ఠత దెబ్బతినడంతోపాటు నీటి ప్రవాహానికి అడ్డుగోడలా మారింది.ప్రకాశం బ్యారేజీ వరద ఉధృతి: ఎగువ ప్రాంతాల నుంచి ప్రకాశం బ్యారేజీ క్రమంగా వరద ఉధృతి పెరుగుతోంది. తెలంగాణ సహా చుట్టు పక్కల ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు కృష్ణా నదికి నీరు వచ్చి చేరుతోందని జలవనరుల శాఖ అధికారులు చెప్పారు. పులిచింతల నుంచి 3 లక్షల 38 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా ప్రకాశం బ్యారేజి నుంచి సముద్రంలోకి 3 లక్షల క్యూసెక్యుల నీరు విడుదల చేస్తున్నారు. ఇవాళ సాయంత్రానికి వరద మరింత పెరిగి అవకాశం ఉందన్న అధికారులు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని లంక గ్రామాలకు ఎటువంటి ముప్పు లేదన్నారు. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద పెరుగుతుండటంతో మరో 2 గేట్లు ఎత్తారు. ప్రస్తుతం 10 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు 3,87,220 క్యూసెక్కుల వరద చేరుతోంది. శ్రీశైలం నుంచి 3,41,262 క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 5వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30వేల 297 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 10 స్పిల్ వే గేట్లను 10 అడుగులు ఎత్తి 2,70,650 క్యూసెక్కులు నాగార్జునసాగర్ కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.80 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 203.42 టీఎంసీలుగా కొనసాగుతోంది.

## దసరాకు రైల్వే తాత్కాలిక స్టాప్‌లు

● ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే

● సికింద్రాబాద్, విశాఖ మధ్య తాత్కాలిక హాల్ట్‌లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దసరా పండుగ సందర్భంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో రద్దీని నియంత్రించేందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసింది. ప్రయాణికుల రద్దీ దృష్ట్యా.. ఈనెల 26 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు పదిరోజుల పాటు తాత్కాలిక రైళ్ల స్టాప్లను ప్రకటించింది. సికింద్రాబాద్ స్టేషన్ నుంచి వెళ్లే రైళ్లు... హైటెక్ సిటీ, లింగంపల్లి, చర్లపల్లి స్టేషన్లలో కూడా ఆగుతాయని దక్షిణ మధ్య రైల్వే వెల్లడించింది. ప్రయాణికులు సికింద్రాబాద్ స్టేషన్కు రాకుండానే.. ఆయా స్టేషన్ల నుంచే ప్రయాణించే వెసులుబాటు ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే విజ్ఞప్తి చేసింది.

**హైటెక్ సిటీ స్టేషన్‌లో** విశాఖపట్నం-లింగంపల్లి, హడప్సర్-కాజీపేటతో పాటు సహా ఆరు రైళ్లకు తాత్కాలిక స్టాప్లు ఉంటాయి.

**హైటెక్ సిటీ, చర్లపల్లి స్టేషన్లు:** నరసాపూర్-లింగంపల్లి, కాకినాడ టౌన్-లింగంపల్లి సహా మరో నాలుగు రైళ్లు రెండు స్టేషన్లలో ఆగుతాయి.

**చర్లపల్లి స్టేషన్‌లో** సికింద్రాబాద్-దానపూర్, దానపూర్-సికింద్రాబాద్ రైళ్లకు తాత్కాలిక స్టాప్లను ప్రకటించారు.

**లింగంపల్లి స్టేషన్‌లో** సికింద్రాబాద్-రాజ్కోట్, హైదరాబాద్-సి ఎస్ టి ముంబైతో సహా ఎనిమిది రైళ్లకు తాత్కాలిక స్టాప్లు ఏర్పాటు చేశారు.

## హస్తకళలు కాపాడుకోవాలి

● అమెజాన్ వంటి సంస్థలతో హస్తకళల సంస్థలు కలిసి పనిచేయాలి ● హస్తకళల్లో సాంకేతిక నైపుణ్యం పెంచాలి

● వర్క్ షాప్‌ను ప్రారంభించిన సి.ఆర్. మీడియా అకాడెమి చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశ సంస్కృతి లో భాగమైన 'హస్త కళలు' కనుమరుగవ్వకుండా కాపాడుకోవాలని సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ ఆలపాటి సురేష్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక "బెరంపార్కు" లో శనివారం జరిగిన హస్త కళాకారుల ఒకరోజు వర్క్ షాప్ ను జ్యోతి వెలిగించి ఆయన ప్రారంభించారు. "అపిటికో", రాష్ట్ర హస్త కళాకారుల సంస్థ లు సంయుక్తంగా నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో మాట్లాడారు. భిన్న మతాలు, జాతులు, తెగలు, సంస్కృతుల మధ్య దేశంలో కొనసాగుతోన్న 'ఏకత్వాన్ని'. హస్తకళారూపాలు, నాట్య, సంగీత, సాహిత్యాలు దోహదపడతాయని ఆయన అన్నారు. ముందు తరాలనుంచి మీకందిన హస్త కళల వారసత్వాన్ని తరువాతి తరాలు అందిపుచ్చుకునేలా నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని హస్త కళాకారులకు ఆయన సూచించారు. పిల్లల భవిత ఉజ్వలంగా ఉండాలని కోరుకోవడం సహజమే అయినప్పటికి, మన కళల వారసత్వాన్నివారు అందిపుచ్చుకుని, ఆర్థికంగా స్థిరపడేలా వృత్తి నైపుణ్యాలను, వ్యాపార ధోరణులను నేర్చుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత అధునాతన వాణిజ్య పోకడలతో తమ ఉత్పత్తులను వినియోగదారులు కొనుగోలు చేసే లా అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలని కోరారు. మన హస్త కళాకృతులు "అమెజాన్" వంటి సంస్థల సహకారంతో దేశ, విదేశాల్లో ప్రఖ్యాతమవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అందుకు తగిన శిక్షణ, మార్గదర్శకత్వం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించడంలో భాగంగా ఇటువంటి వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నాయన్నారు. ఈ శిక్షణ ను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా లాభపడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ప్రో. ఎం. ఆదినారాయణ నైపుణ్యాభివృద్ధి, మార్కెటింగ్ సదుపాయాలపై హస్త కళాకారులకు పలు సూచనలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ హస్త కళల అభివృద్ధి సంస్థ సీనియర్ కన్సల్టెంట్ శ్రీ పి. సుధీర్ కుమార్, సి.ఆర్. మీడియా అకాడెమి మేనేజర్ శ్రీ ఎం. భాస్కర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో చదివే ప్రతి ఎంపీసీ విద్యార్థి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్...

● ప్రతి బైపీసీ విద్యార్థి ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్ కావాలి ● పేద పిల్లలు మట్టిలో మాణిక్యాలు, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారు ● పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం ● మీరంతా ఆ లక్ష్య సాధనకు అనుగుణంగా కృషి చేయాలి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ● విజయవాడలో అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో ఐఐటీ నీట్ ఎక్సలెన్సీ సెంటర్ల సిబ్బందికి శిక్షణ తరగతులు ● శిక్షణ తరగతులను ప్రారంభించిన మంత్రి డా.స్వామి




అమరావతి/ విజయవాడ : గురుకులాల్లో చదివే ప్రతి ఎంపీసీ విద్యార్థి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్... ప్రతి బైపీసీ విద్యార్థి ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్ అయ్యేలా వారిని తీర్చిదిద్దాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు విజయవాడ లెనిన్ సెంటర్ లోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల ఐఐటీ నీట్ , ఎక్సలెన్సీ సెంటర్ల సిబ్బందికి శిక్షణ తరగతులు శనివారం నాడు మంత్రి డా.స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......గురుకులాల విద్యార్థులకు ఉచిత ఐఐటీ, నీట్ కోచింగ్ కు నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థల సహకారం మరువలేనిదన్నారు.గురుకులాల్లో చదివే ప్రతి ఎంపీసీ విద్యార్థి ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్... ప్రతి బైపీసీ విద్యార్థి ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్ అయ్యేలా వారిని తీర్చిదిద్దాలన్నారు. పేద పిల్లలు మట్టిలో మాణిక్యాలని వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. పేద విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఆ లక్ష్యసాధన కోసమే ఆయన తన పాలనా కాలంలో అనేక ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారని తెలిపారు. సిబ్బంది నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉండి అర్థమయ్యేలా తరగతులు బోధించాలన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం పరిష్కరిస్తుందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ వైభోగం



తిరుమతి: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన సెప్టెంబర్ 27 శనివారం ఉదయం మలయప్ప స్వామివారు ఉభయదేవేరులతో కలిసి రాజమన్నార్ అలంకారంలో కల్పవృక్ష వాహనంపై భక్తులను కటాక్షించారు.తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన సెప్టెంబర్ 27 వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి శ్రీవారిని దర్శించుకున్నారు.క్షీరసాగరమథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈ చెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు.ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. కానీ కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది.కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించిన స్వామివారిని దర్శించుకుంటే ఆహారానికి లోటుండదని భక్తుల విశ్వాసం వాహనసేవలో తిరుమల పెద్దజీయర్స్వామి, చిన్నజీయర్స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ అనిల్కుమార్ సింఘాల్, రాజ్యసభ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పలువురు బోర్డు సభ్యులు సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ హెల్త్ పాలసీ తెస్తున్నాం

● 1.63 కోట్ల మంది పేదలకు లబ్ది పొందే అవకాశం ● రూ.25 లక్షల వరకు ఉచితంగా చికిత్సలు అందించేలా పాలసీ..!






విజయవాడ బ్యూరో ప్రతినిధి : 2014-19 మధ్య కాలంలో అన్న క్యాంటీన్లు పెట్టాం.. తమిళనాడులో అమ్మ క్యాంటీన్లు పెడితే.. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం దాన్ని మరింత అభివృద్ధి చేసింది.. కానీ ఏపీలో దౌర్భాగ్యం.. అన్న క్యాంటీన్లను రద్దు చేశారని ఏపీ సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. తాజాగా అసెంబ్లీలో ఆయన ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించామని తెలిపారు. ఇప్పుడు 204 అన్న క్యాంటీన్లు ఉన్నాయి.. త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో కూడా 70 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇప్పటి వరకు అన్న క్యాంటీన్ల ద్వారా 5.72 కోట్ల భోజనాలు పెట్టాం.. రూ.104 కోట్ల మేర సబ్సిడీని అందించామని గుర్తు చేశారు.. ప్రతి దేవాలయంలో అన్నదానం కార్యక్రమం చేపడతామన్నారు. రేషన్ షాపుల్లో బియ్యం, పంచదార పంపిణీ చేపడుతున్నాం దీని కోసం రూ. 14,070 కోట్లు ఖర్చు పెడుతున్నామని గుర్తు చేశారు. రేషన్ మాఫియాను అరికడుతున్నాం.. రేషన్ డిపోలను పునః ప్రారంభించామన్నారు.యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ప్రజలందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ తెచ్చామని సీఎం చంద్ర బాబు తెలిపారు. ఈ తరహా పాలసీ మరే ఇతర రాష్ట్రంలోనూ లేదని చెప్పారు. 1.63 కోట్ల మంది పేదలకు రూ. రూ. 25 లక్షల వరకు ఉచితంగా చికిత్సలు అందించేలా పాలసీ రూపొందించామన్నారు. మత్స్యకారుల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏడాదికి వేట విరామ సమయంలో రూ.20 వేలు అందిస్తున్నామన్నారు. మత్స్యకారులకు ఇబ్బందిగా మారిన జీవో నెంబర్ 217 రద్దు చేశామని చెప్పారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తున్నామన్నారు. బీసీలకు సబ్సిడీ మీద, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లు అందిస్తామని తెలిపారు.

# తిరుమల పాలిటిక్స్‌లో మూడు ముక్కలాట

● ఎవరి దారి వారిదేనంటున్న కూటమి పార్టీల్లోని నేతలు ● మూడు పార్టీ ల్లోనూ గ్రూపులే గ్రూపులు

● ఎవరూ ఏ పార్టీలోనూ తక్కువ కాదన్నట్టు లుకలుకలు ● పీక్స్‌కు చేరుకున్న అన్ని పార్టీల నేతల తీరు

● ఆయా పార్టీల హై కమాండ్‌లకు తలనొప్పిగా మారిన తీరు




తిరుపతి.. ఆధ్యాత్మిక రాజధానే కాదు పొలిటికల్ సెంటర్ కూడా. ఎన్నికలప్పుడే కాదు పొలిటికల్ గా ఎప్పుడు యాక్టివ్ గా ఉండే నేతల మధ్య ఇప్పుడు ఆధిపత్యపోరు పిక్స్ కు చేరుకుంది. అధికారంలో ఉన్న కూటమి పార్టీల మధ్యనే కాదు మూడు పార్టీల్లోని నేతల మధ్య కూడా మూడు ముక్కలాట కొనసాగుతోంది. టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీలోనూ ఒక్కో పార్టీలో మూడు గ్రూపులున్నాయి. అధికారం చలాయించే ప్రయత్నంలో ఎవరికి వారు తాము తక్కువ కాదన్నట్లు వ్యవహరిస్తుండడంతో కోల్డ్ వార్ కాస్తా ఇప్పుడు స్ట్రీట్ ఫైట్ గా మారింది. నామినేటెడ్ పదవుల విషయంలో తిరుపతికి హై కమాండ్ ప్రియారిటి ఇచ్చిన ఇంకా ఏదో ఆశిస్తున్నా నేతలు ఇప్పుడు ఇంచార్జ్ పదవితో పాటు పెత్తనం కోసం పాకులాడుతున్నారు. తిరుపతి ఇన్చార్జిగా కొనసాగుతున్న మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ కు వ్యతిరేకంగా టిడిపి నేతలు ఎవరికి వారు గ్రూపులు కట్టి రాజకీయం చేస్తుండడంతో తిరుపతి టిడిపి పరిస్థితి దారుణంగా తయారైంది.తిరుపతి ఇన్చార్జ్ సుగుణమ్మకు ఏపీ గ్రీనరీ బ్యూటిఫికేషన్ చైర్మన్ పదవి దక్కగా, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ కు ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ పదవి, ఏపీ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పదవి తిరుపతికి చెందిన రుద్రకోటికి ఇచ్చిన టిడిపి హై కమాండ్ తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి, శాప్ చైర్మన్ గా రవి నాయుడు, ఏపీ హస్త కళల చైర్మన్ గా పసుపులేటి హరిప్రసాద్ తోపాటు పలు కార్పొరేషన్ లలో డైరెక్టర్ పదవులను తిరుపతికి చెందిన నేతలకు టిడిపి అధిష్టానం చోటు కల్పించింది.ఇక తిరుపతి ఇంచార్జ్ మార్పు విషయంలో టిడిపి హై కమాండ్ నాన్చుడు ధోరణి అవలంబించడంతో నేతల మధ్య నెలకొన్న అసంతృప్తి తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానం పాలకమండలి నియామకం సమయంలో రోడ్డున పడింది. తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్ గా తిరుపతి టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి గా ఉన్న మహేష్ యాదవ్ ను నియమించడంతో టిడిపి గ్రూపుల్లో ఉన్న ఆధిపత్య పోరు ప్రత్యక్ష ఆరోపణలు విమర్శలతో రోడ్డుఎక్కిన పరిస్థితి తీసుకొచ్చింది. శాప్ చైర్మన్ రవి నాయుడు మద్దతుతో మహేష్ యాదవ్ కు చైర్మన్ పదవి వచ్చిందని ఫైర్ అయిన టిడిపిలోని ఇతర నాయకులు నేరుగా విమర్శలు చేయడంతో క్రమశిక్షణ గల పార్టీలో నేతల మధ్య కొట్లాట మాటల యుద్ధానికి దారి తీసింది.ఒకవైపు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మరోవైపు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం, ఇంకో వైపు శాప్ చైర్మన్ రవి నాయుడు అనుచర గణం ఇలా ఒకరిపై ఒకరు సోషల్ మీడియా వేదికగా, ప్రెస్మీట్ లు పెట్టి వ్యక్తిగత దూషణలు, అవినీతి ఆరోపణలతో దుమ్మెత్తి పోసుకున్న పరిస్థితి ఏర్పడింది. తిరుపతి టిడిపి ఇన్చార్జిగా ఉన్న సుగుణమ్మను తప్పించి తమకు బాధ్యతలు అప్పగించాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్న నేతలు ఎవరికి వారు ప్రయత్నాలు చేస్తున్నా హై కమాండ్ మాత్రం నోరు మెదపని పరిస్థితి ఉంది.తిరుపతి రాజకీయం తలనొప్పిగా మారిందన్నట్లు గా భావిస్తోంది. తిరుపతి ఇన్చార్జి గా తనే కొనసాగాలని తపన పడుతున్న సుగుణమ్మను తప్పించి తమకు చాన్స్ ఇవ్వాలని ప్రయత్నిస్తున్న వారిలో జేబీ శ్రీనివాస్, మబ్బు దేవనారాయణ రెడ్డి ఉన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న అనగాని సత్యప్రసాద్ తిరుపతి నేతలను ఒక్క తాటిపై తీసుకొచ్చే ప్రయత్నం చేసినా ప్రయోజనం లేకపోయింది. దీంతో తిరుపతి టిడిపి పెత్తనం తమదే అన్నట్లు ఎవరికి వారు వ్యవహరిస్తుండడంతో టిడిపిలో మూడు ముక్కలాట కొనసాగుతోంది.ఇక జనసేన లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో తిరుపతి జనసేన ఇంచార్జ్ కిరణ్ రాయల్ ఎన్నికల సమయం నుంచి కయ్యానికి కాలు దువ్వుతున్న పరిస్థితి ఉంది. మరోవైపు రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ గా ఉన్న పసుపులేటి హరిప్రసాద్ సైతం అటు ఎమ్మెల్యేకు, ఇటు కిరణ్ రాయల్ కు సమాన దూరం పాటిస్తున్నాడంతో జనసేనలో మూడు ముక్కలాట కొనసాగుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే శ్రీనివాసులు సైతం కొన్ని గ్రూపులను పక్కన పెట్టడంతో జనసేన కేడర్ ను లీడ్ చేయలేక పోతున్నారని ప్రచారం జరుగుతోంది. హైకమాండ్ సైతం ఆయన తీరుపట్ల అసంతృప్తిగా ఉండడంతో అసమ్మతి వర్గం జనసేనలో హీట్ పుట్టిస్తోంది. జనసేన క్యాడర్ కు నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత దక్కకపోవడం, ఇందుకు ఎమ్మెల్యే కూడా సహకరించడం లేదని భావిస్తున్న పార్టీ నేతల్లో అసహనం నెలకొంది. ఇదే కాకుండా కూటమి నేతలకు ఎమ్మెల్యే పనితీరు రుచించకపోవడంతో టిడిపి, బిజెపిలు కూడా సహకరించని పరిస్థితి నెలకొంది.మరోవైపు తామేమి తక్కువ కాదనట్లు తిరుపతిలో బిజెపి ప్రత్యేకంగా పనిచేస్తుంది. మూడు పార్టీల భాగస్వామ్యం ఉన్న కూటమి ప్రభుత్వంలో ప్రత్యేకంగా పనిచేస్తుంది. బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ పార్టీ కార్యక్రమాలతో బిజీగా ఉంటే, మరోవైపు టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ టీటీడీ అంశాలపై ఒంటరి పోరాటం చేస్తున్నారు. ఇక సామంచి శ్రీనివాస్, భాను ప్రకాష్ వాళ్ళ మధ్య బంధం గతానికి భిన్నంగా ఉండడంతో ఆ ఇద్దరు నేతలకు అంటి ముట్టినట్టుగా వ్యవహరిస్తున్న మరికొందరు నేతలు తమదో లోకం అన్నట్లు ప్రత్యేక వర్గంగా పనిచేస్తున్న పరిస్థితి బీజేపీలనూ కొనసాగుతోంది.అయితే బిజెపి జిల్లా అధ్యక్షుడిగా తిరుపతికి చెందిన శ్రీనివాస్ తిరుపతిలో పట్టు కోసం తీవ్రంగానే కృషి చేస్తున్న పరిస్థితి ఉండగా.. వైసీపీతో డైరెక్ట్ ఫైట్ చేస్తున్న టిటిడి బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ మాత్రం తిరుపతిలోని బిజెపి నేతల మద్దతు కూడగట్ట లేకపోతున్నారు. దీంతో కమలం పార్టీలోనూ సఖ్యత కనిపించకపోవడంతో మూడు పార్టీల్లోనూ మూడు ముక్కలాట కొనసాగుతోంది. కూటమిలోని మూడు పార్టీల నేతలు కలిసి పని చేసే అవకాశం లేకపోతోంది. ఒకే వేదికపై వచ్చి సఖ్యతగా ఉన్నామని చెప్పే ప్రయత్నం జరగకపోతోంది. దీంతో మూడు హై కమాండ్ లకు తిరుపతి రాజకీయం తలనొప్పిగా మారిపోయింది.

## కనక మహాలక్ష్మి దేవస్థానం నుంచి అమ్మవారికి పట్టు వస్త్రాలు సారె సమర్పణ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దసరా నవరాత్రులలో ఆరవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిస్తున్న అమ్మవారికి విశాఖపట్నంలో కొలువై ఉన్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానం తరపున దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కె. శోభారాణి పట్టు వస్త్రాలు, సారె సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక ఆలయం నుంచి మరొక ఆలయానికి పట్టు వస్త్రాలు సమర్పించే ఈ సత్సాంప్రదాయం కొనసాగాలని చెప్పారు. ఇంద్రకీలాద్రి భక్త జనసంద్రంగా మారినా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపడుతున్న అధికార యంత్రాంగాన్ని అభినందించారు.

## దళితవాడల్లో టీటీడీ నిధులతో గుడులు కట్టమని ఎవరు అడిగారు ?

● ఏపీసీసీ చీఫ్ షర్మిల రెడ్డి విమర్శ ● టీటీడీ చాలా పవిత్రమైన గుడి ● దళితవాడల్లో గుడులు కడితే పూజారులు ఎవరు? దళితులను పెడతారా మరి ?



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశంలో బీజేపీ ఓట్ చోరీకి పాల్పడిందని ఏపీ సి సి షర్మిల రెడ్డి శనివారం విమర్శించారు. ఆమె విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ గెలుపు కష్టం అనుకున్న చోట దొంగ ఓట్లను చేరుస్తున్నారన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగిస్తున్నారు ఓట్లను ఇతర నియోజక వర్గాలకు తరలిస్తున్నారన్నారన్నారు. బీజేపీ అధికారంలో ఉండేందుకు ఇన్ని కుట్రలు చేసింది రాహుల్ గాంధీ ఈసీఐ ముందు పలు డిమాండ్ లు పెడితే ఇంతవరకు స్పందన లేదన్నారు. ఎన్నికల రోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్యలో లక్షల దొంగ ఓట్లు పోల్ అయ్యాయన్నారు.- ఈసీఐ సి సి ఫుటేజ్ ఇవ్వమని అడిగితే స్పందన లేదన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని అమలు చేయాలని చూస్తున్నారన్నారు. ఆర్ఎస్ఎస్ రాజ్యాంగంలో హిందువులు మాత్రమే మనుషులుమిగతా మతస్తులు అంతా పురుగులుగా చూస్తోందని ఆమె విమర్శించారు.- దళితవాడల్లో గుడులు కడితే అక్కడ పూజారులు ఎవరు ఉంటారు ? అని ఆమె ప్రశ్నించారు.బ్రాహ్మణులను పెడతారా ? దళితులను పూజారులు చేస్తారా ? అని నిలదీశారు.చంద్రబాబు కి దళితుల మీద శ్రద్ధ ఉంటే వారి అభివృద్ధిపై దృష్టి సారించండని చంద్రబాబును కోరారు.

## అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. ఎనిమిది రోజులపాటు జరిగాయి అసెంబ్లీ సమావేశాలు. 23 బిల్లులు సభలో ప్రవేశపెట్టామని.. అన్ని బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయని పేర్కొన్నారు. మూడు బిల్లులు ఉపసంహరణ చేశామని వెల్లడించారు. అసెంబ్లీలో ఆరు అంశాలపై లఘుచర్చ జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో శాసనసభ నిరవదిక వాయిదా వేశామని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.

## శక్తివంతమైన శుభకరీ ... భయ విముక్తికారి ...

# కాళరాత్రి దుర్గ

**కాళరాత్రీ దుర్గాదేవి నవదుర్గల్లో ఏడవ అవతారం. నవరాత్రుల ఏడవ రోజు అయిన ఆశ్వీయుజ శుద్ధ సప్తమినాడు ఈ అమ్మవారిని పూజిస్తారు. కాళీ, మహాకాళీ, భద్రకాళీ, భైరవి, మృత్యు, రుద్రాణి, చాముండా, చండీ, దుర్గా వంటి అమ్మవారి అవతారాలలో ఈ కాళరాత్రీదేవి కూడా ఒకరు.**

**:కాళ రాత్రి దేవి ధ్యాన శ్లోకం:**
**ఏకవేణి జపకర్ణపుర నాగ్న ఖరస్థీత లంబోష్ఠి**
**కర్ణికకర్ణి తైలాభ్యాక్త షరిరినివామపడోల్లసల్లోహ**



### శ్రీ మహా లక్ష్మిగా కనకదుర్గ

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు దసరా మహోత్సవ ముల లో అమ్మవారి దివ్య అలంకారములు కనకదుర్గమ్మ కి 11 రోజులు 11 అలంకాం ములు చేస్తారు. అందులో భాగంగా సెప్టెంబర్ 28 ఆది వారం ఆశ్వీజ శుద్ధ షష్ఠి "శ్రీ మహా చండి దేవి" గా అలంకారము చేస్తారు.

**అమ్మవారికి నైవేద్యము: లడ్డు ప్రసాదం**
**అమ్మవారి చీర అలంకారం: ఎరుపు రంగు చీర**



పాలక గ్రహం: శని గ్రహం కాళ రాత్రి దేవిచే పరిపాలించబడుతుందని నమ్ముతారు
:కాళ రాత్రి దేవి ఇష్టమైన పువ్వు: రాత్రి వికసించే మల్లె
:కాళ రాత్రి దేవి మంత్రం: దేవ్యై కాళరాత్ర్యై నమః

### :కాళరాత్రి రూపం వర్ణన:

గాఢాంధకారము వలె నల్లనిది. తలపై కేశములు చెల్లాచెదురై యుండును. మెడలోని హారము విద్యుత్కాంతులను విరజిమ్ముచుండును. ఈమె త్రినేత్రములు బ్రహ్మాండముల వలె గుండ్రనివి. ఈమె నాశికా శ్వాస ప్రశ్వాసలు భయంకరములైన అగ్నిజ్వాలలను వెడలగ్రక్కుచుండును. ఈమె వాహనము గార్దభము. ఈమె తన ఒక కుడిచేతి వరముద్ర ద్వారా అందటికిని వరములను ప్రసాదించుచుండును. మఱియొక కుడిచేయి అభయ ముద్రను కలిగియుండును. ఒక ఎడమచేతిలో ఇనపముండ్ల ఆయుధము, మఱొక ఎడమచేతిలో ఖడ్గము ధరించియుండును. కాళరాత్రి స్వరూపము చూచుటకు మిక్కిలి భయానకము - కాని ఈమె ఎల్లప్పుడూ శుభములనే ప్రసాదించుచుండును. అందువలన ఈమెను "శుభంకరి" అనియు అంటారు. కావున భక్తులు ఈమెను చూచి ఏ మాత్రము భయమును గాని, ఆందోళనను గాని పొందనవసరమే లేదు. కాళరాత్రి మాతను స్మరించినంతమాత్రముననే దానవులు, దైత్యులు, రాక్షసులు, భూత ప్రేత పిశాచములు భయముతో పారిపోవుట తథ్యము. ఈమె యనుగ్రహమున గ్రహబాధలును తొలగిపోవును. ఈమెను ఉపాసించువారికి అగ్ని, జలము, జంతువులు మొదలగువాటి భయముగాని, శత్రువుల భయముగాని, రాత్రి భయముగాని ఏ మాత్రము ఉండవు. ఈమె కృపచే భక్తులు సర్వధా భయ విముక్తులగుదురు. ఈ అమ్మవారు మోక్ష, శక్తి, ఐశ్వర్య ప్రదాయినిగా భక్తులు నమ్ముతారు. కాళరాత్రి దేవి భక్తులకు అనేక విధాలుగా సహాయం చేస్తుంది. నవరాత్రి సమయంలో కాళరాత్రి పూజ అడ్డంకులను తొలగిస్తుందని మరియు అచంచలమైన విశ్వాసాన్ని కలిగిస్తుందని నమ్ముతారు. ఆమె ఉనికి ప్రతికూలతను తొలగిస్తుంది మరియు అన్వేషకులను ఆధ్యాత్మిక పురోగతి వైపు నడిపిస్తుంది. భక్తులు దుర్గామాత కృపలో సవాళ్లను ఎదుర్కొనే శక్తిని మరియు పరివర్తనను స్వీకరించే జ్ఞానాన్ని పొందుతారు. కాళ రాత్రి రూపాన్ని ఆరాధించడం ద్వారా సాధకుల జీవితంలోని ప్రతికూల శక్తులను తొలగిస్తుంది. ఈ పూజ చేయడం వల్ల భక్తులకు మనోధైర్యం, ధైర్యం మరియు ఆత్మవిశ్వాసం లభిస్తాయి. అంతేకాకుండా, ఇది శత్రువులపై విజయం సాధించడానికి మరియు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడానికి మరియు జీవితంలో ధైర్యంగా ముందుకు సాగటానికి సహాయపడుతుంది. కాళరాత్రి పూజ, ఆధ్యాత్మిక పురోగతికి మరియు అంతర్గత జ్ఞానోదయానికి మార్గంగా పరిగణించ బడుతుంది. భక్తులు తమ జీవితాలలో సానుకూల మార్పులను అనుభవిస్తారు. కాళరాత్రి దేవిని దుర్గామాత యొక్క తీవ్రమైన రూపంగా భావిస్తారు, ఇది చీకటి మరియు ప్రతికూల శక్తులను నాశనం చేస్తుందని నమ్ముతారు. భక్తులు తమ భయాలను అధిగమించవచ్చు, కాళరాత్రి శని దోషాలను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇది ఆధ్యాత్మిక పరిపూర్ణతను మరియు మనశ్శాంతిని కూడా అందిస్తుంది. కాళరాత్రి దేవి దుర్గామాత యొక్క ఉగ్ర శక్తిని కలిగి ఉంటుంది, ఇది అజ్ఞానాన్ని నాశనం చేస్తుంది మరియు అంతిమ సత్యాన్ని వెల్లడిస్తుంది. ఆమె భయంకరమైన రూపం మానవ చైతన్యం నుండి భ్రమలు, అహం మరియు చీకటిని కరిగించడానికి అవసరమైన శక్తిని సూచిస్తుంది. పరివర్తన మరియు మోక్షం వైపు ప్రయత్నాల ద్వారా అన్వేషకులను నడిపిస్తుంది. ఆమె జ్ఞాన మార్గంలో అడ్డంకులను తొలగిస్తుంది, నిర్భయాన్ని ప్రసాదిస్తుంది మరియు లోతైన ఆధ్యాత్మిక అంతర్దృష్టిని ప్రసాదిస్తుంది. ఆమె ఉనికి ఆధ్యాత్మిక పురోగతికి ధైర్యం మరియు లొంగిపోవడం అవసరమని బోధిస్తుంది. ఆమె మనలోని చీకటిని నాశనం చేసి, జ్ఞానాన్ని వెలిగించే శక్తి.

### :పురాణ గాథ:

దుర్గామాత రాక్షసుల దాడిని ఎదుర్కొన్నప్పుడు, ఆమె బంగారు చర్మంను తొలగిపోయి హింసాత్మక, భీకర మరియు వికర్షణ రూపంతో ఉద్భవించింది ఈ "కాళరాత్రి దేవి అమ్మవారు". కాళరాత్రి అనగా చీకటి మరియు భయంకరమైనది అని అర్థం. అన్ని దుష్ట శక్తులను, దయ్యాలు, అన్ని ప్రతికూల శక్తులు మరియు భయాలను లొంగదీసుకునేటట్లుగా ఈ అమ్మవారు ఉంటుంది. ఏదేమైనప్పటికీ, అమ్మవారు తన భక్తులకు ఆశీర్వాదం కలుగ చేయడమే కాకుండా భక్తులను రక్షిస్తుంది కూడా. ఆమె తన భక్తులను ఎల్లప్పుడూ అత్యధిక ఆనందం మరియు సఫలీకృతంతో ఉండాలని ఆశీర్వదిస్తుంది. అందువల్ల ఆమె శుభకరీ అని కూడా పిలుస్తారు.

### :కాళరాత్రి దేవి పూజ ప్రాముఖ్యత:

కాళరాత్రి దేవిని, నవరాత్రి 7వ రోజున పూజించడం వల్ల భక్తులలో అన్ని భయాలను తొలగించి పురోగతి మరియు అభివృద్ధికి అన్ని అడ్డంకులను నశింపజేస్తుంది. అమ్మవారు వ్యాధులను నివారించడమే కాక, మానసిక శాంతిని కలుగజేసి మరియు ప్రశాంతతను పెంచుతుంది. ఈ అమ్మవారు తన భక్తులను మంచితనంతో, శ్రేయస్సుతో ఉండాలని ఆశీర్వదిస్తుంది మరియు భక్తుల యొక్క అన్ని పాపాలను నశింపచేసి, వారిని సరైన మార్గంలో పయనించేలా దారి తీస్తుంది. నవరాత్రి యొక్క ఏడవ రోజును "మహా సప్తమి" అని కూడా పిలుస్తారు. ఈ రోజున, సరస్వతి పూజ యొక్క చివరి మూడు రోజులు మొదలవుతాయి.

### :కాళరాత్రి దేవి ప్రాముఖ్యత:

శని గ్రహాన్ని కాళరాత్రి దేవి పాలిస్తుంది. ఈ అమ్మవారు మంచి, చెడులను రెండింటిని సరిసమానంగా అమలు చేస్తుంది. ఈ అమ్మవారు చెడును శిక్షించి, మంచిని ప్రోత్సహిస్తుంది. అలాగే కృషిని నిజాయితీని ఈ అమ్మవారు గుర్తిస్తుంది. జాతక చక్రంలో శనిగ్రహం యొక్క ప్రభావం వల్ల ఏర్పడే ప్రతికూల పరిస్థితుల నుండి తప్పించుకోవడానికి ఈ అమ్మవారిని ఆరాధించడమే ఖచ్చితమైన మార్గం.

### :కాళరాత్రి ఆలయం:

దుర్గ దేవత యొక్క మరొక రూపం, కాళరాత్రిని కాళీ అని కూడా పిలుస్తారు, అయినప్పటికీ వారు ఇద్దరూ వేర్వేరు దేవతలను సూచిస్తారని కొందరు వాదన. రాత్రి పాలకురాలు, ఆమె తన ఆరాధకులకు జ్ఞానం మరియు సంపదను ఇస్తుంది. ఆమె అత్యంత ప్రసిద్ధ ఆలయం వారణాశిలో ఉంది. ఈ దేవత కాళ రాత్రి నవరాత్రి పూజ ఏడవ రోజున పూజలు అందుకుంటుంది. మరియు అన్ని రాక్షసులను నాశనం చేస్తుంది. ప్రతి రోజు రాత్రి భాగానికి దేవత గా చెప్తారు. ఆమె సహస్రర చక్రంతో కూడా సంబంధం కలిగి ఉంది, తద్వారా వ్యక్తిలోని సిద్ధిలను లక్షణాలలో పరిపూర్ణత ఇస్తుంది. ఆమె తన భయంకరమైన, విధ్వంసక రూపానికి ప్రసిద్ధి చెందింది, ఇది చీకటిని మరియు ప్రతికూలతను తొలగించే శక్తివంతమైన శక్తిని సూచిస్తుంది. కాళరాత్రి యొక్క భయంకరమైన రూపం అజ్ఞానం మరియు అహంకారాన్ని నాశనం చేయడానికి ప్రతీక, ఇది సత్యం యొక్క అంతిమ సాక్షాత్కారానికి మరియు విశ్వంతో ఐక్యతకు మార్గం సుగమం చేస్తుంది. ఆమె శక్తి వ్యక్తిగత ఆత్మను దైవికం నుండి వేరు చేసే అడ్డంకులను కరిగించి, స్వచ్ఛమైన స్పృహ స్థితికి దారితీస్తుందని నమ్ముతారు. కాళ రాత్రి దేవి మన మనస్సులలోని చీకటిని నాశనం చేయాలని, బహు బంధాలు వీడాలని మరియు మనస్సును వెలుగులోకి తెరవాలని ప్రార్థించండి.

**కాళరాత్రి దేవి స్తుతి**
**యాదేవి సర్వభూ తేషు కాళరాత్రీ**
**రూపేణ సంస్థితానమస్తస్మై**
**నమస్తస్మై నమస్తస్మై నమో నమః**

**డా. ఈడ్పుగంటి పద్మజారాణి**
**జ్యోతిష్యము & వాస్తు నిపుణురాలు**





### అమ్మవారి నైవేద్యం

నవరాత్రి ఉత్సవాలలో ప్రతి సంవత్సరం ఏడవ రోజు శుక్లపక్షంలో దీన్ని జరుపు కుంటారు. అమ్మవారిని పూజిస్తారు, ప్రసాదంగా శాకాన్నం, కలగూర పులుసు పెడతారు

## ఉజ్జయిని మహంకాళి ... ఆర్తజన సర్వరక్షకి

ఉజ్జయిని 5000 సంవత్సరాల పురాతనమైన మరియు చారిత్రాత్మక నగరం. దీనిని ఆది బ్రహ్మ పురాణంలో అత్యుత్తమ నగరంగా వర్ణించారు మరియు దీనిని అగ్నిపురాణం మరియు గరుడ పురాణంలో మోక్షద మరియు భుక్తి-ముక్తి అని పిలుస్తారు. ఈ నగరం ఒక పెద్ద సామ్రాజ్యానికి రాజధానిగా ఉన్న కాలం ఉంది. ఈ నగరానికి అద్భుతమైన చరిత్ర ఉంది. మత గ్రంథాల ప్రకారం ఈ నగరం ఎప్పుడూ విధ్వంసం చూడలేదు ఎందుకంటే విధ్వంసానికి దేవుడైన మహాకాళుడు ఇక్కడ నివసిస్తున్నాడు. గరుడ పురాణం ప్రకారం మోక్షాన్ని అందించగల ఏడు నగరాలు ఉన్నాయి మరియు వాటిలో అవంతిక నగరం ఉత్తమమైనదిగా పరిగణించబడుతుంది ఎందుకంటే ఉజ్జయిని ప్రాముఖ్యత ఇతర నగరాల కంటే కొంచెం ఎక్కువ.

**స్థలపురాణం:**

**అయోధ్యా మధుర, మాయా, కాశీ కాంచీ అవంతిక ।/ 99పూరీ, ద్వారవతిచేవ్ సప్తేతః: మోక్షదాయిక: ॥**

ఈ నగరంలో 12 జ్యోతిర్లింగాలలో ఒక జ్యోతిర్లింగం, ఏడు మోక్షాన్ని అందించే నగరాలలో ఒక నగరం, గఢ్కాలిక మరియు హర్సిద్ధి, రెండు శక్తి పీఠాలు మరియు భారతదేశంలోని నాలుగు నగరాలలో జరిగే పవిత్ర కుంభమేళా ఉన్నాయి. ఇక్కడ రాజు బర్తృహరి గుహ కనుగొనబడింది మరియు ఉజ్జయినిలో విష్ణువు పాదముద్రలు ఉన్నాయని నమ్ముతారు. "విష్ణవ్: పదంవంటిక "

శ్లో॥అవంతికాయాం విహితావతారం ముక్తిప్రదానాయ చ సజ్జనానాం ।
అకాల మృత్యోః పరిరక్షణార్థం వందే మహాకాల మహాసురేశమ్ ॥

అకాల మృత్యువు నుండి రక్షించి సజ్జనులకు ముక్తినిచ్చుటకు అవంతీ నగరము అవతరించిన మహాకాలుడను పేరు గల దేవదేవునకు నమస్కరిస్తున్నాను. (ఇక్కడి అమ్మవారు మహాకాళి) ఇది అష్టాదశ శక్తిపీఠాలలో 9 వది. సతీదేవి మోచేయిపడిన చోటు.

ఉజ్జయిని శక్తిపీఠ మహాకాళి ఆలయం, మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని నగరంలో ఉంది. ఈ ఆలయం దేవి మహంకాళికి అంకితం చేయబడింది. ఇది సతీదేవి మోచేయి పడిన ప్రదేశం. అష్టాదశ శక్తి పీఠాలలో ఇది తొమ్మిదవ శక్తిపీఠం. ఉజ్జయిన నగరం ద్వాదశ జ్యోతిర్లింగాలలో తొమ్మిదోది. ఉజ్జయిని నగరానికి అవంతీ అనే మరో పేరు ఉంది.కాళికాదేవి మాత గర్భాలయంలో ఎంతో ప్రకాశవంతంగా నాలుకను బయటపెట్టి కోపాగ్ని రూపంతో భయంకరంగా దర్శనమిస్తుంది. కాళికామాత నల్లని కళ్ళు, సింధూర రంగుతో, చంద్రవంక కిరీటం ధరించి భక్తులు పూజలందు కుంటుంది. ఆలయంలో, మహాలక్ష్మి సరస్వతి విగ్రహాల మధ్య మహాకాళి విగ్రహం దర్శనమిస్తుంది. ఇంకా ఈ ఆలయంలో స్థిరమన్ గణేష్ ఆలయం గర్భాళి ఆలయాలు ఉన్నాయి. హనుమత్కేశ్వర్ శివలింగం గర్భాళి ఆలయానికి సమీపంలో ఉంది. సింహేశ్వర శివలింగం స్థిర్మాన్ గణేష్ ఆలయంలో ఉంది. మహా కాళి (హర సిద్ధి మాత) గొప్ప రాజైన విక్రమాదిత్యుని ఆరాధనా దేవి. విక్రమాదిత్య రాజు తన తలను 11 సార్లు కోసి తన శిరస్సును దేవికి సమర్పించాడని, ఆ సమయాలన్నింటికీ దేవి దానిని తిరిగి జోడించి జీవించేలా చేసిందని చెబుతారు. అతని చిత్రపటం ఈ ఆలయం లోని ఒక వరండాలో ఉంది. ఆలయంలో ప్రతిరోజూ సాయంత్రం 15 అడుగుల ఎత్తులో వెలిగించే రెండు ప్రత్యేకమైన దేవదారు వృక్షం ఆకారపు ఇనుప దీపాల స్తంభాలు ఉన్నాయి. హరసిద్ధి మాత ఆలయంలో, అన్నపూర్ణ దేవి, సరస్వతీ దేవి విగ్రహాలు ప్రతిష్టించబడ్డాయి.



**:పూర్వ కథ:**

ఉజ్జయినిలో కాళికాదేవి ఆలయం గఢకాలికా శక్తి పీఠం మరొకటి ఉంది. ఒక పురాణం ప్రకారం, నిరక్షరాస్యుడు, మూరు డైన కాళిదాసు కాళికా దేవిని ఆరాధించాడు కాళిదాసుకు గఢకాలికగా అమ్మవారు దర్శనమిచ్చి జ్ఞానాన్ని ప్రసాదించిన క్షేత్రం గఢకాలికా మందిరము.కాళికా దేవి అతని భక్తికి ముగ్ధురాలైంది. అతనికి సాహిత్య నైపుణ్యాలను అనుగ్రహించింది.మహాకవి కాళిదాసు ఈ కాళిని ఆరాధించియే మహాకవి కాళిదాసు గొప్ప కవి అయ్యాడు. గోపాలమందిరం నుండి మార్గమున్నది. ఇది నగరానికి మైలు దూరంలో ఉంది. కాళీమందిర సమీపంలో స్థిరగణేశ మందిరము, దానికెదురుగా ప్రాచీన హనుమన్మందిరము ఉన్నవిభర్తృహరి గుహ : మహాకాళీ దేవళమును కుత్తరంగా రెండు ఫర్లాంగుల దూరంలో భర్తృహరి గుహ, అతని సమాధి ఉన్నాయి. ఒక సందులో నుండి గుహలోకి ప్రవేశించవలసి యుండును.కాలభైరవ క్షేత్రము: నగరం నుండి మూడు మైళ్ళ దూరంలోశిప్రానది యొడ్డునదిబ్బపైకాలభైరవాలయమున్నది.

సాందీపని ఆశ్రమం : శ్రీకృష్ణుడు కుచేలుడు కలసి సాందీప మహర్షి ఆశ్రమంలో విద్యాభ్యాసము చేసిన ప్రదేశాన్ని ఉజ్జయినీలో దర్శించవచ్చు. గోపాలమందిరము నుండి రెండు మైళ్ళ దూరంలో మంగళనాధ క్షేత్రమునకు వెళ్ళు త్రోవలో ఉన్నది. . మంగళనాధ క్షేత్రం: అంకపదము (సాందీపని ఆశ్రమము) నకావల దిబ్బపై మంగళ నాధ మందిరమున్నది. భూదేవి కుమారుడైన (కుజుడు) ఇక్కడే జన్మించాడని పురాణాలు చెప్తున్నాయి.నక్షత్ర వేధశాల (యంత్ర మహల్): ఇది శిప్రానది దక్షిణ తీరమున ఇప్పుడు జీర్ణావస్థలో ఉంది. అందలి యంత్రములు నేటికినీ కొన్ని ఉపయోగిస్తాయి.స్కంద పురాణ ప్రకారం ఇచట మరణించిన వారికి తిరిగి జన్మముండదు కావున ఇది ఊషరక్షేత్రమని, పాపాలను నశింపజేస్తుంది కావున క్షేత్రమనీ, మహాశ్మశానమనీ, మహాకాళవనమనీ, మోక్షప్రదమైనదని పేర్కొంటారు ఉజ్జయిని.

# శ్రీలంకతో మ్యాచ్‌ను ఫైనల్‌గానే భావించా

**టీమ్ ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ - సహచరులపై ప్రశంసల వర్షం - ఫైనల్ సన్నద్ధతపై ఆసక్తికర వ్యాఖ్యలు**



ఆసియా కప్ 2025 ఫైనల్ లో భారత్, పాకిస్థాన్ ను ఢీకొట్టేందు కు సిద్ధమైంది. అయితే అంతకుముందు జరిగిన సూపర్-4 చివరి మ్యాచ్ లో శ్రీలంకతో తలపడింది. ఉత్కంఠగా సాగిన ఈ పోరు సూపర్ ఓవర్కు చేరగా భారత్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్ కు సన్నాహకంగా భావించిన ఈ మ్యాచ్లో శ్రీలంక నుంచి టీమ్ ఇండియాకు గట్టి పోటీ ఎదురైంది. ఇప్పటివరకు ఈ టోర్నీలో పెద్దగా పోటీ లేకపోవడంతో శ్రీలంక దాదాపు గెలిచేలా కనిపిం చింది. అయితే చివర్లో అర్ష్‌దీప్ సింగ్ వేసిన సూపర్ ఓవర్ మ్యాజిక్ తో భారత్ విజయాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ తన సహ చరులపై ప్రశంసలు కురిపిం చడమే కాకుండా, ఫైనల్ సన్నద్ధతపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

**'ఫైనల్ గానే భావించా- అర్ష్‌దీప్ అద్భుతం' :** శ్రీలంకతో జరిగిన మ్యాచ్ ను తాను ఫైనల్ గానే భావించానని సూర్యకుమార్ యాదవ్ వెల్లడిం చాడు. "రెండో ఇన్నింగ్స్ సగం ముగిసిన తర్వాత మా ఆటగాళ్లు పుంజుకున్న తీరు అద్భుతం. దీన్ని సెమీఫైనల్‌గా ఆడా ల ని వారికి చెప్పా. అదే జోష్తో మ్యాచ్ ను ముగించాం. బ్యాటింగ్‌లో మంచి ఆరంభం లభిం చాక మిడిల్ ఓవర్లలో తిలక్ వర్మ, సంజు శాంసన్ ఇన్నింగ్స్ను నిలబెట్టారు" అని సూర్య ప్రశంసించాడు. బౌలింగ్లో అద్భుత ప్రదర్శన చేసిన అర్ష్‌దీప్ పై ప్రత్యేకంగా మాట్లాడాడు. "అర్ష్ దీప్ సత్తా ఏంటో మనందరికీ తెలుసు. గత మూడేళ్లుగా అతడు టాప్ బౌ లర్‌గా కొనసాగుతు న్నాడు. ఐపీఎల్ లోనూ అదరగొ ట్టాడు. అతడికంటే మరెవరు సూపర్ ఓవర్‌ను ఇంత అద్భుతంగా వేయగల రు?" అని ప్రశం సల వర్షం కురిపించాడు.

**ఫైనల్‌కు ముందు 'గాయం' టెన్షన్!:**
శ్రీలంకతో మ్యాచ్ సంద ర్భంగా కొందరు ఆటగాళ్లు కండ రాలు పట్టేయడంతో ఇబ్బం దిపడినట్లు సూర్య వెల్లడించాడు. "వారు తప్పకుండా ఆదివారం నాటి ఫైనల్ మ్యాచ్‌కు సిద్ధంగా ఉంటారని భావిస్తున్నా. శ్రీలంక తో ఎంత దూకుడుగా ఆడామో ఫైనల్ లోనూ అదే దూకుడు ప్రదర్శిస్తాం. మా కుర్రాళ్ల నుంచి నేను కోరుకొనేది ఒక్కటే! వారి ప్రణాళికలను అనుకున్నట్లుగా అమలుచేయండి. స్పష్టతతో ఉండండి, నిర్భయంగా ఆడేయండి. ఫైనల్ లో ఆడబోతున్నందుకు సంతోషంగా ఉంది" అని సూర్య విశ్వాసం వ్యక్తం చేశాడు.

**వెల్లలాగేకు సూర్య ఓదార్పు :**
శ్రీలంక యువ ఆటగాడు దునిత్ వెల్లలాగేకు ఇటీవల పితృవియోగం కలిగింది. ఆసియా కప్ లో ఆడుతున్నప్పుడే అతడి తండ్రి గుండెపోటుతో కన్నుమూశారు. అంత్యక్రియలకు వెళ్లి వచ్చిన దునిత్ వెంటనే జట్టుతో చేరాడు. భారత్ తో జరిగిన మ్యాచ్‌లో అతడు బెంచ్కే పరిమితమయ్యాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ యాదవ్ ప్రత్యేకంగా వెల్లలాగే వద్దకు వెళ్లి మాట్లాడి ఓదార్చాడు. సూర్య ఆడిన ఈ మాటలు, ఓదార్పే వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారింది.ఇదిలా ఉండగా ఆసియా కప్ లో భాగంగా శ్రీలంకతో జరిగిన సూపర్ ఓవర్ మ్యాచ్‌లో భారత్ సత్తా చాటింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా 202/5 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్ కు దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. అనంతరం మ్యాచ్ సూపర్ ఓవర్ కు వెళ్లడంతో ఫలితం తేలింది. సూపర్ ఓవర్ లో అర్ష్‌దీప్ 5 బంతుల్లో కేవలం 2 పరుగులే చేసి 2 వికెట్లు తీశాడు. ఆ తర్వాత భారత్ తరఫున బ్యాటింగ్ వచ్చిన కెప్టెన్ సూర్య కుమార్ తొలి బంతికే 3 పరుగులు చేయడంతో భారత్ విజయం సాధించింది.

## అభిషేక్, హార్దిక్‌కు గాయాలు!

**పాక్‌తో ఫైనల్‌కు అందుబాటులో ఉంటారా?**



ఆసియా కప్ 2025 ఫైనల్ లో భారత్ పాకిస్థాన్ తో ఆదివారం తలపడనున్న నేపథ్యంలో టీమ్‌ఇండ దీయాకు గాయాల రూపంలో ఊహించని షాక్ తగిలినట్లు వార్తలు వస్తున్నాయి. భారత్ కు కీలకమైన ఇద్దరు ఆటగాళ్లు ఓపెనర్ అభిషేక్ శర్మ, స్టార్ ఆల్రౌ ండర్ హార్దిక్ పాండ్య గాయాల కారణంగా ఇబ్బందు లు పడుతున్నారని సమాచారం. అయితే వీరిద్దరూ ఫైనల్ కు అందుబాటులో ఉంటారని బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తెలిపారు.

**వీరిద్దరూ ఫైనల్ కు సిద్ధం!**
శ్రీలంకతో జరిగిన సూపర్ 4 చివరి మ్యాచ్ లో భారత్ విజయాన్ని ఖాతాలో వేసుకుంది. అయితే ఆ మ్యాచ్లో అభిషేక్ శర్మ ఫీల్డింగ్ కు రాకపోవడం, హార్దిక్ పాండ్య కేవలం ఒక్క ఓవర్ మాత్రమే వేసి అటుపై బౌలింగ్‌కు రాకపోవడం అభిమానుల్లో సందేహాలు రేకెత్తించింది. దీనిపై స్పష్టతనిచ్చిన మోర్కెల్, చిన్న పాటి క్రాంప్స్ వల్లే ఇలాంటి పరిస్థితి తలెత్తిందన్నారు. 'హార్దిక్‌కు దుబాయ్ వాతావరణం ఇబ్బందిగా మారిం ది. కండరాలు పట్టేయడంతో మళ్లీ బౌలింగ్ చేయలే దు. కానీ అది పెద్ద గాయం కాదు. అభిషేక్ కూడా క్రాంప్స్ కారణంగానే ఫీల్డింగ్ కు రాలేకపోయాడు. వీరిద్దరూ త్వరగానే కోలుకుని ఫైనల్ కోసం సిద్ధంగా ఉంటారు' అని మోర్కెల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఇదిలా ఉండగా, ఫైనల్ మ్యాచ్ కు కేవలం ఒక్కరోజు మాత్రమే గ్యాప్ ఉండటంతో ప్రత్యేకమైన ట్రైనింగ్ సెషన్ ఏర్పాటు చేయడం లేదని, ఆటగాళ్లకు మసాజ్, రిలాక్సేషన్ సెషన్లు మాత్రమే ఉంటాయని మోర్కెల్ చెప్పారు. పాకిస్థాన్కు భారత్ కంటే అదనంగా ఒక రోజు విశ్రాంతి దక్కిన నేపథ్యంలో, టీమ్ ఇండియా ఆటగాళ్లు ఎక్కువగా శ్రమపడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఫైనల్ మ్యాచ్ లో భారత్ పూర్తిస్థాయిలో బరిలో దిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిమానులు మాత్రం అభిషేక్, హార్దిక్లు ఫిట్గా ఉండాలని ఆశిస్తున్నారు.

ఆసియా కప్ ఫైనల్ లో తలపడడం ఇదే తొలిసారి! క్రికెట్ లో భారత్ పాక్ మ్యాచ్ కు ఉన్న క్రేజే వేరు. అదే మల్టీ నేషనల్ టోర్నమెంట్ లో ఈ దాయాదులు ఫైనల్లో తలపడితే అంతే సగతులు ఇక. ఆసియా కప్ లో భాగంగా సెప్టెంబర్ 28న ఆదివారం భారత్- పాక్ టైటిల్ ఫైట్ లో తలపడనున్నాయి. అయితే ఆసియా కప్నకు చాలా పెద్ద చరిత్రే ఉంది. 1984లో ఈ టోర్నమెంట్ ను తొలిసారి నిర్వహించగా, అప్పటినుంచి దాదాపు 16 ఎడిషన్లు పూర్తి చేసుకుంది. ప్రతీ ఎడిషన్ లో భారత్- పాక్ గ్రూప్ స్టేజ్, సూపర్ 4 దశలో తలపడ్డాయి. ఇందులో భారత్ అత్యధిక సార్లు ఆధిపత్యం ప్రదర్శించింది. కానీ, ఏ ఎడిషన్లో కూడా భారత్- పాక్ ఫైనల్ లో తలపడలేదు. గడిచిన 41 ఏళ్లలో ఆసియా కప్ ఫైనల్లో ఇరుదేశాలు తలపడడం ఇదే తొలిసారి. దీంతో ఈ మ్యాచ్ పట్ల క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి రేకెత్తింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం పరిణామాల నేపథ్యంలో ఇలాంటి టోర్నమెంట్లో పాక్ ను తుదిపోరులో ఓడించి టైటిల్ నెగ్గడం టీమ్‌ఇండియాకు ఫుల్ కిక్ ఇస్తుందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

## నీ కోసం నాలుగు బంతులు నిదానంగా ఆడు

**సూర్యకుమార్ కు గావస్కర్ సూచన**



ఆసియా కప్ లో భారత్ జైత్రయాత్ర కొనసాగుతున్నా సరే ఒకేఒక్క విషయం మాత్రం అభిమానులను కలవరానికి గురిచేసింది. టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ లో పెద్దగా ప్రభావం చూపించడం లేదు. ఇప్పటివరకు ఐదు ఇన్నింగ్స్ ల్లో కేవలం 71 పరుగులు మాత్రమే చేశాడు. అందులో 47 పరుగులే అత్యధికం. తాజాగా శ్రీలంక పైనా ఇబ్బందిపడ్డాడు. ఆదివారం పాకిస్థాన్ తో ఫైనల్ లో టీమ్‌ఇండియా తలపడనుంది. ఈక్రమంలో సూర్యకుమార్కు క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక సూచనలు చేశాడు. కనీసం క్రీజ్లో కుదురుకొనే వరకైనా షాట్లకు వెళ్లొద్దని తెలిపాడు.

"సూర్యకుమార్ యాదవ్ ప్రతిభ విషయంలో ఎవరికీ సందేహం లేదు. అతడు క్లాస్ ప్లేయర్. అయితే, పిచ్ పరిస్థితులను అంచనా వేసేందుకు కనీసం తన కోసమైనా నాలుగు బంతులు ఎదుర్కోవాలి. బౌలర్ల పేస్, బౌన్స్, టర్న్పై ఓ అవగాహన వస్తుంది. డగౌట్ లో కూర్చొని చూడటం, క్రీజ్లోకి వచ్చి ఆడటం భిన్నంగా ఉంటుంది. ముందు బ్యాటర్లు దూకుడుగా ఆడారు కాబట్టి.. మనమూ అదే ధోరణిలో ఆడేయడం సరికాదు. ఒక్కొక్కరికి ఒక్కోలా ఉంటుంది. అందుకే, ప్రతిఒక్కరూ కనీసం మూడు బంతులైనా ఓపిగ్గా ఆడాలి. ఆఖర్లో వేగంగా ఆడినా ఫర్వాలేదు కానీ, ఇంకా ఓవర్లు మిగిలి ఉ న్నప్పుడు క్రీజ్లో కుదురుకోవాలి. ఈ విషయంలో సూర్య కూడా కాస్త సహనం పాటించాలి" అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

**ప్రయోజనకరమే..**
"ఫైనల్కు ముందు క్లిష్టమైన మ్యాచ్ ఆడటం బెనిఫిట్ అవుతుంది. ఇలాంటి సమయంలో ఎలా ఆడాలి? ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? అనే దానిపై ఓ స్పష్టత వస్తుంది. శ్రీలంకతో మ్యాచ్ను సూపర్ ఓవర్కు తీసుకెళ్లకుండా ఉండుంటే ఇంకా బాగుండేది. ఒకవేళ హర్షిత్ రాణా తన చివరి ఓవర్లో స్లో డెలివరీలను సంధించి ఉంటే పరిస్థితి భిన్నంగా ఉండేది. కుశాల్ పెరీరా, నిస్సాంక నుంచి గట్టి పోటీ ఎదురైంది. తాము కూడా బలమైన ప్రత్యర్థినని శ్రీలంక నిరూపించుకుంది" అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

## పాక్‌కు మాటలు ఎక్కువ..

**ఏమాత్రం పోటీ కాదు: అమిత్ మిశ్రా**




ఆసియా కప్‌లో తొమ్మిదోసారి ఛాంపియన్ గా నిలిచేందుకు టీమ్ ఇండియా సిద్ధమైంది. ఆదివారం జరగనున్న ఫైనల్ లో పాకిస్థాన్‌ను ఢీకొట్టనుంది. ఈ ఎడిషన్ లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా అజేయంగా భారత్ ఫైనల్ కు చేరుకుంది. ఇప్పటికే పాక్ తో జరిగిన రెండు మ్యాచుల్లోనూ మనమే గెలిచాం. మూడో మ్యాచ్‌లోనూ టీమ్ ఇండియానే గెలుస్తుందని.. పాక్ కేవలం మాటలకే పరిమితమయ్యే జట్టుగా మాజీ ఆటగాడు అమిత్ మిశ్రా వ్యాఖ్యానించాడు. కొందరు 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ను గుర్తు చేస్తున్నారని, ఈసారి ఏదీ వర్కౌట్ కాదని స్పష్టం చేశాడు. టీ20ల్లో టీమ్ ఇండియాను ఓడించడం చాలా కష్టమని పేర్కొన్నాడు.

"భారత్ పై గెలవాలంటే పాక్ చాలా శ్రమించాలి. అన్ని రంగాల్లోనూ రాణించాలి. కానీ, పాక్ జట్టును చూస్తుంటే అలా కనిపించడం లేదు. వారు ఒత్తిడిని అధిగమించాల్సి ఉంది. పాక్‌తో పోలిస్తే భారత్ అన్ని విభాగాల్లోనూ బలంగా ఉంది. అయితే, టీమ్‌ఇండియా ఫీల్డింగ్‌లో కాస్త మెరుగైతే చాలు. ఎందుకంటే ఈ ఆసియా కప్ లో క్యాచ్ లు ఎక్కువగా వదిలేసింది. ఫైనల్ లో ఆ తప్పిదం పునరావృతం చేయకూడదు. అలాగే ప్రతి జట్టునూ చిన్నదిగా చూడకూడదు. టీ20ల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు" అని మిశ్రా తెలిపాడు.

**భారీ ఇన్నింగ్స్ గా మారుస్తున్నాడు..**
"అభిషేక్ శర్మ దూకుడుగా ఇన్నింగ్స్‌ను ప్రారంభించడం అభినందనీయం. ఈ ఆసియా కప్ లో శుభారంభాలను భారీ ఇన్నింగ్స్ గా మార్చేందుకు ప్రయత్నించాడు. సూపర్ -4లో అతడి ఆటను చూస్తే ఇట్టే అర్థమైపోతుంది. అది జట్టుకు చాలా ప్రయోజనం. క్రీజ్‌లో సెట్ అయిన బ్యాటర్లు ఎక్కువ ఓవర్లు ఆడితే పరుగులు సులువుగా వస్తాయి. భారత జట్టులో ఇప్పుడు కేవలం ఒక్కరిమీదనే ఆధారపడటం లేదు. మిడిలార్డర్‌లో ఎవరో ఒకరు బాధ్యతలు తీసుకుంటున్నారు. ఓపెనింగ్‌లో అభిషేక్ కు శుభ్‌మన్ గిల్ సపోర్ట్ ఇస్తుంటే.. సంజు శాంసన్, తిలక్ వర్మ వంటి ప్లేయర్లు మధ్య ఓవర్లలో పరుగులు చేస్తున్నారు. హార్దిక్ పాండ్య కూడా బ్యాటింగ్‌లోనూ తనదైన పాత్ర పోషించాడు. దూబె ఇటు బౌలింగ్ లోనూ మెరిశాడు" అని మిశ్రా వ్యాఖ్యానించాడు

## చరిత్ర సృష్టించిన నిసాంక

**కోహ్లి ఆల్ టైమ్ రికార్డు బద్దలు**




టీమిండియాతో ఆసియా కప్-2025 సూపర్-4 మ్యాచ్ లో.. శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంక అద్భుత ప్రదర్శన కనబరిచాడు. భారత బౌలర్లకు కొరకరాని కొయ్యగా మారి... 52 బంతుల్లోనే శతక్కొట్టాడు. ఈ కుడిచేతి వాటం బ్యాటర్ మొత్తంగా 58 బంతులు ఎదుర్కొని 107 పరుగులు సాధించాడు. అతడి ఇన్నింగ్స్ లో ఏడు ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉండటం విశేషం.

**కోహ్లి ఆల్ టైమ్ రికార్డు బద్దలు** ఈ నేపథ్యంలో టీమిండియాతో మ్యాచ్ సందర్భంగా పాతుమ్ నిసాంక ఆసియా కప్ టీ20 టోర్నీలో సరికొత్త చరిత్ర లిఖించాడు. ఈ ఖండాంతర క్రికెట్ ఈవెంట్లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా ఘనత సాధించాడు. ఈ క్రమంలో భారత దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి పేరిట ఉన్న ఆల్టైమ్ రికార్డును నిసాంక బద్దలు కొట్టాడు.ఇకాగా ఈసారి టీ20 ఫార్మాట్లో నిర్వహిస్తున్న ఆసియా కప్ టోర్నీలో శ్రీలంక ఇప్పటికే ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. మరోవైపు.. లీగ్, సూపర్-4 మ్యాచ్ లలో పరాజయమే ఎరుగక ఫైనల్ చేరింది టీమిండియా. ఈ క్రమంలో సూపర్-4 దశలో చివరిగా ఈ రెండు జట్లు నామమాత్రపు మ్యాచ్లో తలపడ్డాయి.

**అభిషేక్ శర్మ ధనాధన్** దుబాయ్లో శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన శ్రీలంక.. తొలుత బౌలింగ్ చేసింది. ఈ క్రమంలో బ్యాటింగ్కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 202 పరుగులు సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (31 బంతుల్లో 61) మరోసారి మెరుపులు మెరిపించగా.. తిలక్ వర్మ (49 నాటౌట్), సంజూ శాంసన్ (23 బంతుల్లో 39) రాణించారు.

**నిసాంక మెరుపు సెంచరీ :** అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన లంకకు.. భారత ఆల్రౌండర్ హార్దిక్ పాండ్యా ఆదిలోనే షాకిచ్చాడు. ఓపెనర్ కుశాల్ మెండిస్ను డకౌట్ చేశాడు. అయితే, భారత శిబిరానికి ఈ ఆనందం ఎంతో సేపు నిలవలేదు. మరో ఓపెనర్ నిసాంకతో పాటు వన్డౌన్ బ్యాటర్ కుశాల్ పెరీరా (32 బంతుల్లో 58) ధనాధన్ దంచికొట్టాడు.

**టీమిండియా సూపర్ విజయం :** ఆఖర్లో దసున్ శనక (11 బంతుల్లో 22 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఈ క్రమంలో నిర్ణీత 20 ఓవర్ల ఆట ముగిసేసరికి శ్రీలంక కూడా ఐదు వికెట్ల నష్టానికి సరిగ్గా 202 పరుగులే చేసింది. దీంతో మ్యాచ్ టై కాగా.. సూపర్ ఓవర్ నిర్వహించారు. అయితే, ఈసారి టీమిండియా ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వలేదు. ఆరు బంతుల్లో లంకను రెండు పరుగులకు కట్టడి చేసి రెండు వికెట్లు తీసిన వికెట్ తీసిన భారత్.. ఆ తర్వాత తొలి బంతికే మూడు పరుగులు చేసి జయభేరి మోగించింది.

**ఆసియా కప్ టీ20 చరిత్రలో అత్యధిక పరుగుల వీరులు వీరే**
- పాతుమ్ నిసాంక (శ్రీలంక)- 12 ఇన్నింగ్స్ లో 434లి పరుగులు
- విరాట్ కోహ్లి (ఇండియా)- 9 ఇన్నింగ్స్ లో 429 పరుగులు
- అభిషేక్ శర్మ (ఇండియా)- 6 ఇన్నింగ్స్ లో 309 పరుగులు
- బాబర్ హయత్ (హాంకాంగ్)- 8 ఇన్నింగ్స్ లో 292 పరుగులు
- మొహమ్మద్ రిజ్వాన్ (ఇండియా)- 6 ఇన్నింగ్స్ లో 281 పరుగులు.

# సౌత్‌లో టాప్10 మూవీస్



**అయితే రీసెంట్ గా టాప్-10 హెయ్యెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన ఇండియన్ మూవీస్ లిస్ట్ లోకి టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ మూవీ వచ్చి చేరింది. ఫస్ట్ డే ఆ సినిమా.. రూ. 154 కోట్లు సాధించింది. సౌత్ సినీ ఇండస్ట్రీ ఒకప్పుడు వేరు.. ఇప్పుడు వేరు.. పాన్ ఇండియా రేంజ్‌లో అనేక దక్షిణాది సినిమాలు అదరగొడు తున్నాయి. అందరినీ ఆకట్టుకుని దూసుకుపోతున్నాయి. బాక్సాఫీస్ వద్ద వసూళ్ల వర్షం కురిపిస్తున్నాయి. తద్వారా ఎన్నో రికార్డులు క్రియేట్ చేస్తున్నాయి. ఇప్పటికే నమోదై ఉన్న రికార్డులు కూడా బద్దలుకొడుతున్నాయి. అదే సమయంలో ఓపెనింగ్స్ విషయంలో గట్టిగా పోటీపడుతున్నాయి. తొలి రోజు వరల్డ్ వైడ్ గా భారీ వసూళ్లను రాబడుతున్నాయి.**

**అయితే రీసెంట్‌గా టాప్-10 హెయ్యెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన ఇండియన్ మూవీస్ లిస్ట్ లోకి టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఓజీ మూవీ వచ్చి చేరింది. ఫస్ట్ డే ఆ సినిమా.. రూ. 154 కోట్లు సాధించింది.**

తద్వారా టాప్ ఓపెనింగ్ సాధించిన సినిమాల జాబితాలో 8వ స్థానంలో నిలిచింది. అంతేకాదు నార్త్ కు చెందిన బ్లాక్ బస్టర్ హిట్లు రణబీర్ కపూర్ యానిమల్ (రూ.116 కోట్లు), షారుఖ్ ఖాన్ జవాన్ (రూ.128 కోట్లు) చిత్రాలకు షాక్ ఇచ్చింది. అయితే గత ఏడాది రిలీజైన పుష్ప 2 సినిమా ఇంకా టాప్ ప్లేస్ లోనే కొనసాగుతోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన ఈ సినిమా తొలి రోజే రూ. 294 కోట్లు ప్రపంచ వ్యాప్తంగా రాబట్టింది. ఆ తర్వాత టాలీవుడ్ స్టార్ హీరోలు జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ డే 1 వరల్డ్ వైడ్‌గా రూ. 223 కలెక్ట్ చేసి రెండో ప్లేస్‌లో నిలిచింది. మరి ఆ లిస్ట్ లో టాప్ 10 లో ఉన్న సినిమాల వివరాలు ఇలా! టాప్ 10 అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ సినిమాలు పుష్ప 2- రూ. 294 కోట్లు ఆర్ఆర్ఆర్ - రూ. 223 కోట్లు బాహుబలి ది కంక్లూజన్ - రూ. 217 కోట్లు కల్కి 2898 ఏడీ - రూ. 191.50 కోట్లు సలార్ - రూ. 178.50 కోట్లు దేవర - రూ. 172 కోట్లు కేజీఎఫ్ 2 - రూ.165 కోట్లు ఓజీ- రూ. 154 కోట్లు కూలీ - రూ.153 కోట్లు లియో - రూ. 143 కోట్లు అయితే పై లిస్ట్ చూసుకుంటే.. సౌత్ ఇండస్ట్రీ దూకుడు ఎలా ఉందో స్పష్టంగా అర్థమవుతుంది. టాప్ 10 లిస్ట్‌లో మొత్తం దక్షిణాది సినిమాలే ఉన్నాయి. ఒక్కటంటే ఒక్కటి కూడా బాలీవుడ్ మూవీ లేదు. మరో ప్రత్యేక విషయమే మంటే.. అత్యధికంగా తెలుగు సినిమాలే ఏడు ఉన్నాయి. టాప్ 5 సినిమాలు మొత్తం టాలీవుడ్ వే కావడం విశేషం.

## 'ది ప్యారడైజ్' నుంచి పవర్ ఫుల్ లుక్స్ రిలీజ్



ది ప్యారడైజ్ మోస్ట్ ఎవైటెడ్ చిత్రాలలో ఒకటి, ప్రతి అప్‌డేట్ ఈ సినిమా కోసం ఎక్సయిట్మెంట్ పెంచు తుంది. ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నేచురల్ స్టార్ నాని 'జడల్'గా కనిపించడం సంచలనం సృష్టిస్తోంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రంలోని ప్రతి అంశాన్ని చాలా జాగ్రత్తగా రూపొందిస్తున్నారు. మేకర్స్ వెటరన్ స్టార్ మోహన్‌బాబు 'శికంజ మాలిక్'గా ది ప్యారడైజ్‌లో పవర్ ఫుల్ విలన్ పాత్రను పోషిస్తున్నారని అనౌన్స్ చేశారు. ఇది సినిమాపై బజ్ ని మరింతగా పెంచుతుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల చాలా కాలం తర్వాత లెజెండరీ మోహన్ బాబును బిగ్ స్క్రీన్ పైకి తీసుకువస్తున్నారు. పవర్ ఫుల్ విలన్‌గా చూపిస్తున్నారు. ఈ పాత్ర విన్న వెంటనే మోహన్‌బాబుగారిని అద్భుతంగా ఆకట్టుకుంది, వెంటనే అంగీకరించారు. తన కోసం రాసిన పాత్ర విన్న తర్వాత దర్శకుడు శ్రీకాంత్ అభిమానిగా మారిపోయారు.

మోహన్‌బాబు ఐకానిక్ చారిస్మాను అద్భుతంగా ప్రజెంట్ చేస్తూ రెండు పవర్ లుక్స్ రిలీజ్ చేశారు మేకర్స్. షర్ట్ లేకుండా గన్, కత్తి పట్టుకుని సిగార్ కాలుస్తూ రగ్గడ్ అండ్ ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది. మరో లుక్‌లో రెట్రో అవతార్‌లో సిగార్ కాలుస్తూ భుజంమీద గన్ పెట్టుకొని స్వాగ్ తో నడుచుకుంటూ వస్తున్నట్లు ప్రజంట్ చేసి లుక్ మైండ్ బ్లోయింగ్‌గా వుంది. ఈ రెండు లుక్స్ అద్భుతమైన రెస్పాన్స్ తో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవర్, ఇంటెన్సిటీ, స్టైల్‌తో క్రాఫ్ట్ చేసిన ఈ పాత్రలో మోహన్‌బాబు గారి ప్రత్యేకతైన పంచ్ డైలాగ్స్, మానరిజమ్స్ ఫ్యాన్స్‌కి పండగలా ఉండబోతున్నాయి. 'డైలాగ్ కింగ్' ఇమేజ్‌కు తగిన విధంగా ఆయన మెస్మరైజ్ చేయబోతున్నారు. ఎస్ఎల్‌వి సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి రాక స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా 2026 మార్చి 26న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో విడుదల కానుంది. ది ప్యారడైజ్ ఇండియన్ సినిమాని ప్రపంచవ్యాప్తంగా సెలబ్రేట్ చేసుకునే పాన్-వరల్డ్ స్పెక్టకిల్‌గా నిలవనుంది.

## "కానిస్టేబుల్" పాటను ఆవిష్కరించిన ఆర్.నారాయణమూర్తి

దేశ సరిహద్దులలో జవానులు, దేశం లోపల పోలీసులు ప్రజలను రక్షించేందుకు ప్రాణాలను పణంగా పెట్టి అహర్నిశలు శ్రమిస్తుంటారని ప్రముఖ నటుడు, దర్శక, నిర్మాత ఆర్.నారాయణమూర్తి అన్నారు. వరుణ్ సందేశ్, మధులిక వారణాసి, హీరో హీరోయిన్లుగా జాగృతి మూవీ మేకర్స్ బ్యానర్ పై ఆర్యన్ సుభాన్ ఎస్.కె



దర్శకత్వంలో బలగం జగదీష్ నిర్మిస్తున్నచిత్రం "కానిస్టేబుల్"" చిత్రం విడుదలకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రంలోని ఓ ఎమోషనల్ పాటను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్.నారాయణమూర్తి ఆవిష్కరించారు. ఈ పాటను రామారావు రచించగా, ప్రముఖ గీత రచయిత చంద్రబోస్ ఆలపించడం ఓ విశేషం. హీరో వరుణ్ సందేశ్ మాట్లాడుతూ, "నేను ఇంతవరకు నటించిన చిత్రాలకు భిన్నంగా ఈ చిత్రంలో నా పాత్ర ఉంటుంది. చక్కటి డ్రామా, ఎంటర్టైన్మెంట్, ఎమోషనల్, సస్పెన్స్ థ్రిల్లర్ గా ఈ చిత్రం ప్రేక్షకులను అలరింపజేస్తుంది. యూనిట్ సమష్టి కృషికి ఈ చిత్రం ఓ మంచి ఉదాహరణగా నిలిచిపోతుంది. అలాగే నా కెరీర్ కు మరో మలుపు అవుతుంది" అని అన్నారు. చిత్ర నిర్మాత బలగం జగదీశ్ మాట్లాడుతూ, "అక్టోబర్ 10న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. నైజాంలో ప్రముఖ సంస్థ ఏషియన్ ఫిలిం డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదలవుతుంది. దాదాపు 500 థియేటర్ల పై చిలుకు థియేటర్స్ లో ప్రంపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నాం. మేము ఏదైతే అనుకున్నామో, దానిని స్క్రీన్ పై తీసుకుని రావడంలో నూరుశాతం సక్సెస్ అయ్యాం. ఈ క్రెడిట్ మా టీమ్ అంతటికీ చెందుతుంది" అని అన్నారు.

## బిట్ కాయిన్ స్కామ్‌లో ప్రముఖ నిర్మాత

నీలి చిత్రాల యాప్‌ల వ్యాపారంతో పాటు, కోట్లాది రూపాయల స్కామ్‌లలో ప్రముఖ నటి శిల్పా శెట్టి భర్త, నిర్మాత రాజ్‌కుంద్రా పేరు హెడ్ లైన్స్ లోకొస్తోంది. ఇటీవల అతడిపై ఈడీ దర్యాప్తు సాగుతోంది. ఈ దర్యాప్తులో అతడి మోసాల కథల్ని ఈడీ బయటపెడుతోంది. తాజాగా బిట్‌కాయిన్ స్కామ్‌లో వ్యాపారవేత్త రాజ్ కుంద్రాపై మనీలాండరింగ్ ఆరోపణ చర్చగా మారింది. ఆయన వద్ద రూ.150.47 కోట్ల విలువైన 285 బిట్‌కాయిన్లు ఉన్నాయని ఈడీ అధికారులు ఆరోపించారు. కుంద్రా ఈ కాయిన్‌లను కొన్న యజమాని అని ఈడీ వాదిస్తుంటే, ఈ లావాదేవీలలో కేవలం మధ్యవర్తిని మాత్రమేనని ఆయన వాదిస్తున్నారు. తాజా సమాచారం మేరకు కుంద్రా వాదనకు విరుద్ధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చార్జిషీట్ దాఖలు చేసింది. ప్రత్యేక మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ ఏ) కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసారని జాతీయ మీడియా కథనాలు ప్రచురించింది. ప్రముఖ క్రిప్టో స్కామ్ సూత్రధారి, దివంగత అమిత్ భరద్వాజ్ నుండి 285 బిట్‌కాయిన్‌లను రాజ్ కుంద్రా అందుకున్నారని కూడా ఈడీ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. కుంద్రా ఉద్దేశపూర్వకంగా బిట్ కాయిన్ వాలెట్ చిరునామాలు సహా కీలకమైన ఆధారాలను దాచిపెట్టాడని, భరద్వాజ్ నుండి అందుకున్న బిట్‌కాయిన్‌లను అప్పగించకుండా దాచాడని ఈడీ పేర్కొంది. ఆర్.నారాయణ మూర్తి చెప్పిన అసలు నిజం రాజ్‌కుంద్రా నేర కార్యకలాపాల ద్వారా వచ్చిన నిధుల గురించి బయట పెట్టడం లేదని ఈడీ ఆరోపిస్తోంది. తన భార్య శిల్పాశెట్టితో



కలిసి లావాదేవీలు నడిపించాడని కూడా ఈడీ పేర్కొనడం కొసమెరుపు. తాను కళంకితుడు కాదు అని నిరూపించేందుకు అతడు ప్రయత్నించాడని కూడా ఈడీ ఆరోపించింది. దివంగత భరద్వాజ్ కుటుంబానికి చెందిన పలు కంపెనీలపై మహా రాష్ట్ర పోలీ సులు, ఢిల్లీ పోలీసులు ఎఫ్.ఐ. ఆర్‌లు దాఖలు చేసిన తర్వాత కుంద్రాపై మనీలాండరింగ్ కేసు నమోదైంది. సాక్ష్యాధారాలను నాశనం చేయడానికి కుంద్రా ఉద్దేశపూర్వకంగా తన ఐఫోన్‌ని నాశనం చేసాడని కూడా ఈడీ ఆరోపించింది. ఏడేళ్లలో పలు దశల్లో బిట్ కాయిన్లు అందుకున్నా కానీ ఆధారాలను సమర్పించలేదని కూడా పేర్కొంది.

## వరలక్ష్మి శరత్ కుమార్, పూజా శరత్ కుమార్, ప్రొడక్షన్ నంబర్ 1

వెర్సటైల్ పాత్రలతో అలరిస్తున్న వరలక్ష్మి శరత్ కుమార్ తన కెరీర్‌లో మరో అడుగు ముందుకు వేశారు. నిర్మాతగా, దర్శకురాలిగా మారుతున్నారు. తన సోదరి పూజా శరత్ కుమార్‌తో కలిసి దోస డైరీస్ బ్యానర్ ని ప్రారంభిస్తున్నారు. ఇది చిత్రనిర్మాణ ప్రపంచంలో సరికొత్త ప్రయాణా నికి నాంది పలుకుతోంది. ఈ బ్యానర్ పై తొలి చిత్రంగా 'సరస్వతి' టైటిల్ తో ఆసక్తికరమైన థ్రిల్లర్ ను ఈరోజు అనౌన్స్ చేశారు. సరస్వతి టైటిల్ లో 'ఐ' అనే అక్షరం ఎరుపు రంగులో హైలైట్ చేయబడి, సినిమా ఇంటన్సిటీని ప్రజెంట్ చేస్తోంది. టైటిల్ ప్రేక్షకులలో క్యూరియాసిటీ పెంచింది. హై-కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించగా, ప్రకాష్ రాజ్, ప్రియమణి, నవీన్ చంద్ర ఇతర కీలక పాత్రల్లో కనిపించను న్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. సంగీత సంచలనం థమన్ ఎస్ సంగీతం అందిస్తుండగా, ఎ.ఎం. ఎడ్విన్ సకే కెమెరా మ్యాన్. వెంకట్ రాజేన్ ఎడిటర్, సుధీర్ మాచర్ల ఆర్ట్ డైరెక్టర్. ప్రవీణ్ డేనియల్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. సరస్వతి గురించి మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తారు.





## "K- ర్యాంప్" ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉంటుంది

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "%ఖ%-ర్యాంప్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్‌ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. "K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా అక్టోబర్ 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా ర్యాంప్ మీట్ ప్రెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వేహించారు. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం మాట్లా



డుతూ - కె ర్యాంప్ మూవీని మేమంతా చూశాం. సినిమా చూస్తూ అన్ని ఏజ్ గ్రూప్స్ వాళ్లం చాలా ఎంజాయ్ చేశాం. సినిమా సక్సెస్ మీద కాన్ఫిడెంట్‌గా ఉన్నాం. ఈ దీపావళికి థియేటర్స్ కు వచ్చే అన్ని వర్గాల ప్రేక్షకులను కె ర్యాంప్ ఎంటర్ టైన్ చేస్తుంది. యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ ఇది. మా టీమ్ అంతా బాగా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ వల్లే సెట్స్ లో ఎంతో కంఫర్ట్‌గా షూటింగ్ చేశాం. కథలో ఉన్న ఫన్ ను సెట్స్ లోనూ ఫీల్ అయ్యాం. మళ్లీ కాలేజ్ కు వెళ్లిన వైబ్ కలిగింది. నాతో ఈ మూవీ చేసిన ప్రొడ్యూసర్స్, రాజేశ్, శివ గారికి థ్యాంక్స్. హీరోయిన్ యుక్తికి హీరోతో ఈక్వల్ ఇంపార్టెన్స్ ఉన్న క్యారెక్టర్ ఉంది. తన పర్ ఫార్మెన్స్ మీ అందరినీ ఆకట్టుకుంటుంది. ఈ మూవీలో నేను చిల్లరగా ఉంటా, యుక్తి క్యారెక్టర్ పిచ్చిది. వీళ్లిద్దరు కలిస్తే ఎంత ఫన్ క్రియేట్ అవుతుందో థియేటర్స్ లో చూస్తారు. ప్రమోషనల్ కంటెంట్ లో ఇప్పటికే మీరు చూసి ఉంటారు. ఇలాంటి పిచ్చి గర్ల్ ఫ్రెండ్ ఉంటే మీకు కూడా బూతులు వస్తాయి. మ్యూజిక్ డైరెక్టర్ చేతన్ తో నా మూడో చిత్రమిది. ఎస్ఆర్ కల్యాణమండపం, వినరో భాగ్యము విష్ణు కథ తర్వాత కె ర్యాంప్ చేస్తున్నాడు. ఆర్ఆర్ తో మూవీ చూశాక చాలా హ్యాపీగా ఫీలయ్యా. నరేష్ గారు, సాయి కుమార్ గారు..ఇలా మా ఆర్టిస్టులంతా సెట్ లోకి రాగానే ఒక సూపర్ హిట్ మూవీకి వర్క్ చేస్తున్నామనే ఫీల్ తో షూటింగ్ చేశాం. నరేష్ గారు ఎనర్జిటిక్ గా పర్ ఫార్మ్ చేశారు. మా జైన్స్ నాని మహేశ్ ఫ్యాన్, నేను పవన్ కల్యాణ్ ఫ్యాన్. నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి, వెంకీ, రెడీ..ఇలాంటి ఎంటర్ టైనర్స్ లా మా కె ర్యాంప్ చిత్రాన్ని రిపీటెడ్ గా చూడాలని అనుకుంటారు. గత దీపావళికి అన్ని సినిమాలు హిట్ అయ్యాయి. ఈ సారి మా కె ర్యాంప్ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంతో మీకు కావాల్సినంత ఎంటర్ టైన్ మెంట్ దక్కుతుంది. నేను మాటిస్తున్నా అన్నారు.

## మీనాక్షి కొత్త జర్నీ..!

తెలుగు ప్రేక్షకులకు ఇచట వాహనములు నిలుపరాదు సినిమాతో సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. తెలుగులో ఈ అమ్మడికి వరుస ఆఫర్లు వచ్చాయి. గత ఏడాదిలో ఈమెకు లక్కీ భాస్కర్ సినిమాతో హిట్ దక్కింది. గత ఏడాదిలో ఈమె తెలుగులో గుంటూరు కారం, మట్కా, మెకానిక్ రాకీ సినిమాలతో పాటు రెండు తమిళ సినిమాలు సైతం చేసింది. కానీ లక్కీ భాస్కర్ మినమా మిగిలిన సినిమాలు పెద్ద విజయాన్ని కట్టబెట్టలేదు. ఈ ఏడాదిలో ఈమెకు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ విజయం దక్కింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా తర్వాత మీనాక్షి చౌదరి ఫుల్ బిజీ అవుతుందని అంతా భావించారు. కానీ అనూహ్యంగా సంక్రాంతికి వస్తున్నాం తర్వాత ఇప్పటి వరకు ఒకే ఒక్క తెలుగు సినిమాను ఈమె కమిట్ అయింది. వస్తున్న చిన్న కథలను సున్నితంగా తిరస్కరిస్తున్న మీనాక్షి వద్దకు పెద్ద ఆఫర్లు రావడం లేదని టాక్.

బాలీవుడ్‌లో ఎంట్రీకి మీనాక్షి రెడీ మీనాక్షి చౌదరి తెలుగులో ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో నటిస్తోంది. ఆ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని సంక్రాంతికి విడుదలకు రెడీ అవుతోంది. ఆ సినిమాపై కూడా మీనాక్షి చాలా ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. 2025 సంక్రాంతి మాదిరిగానే 2026 సంక్రాంతికి భారీ విజయం ఖాయం అని ఆమె ధీమాతో ఉందనే వార్తలు వస్తున్నాయి. ఆ ధీమా కారణంగానే ఈ ఏడాదిలో ఇతర సినిమాలను ఎక్కువగా కమిట్ కావడం లేదు అనేది చాలా మంది అభిప్రాయం. తెలుగులో కొత్త సినిమాలకు సున్నితంగా నో చెబుతున్న మీనాక్షి చౌదరి హిందీలో మాత్రం నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో సౌత్ హీరోయిన్స్ బాలీవుడ్‌లో నటించాలని కోరుకుంటున్నారు. కనుక మీనాక్షిచౌదరి సౌతం బాలీవుడ్‌లో అడుగు పెట్టాలని ఆశ పడుతున్నట్లు తెలుస్తోంది. జాన్ అబ్రహం ఫోర్స్ 3 మూవీలో... బాలీవుడ్‌లో మీనాక్షి చౌదరి ఎంట్రీకి రంగం సిద్దం అయింది. జాన్ అబ్రహం హీరోగా నటిస్తున్న ఫోర్స్ ఫ్రాంచైజీ మూడో పార్ట్‌లో హీరోయిన్‌గా మీనాక్షి చౌదరిని హీరోయిన్‌గా ఎంపిక చేశారని సమాచారం అందుతోంది. బాలీవుడ్‌కి చెందిన పలువురు హీరోయిన్స్‌ను పరిశీలించిన మేకర్స్ సంతృప్తి చెందలేదని, సౌత్ కి చెందిన హీరోయిన్స్‌లోనూ ఇద్దరు ముగ్గురిని పరిశీలించి చివరకు మీనాక్షి చౌదరిని ఎంపిక చేశారని తెలుస్తోంది. భావ్ ధులియా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో మీనాక్షి చౌదరి బాలీవుడ్‌లో గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వాలని ఆశ పడుతోంది. మరి ఈ సినిమాతో ఆమెకు హిట్ దక్కేనా చూడాలి. బాలీవుడ్‌లో మీనాక్షి ఎంట్రీ ఇవ్వడం అనేది ఆమెకు గుడ్ న్యూస్. కానీ ఆమె అభిమానులు మాత్రం కాస్త అసహనంతో ఉన్నారనే వార్తలు వస్తున్నాయి. టాలీవుడ్ టాప్ హీరోల సినిమాల్లో మీనాక్షి చౌదరి మీనాక్షి చౌదరికి ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి క్రేజ్ ఉంది. ఇలాంటి సమయంలో టాలీవుడ్‌లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తే బాగుంటుంది. కానీ బాలీవుడ్‌లో సినిమాలు చేయడం అది కూడా పెద్దగా స్టార్‌డం లేని జాన్ అబ్రహంతో సినిమా చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటూ ప్రశ్నిస్తున్నారు. అభిమానులు ఈ విషయంలో కాస్త అసహనం వ్యక్తం చేస్తున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044